RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

ఆదివారం 02.02.2025 | సంపుటి : 11 సంచిక : 204 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698



# వేతనజీవులకు ఊరట

## రూ. 12 లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు

## రూ. 50,65,345 కోట్లతో బడ్జెట్ రూపకల్పన

- బడ్జెట్‌లోవ్యవసాయ, వైద్య రంగాలకు పెద్దపీట
- రైతుల కోసం మరో కొత్త పథకం
- విద్యారంగానికి కూడా భారీగా కేటాయింపులు
- ఇన్‌కమ్ ట్యాక్స్ విధానంలో మార్పులు
- చిన్నతరహా పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం
- కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా
- సంస్కరణలు చేసే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు
- ప్రభుత్వ పాఠశాలల్లో 'అటల్ టింకరింగ్ ల్యాబ్స్'
- అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ
- 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు అందచేత

వరుసగా ఎనిమిదో బడ్జెట్ ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్

గురజాడ మాటలతో ప్రసంగం ప్రారంభించిన కేంద్ర ఆర్థిక మంత్రి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(జనంసాక్షి): వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహ మిస్తూ.. అన్నదాతలకు అండగా నిలిచేలా భరోసానిస్తూ...కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ కేంద్ర వార్షిక బడ్జెట్2025-26ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వైద్య విద్యార్థులకు తీపి కబురు అందించారు. మొత్తం రూ. 50,65,345 కోట్లతో 2025-26 ఏడాది కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ప్రధానంగా మధ్యతరగతి ప్రజా నీకానికి భారీ ఊరట లభించింది. రూ.12 లక్షల లోపు ఆదాయం ఉన్నవారికి పూర్తిగా పన్ను మిన హాయింపు ఇస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. అలాగే రక్షణ శాఖకు అధికంగా నిధులు కేటా యించింది. లోక్‌సభలో ఎనిమిదోసారి బడ్జెట్‌ను కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టారు. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషు లోయ్ అన్న గురజాడ మాటలను ఉటంకిస్తూ... బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. వ్యవసాయం, ఎగుమతులు, పెట్టుబ డులు సహా ఆరురంగాల్లో సమూల మార్పులు చేశారు. వికసిత్ భారత్

మిగతా 2లో..

### తగ్గేవి ఇవే..

- 36 ప్రాణ రక్షక ఔషధాలు
- ఈవీల తయారీకి ఉపయోగించే 35 రకాల ముడిపదార్థాలు
- వెట్ బ్లూ లెదర్ లిథియం బ్యాటరీలు స్క్రాప్ కోబాల్ట్ ఉత్పత్తులు, ఎల్ఈడీలు, జింక్
- 12 క్లిష్టమైన ఖనిజాలు
- చేపల పేస్ట్‌పై సుంకం 30% నుంచి 5%కి తగ్గింపు
- నిర్మాణరంగంలో ఉపయోగించే పాలరాయి, ట్రావర్టిన్‌లపై కస్టమ్స్ సుంకాన్ని 40నుంచి నుంచి 20 శాతానికి తగ్గింపు
- దిగుమతి చేసుకునే ఖరీదైన ద్విచక్రవాహనాలు, కార్లు, బస్సులు ఎలక్ట్రానిక్ బొమ్మల విడిభాగాలు ఆభరణాలు, స్వర్ణకారుల ఉత్పత్తులు

### పెరిగేవి ఇవే..

- ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ డిస్‌ప్లేపై సుంకాన్ని 10 నుంచి 20శాతం పెంపు (టీవీల ధరలు పెరిగే అవకాశం ఉంది)
- అల్లికల దుస్తులపై కస్టమ్స్ సుంకాన్ని 10శాతం నుంచి 20శాతానికి పెంపు (దేశీయ టెక్స్‌టైల్ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు..)
- దిగుమతి చేసుకునే కొవ్వొత్తులు, విలాసవంత పడవలు పీవీసీ (పాలీవినైల్ క్లోరైడ్) ఉత్పత్తులు
- దిగుమతి చేసుకునే పాదరక్షలు స్మార్ట్ మీటర్లు, సోలార్ బ్యాటరీలు

### పేద,మధ్యతరగతి ఆశలు నెరవేరనున్నాయి

- దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి
- 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చేలా బడ్జెట్
- పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయి
- వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తుంది
- బడ్జెట్‌కు ప్రధాని నరేంద్ర మోదీ కితాబు

### బుల్లెట్ గాయానికి బ్యాండేజీ వేసినట్లుంది

- రాహుల్ గాంధీ విమర్శలు
- ఇదో దివాళాకోరు బడ్జెట్..
- కాంగ్రెస్ పెదవి విరుపు
- బిహార్ ఎన్నికల కోసం మాత్రమే
- తాయిలాలని మండిపాటు

వార్త 2లో

### మధ్య తరగతి ప్రజల కలల బడ్జెట్

- వారితో పాటు ఉద్యోగులకూ మేలు
- వివిధ కేటాయింపులతో తెలంగాణకు కూడా వాటా: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- 75 ఏళ్లలో ఏనాడూ ఇలాంటి బడ్జెట్ చూడలేదు :కేంద్ర మంత్రి బండిసంజయ్

వార్త 2లో

### ఎన్నికల వేళ.. బిహార్‌పై బడ్జెట్ అస్త్రం

పద్దులో రాష్ట్రానికి వరాల జల్లు.. నీతీశ్ హర్షం

### వైద్య విద్యార్థులకు తీపికబురు

- ఏటా పదివేల సీట్లు పెంచేలా ప్రతిపాదనలు
- ఐదేళ్లలో 75వేల సీట్లకు బడ్జెట్‌లో గ్యారెంటీ

# బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయంపై మౌనమెందుకు?

- రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టిన జాతీయ పార్టీలు
- బిజెపితో సిఎం రేవంత్ చీకటి ఒప్పందం
- బడ్జెట్ కేటాయింపులపై ఘాటుగా స్పందించిన కెటిఆర్

హైదరాబాద్(జనంసాక్షి): జాతీయ పార్టీలు ఎప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేవని మరోసారి కేంద్ర బడ్జెట్‌తో మరోసారి రుజువైందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ రెండు పార్టీల నుంచి చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే ఆ 16 మంది కలిసి తెలంగాణకు తెచ్చింది అక్షరాల గుండు సున్నా అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.తెలంగాణ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రయోజ నాలను కాపాడాల్సిన రేవంత్ రెడ్డి బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల ఇవాళ ఈ పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. వరుసగా రెండో ఏడాది తెలంగాణకు చిల్లి గవ్వ కూడా తీసుకురాలేకపోయిన బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ఎంపీలు తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.స్వీయ రాజకీయ అస్తిత్వమైన బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ హక్కు లను, జాతి ప్రయోజనాలను కాపాడగలుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ సార్ చెప్పిన మాట ఈ రోజు మరోసారి గుర్తుకు వస్తుందన్నారు. లోక్ సభలో తెలంగాణ పార్టీ అయినా

మిగతా 2లో..

### గచ్చిబౌలిలో కాల్పుల కలకలం

దొంగ పట్టుకునేందుకు వెళ్లిన కానిస్టేబుల్‌కు దుండగుడి కాల్పులు..

ఆస్పత్రికి తరలింపు

వార్త 2లో

### జనగణన మరింత ఆలస్యం

ఈ ఏడాది లేనట్లేనా..?

న్యూఢిల్లీ(జనంసాక్షి):దేశంలో జనాభా లెక్కల సేకరణ కార్యక్రమం మరింత ఆలస్యమయ్యేలా కనిపిస్తోంది. జనగణన కోసం తాజా బడ్జెట్ పరిమిత కేటాయింపులు చేయడమే ఇందుకు కారణం. 2025-26 ఆర్థిక సంవత్సరానికి శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో జనగణన , జాతీయ జనాభా పట్టిక (ఎన్‌పీఆర్) ప్రక్రియ కోసం రూ.574.80 కోట్లను కేటాయించారు. దీనిని బట్టి చూస్తే సెన్సెస్ లేనట్లేనని తెలుస్తోంది. 2021-2022లో జనగణనకు రూ.3,768 కోట్లను ప్రతిపాదించినప్పటికీ

మిగతా 2లో..

# తెలంగాణకు మొండిచేయి

## బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం • ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ, మూసీలకు దక్కని నిధులు

హైదరాబాద్(జనంసాక్షి): కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని.. దీనిపై పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బ్జడెట్‌పై మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమీక్ష నిర్వహించారు. కేంద్రం పట్టించుకోని తెలంగాణ ప్రతిపాదనలపై చర్చించారు. అనంతరం సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బ్జడెట్లో పెద్దపీట వేశారని.. మిగిలిన రాష్ట్రాలను బడ్జెట్లో పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ఎంపీలతో చర్చించి.. పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. కీలక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు

ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బడ్జెట్‌లో పెద్దపీట • మొత్తంగా గుండుసున్నా చుట్టిన కేంద్రం

పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తాం: సీఎం రేవంత్ • మంత్రులు, అధికారులతో సమీక్ష

నిధులు ఆశించి తెలంగాణ భంగపడింది. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణకు నిధులు ఆశించగా నిరాశే మిగిలిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. తెలంగాణకు దక్కాల్సిన నిధులను ప్రభుత్వం ఆశించగా కేంద్ర బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేకపోవడం గమనార్హం అన్నారు. గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్రం ముందు తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రతిపాదన ఉంచింది. హైదరాబాద్ నగరంలో తాగునీటికి రానురానూ డిమాండ్ పెరుగుతుందని, గోదావరి జలాలను తరలించడంతో పాటు మూసీ నది జలాలను శుద్ధి చేస్తే ఈ సమస్య తలెత్తకుండా ఉంటుందని కేంద్రానికి ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాన్ని కూడా కేంద్రం పట్టించుకోలేదు. రీజినల్ రింగ్‌రోడ్డుకు చేయూత, మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు ఆర్థిక సా యం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగినా కేంద్రం ఈ ప్రతి పాదనలను పెడ చెవిన పెట్టింది. ఏటా కేంద్రం నుంచి పన్నుల వాటాతో పాటు ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు, సెంట్ర ల్లీ స్పాన్సర్డ్ స్కీమ్‌ల నిధులు రాష్ట్రాలకు అందుతాయి. కేంద్రం

మిగతా 2లో..

### ఢిల్లీ ఎన్నికల ప్రచారానికి సీఎం రేవంత్ రెడ్డి

రెండ్రోజుల పాటు హస్తినలోనే మకాం..

వార్త 2లో

### బడ్జెట్‌లో తెలంగాణకు గాడిద గుడ్డు కేటాయింపు

బిహార్‌కేమో ఎన్నికల బొనాంజానా .. మండిపడ్డ పిసిసి చీఫ్

# దండకారణ్యలో మళ్లీ నెత్తుటిధార

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. 8 మంది మావోయిస్టులు మృతి

చర్ల (జనంసాక్షి):ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది. బీజాపూర్ జిల్లా గంగలూర్ అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి.ఈ ఘటనలో 8 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. గంగలూరు పోలీసు స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో పశ్చిమ బస్తర్ డివిజన్ మావోయిస్టులు నక్కినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం రావడంతో.. డీఆర్‌జీ, సీఆర్పీఎఫ్, కోబ్రా యూనిట్, ఎస్‌టీఎఫ్ బలగాలు యాంటీ నక్సలైట్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా దళాలను చూసిన మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో సిబ్బంది ఎదురుకాల్పులు జరిపి మావోయిస్టులను హతమార్చారు. ఉదయం 8.30 గంటలకు మొదలైన ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. అడవుల్లో మావోయిస్టుల కోసం గాలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఘటనాస్థలంలో ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

# కృత్రిమ మేధవైపు మరింత వేగంగా..

## త్వరలో భారత్‌లోనూ రూ.500 కోట్లతో ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు

న్యూఢిల్లీ(జనంసాక్షి):ప్రపంచ వ్యాప్తంగా కృత్రిమ మేధలో రేసు జోరందుకుంటోంది. టెక్నాలజీలు వేగం గా మారుతున్నాయి. భారత్ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సాఫ్ట్‌వేర్ రంగాన్ని భవిష్యత్తులో ఏఐ శాసించనుంది. ప్రస్తుతం జీడీపీలో దాదాపు 7.5శాతం ఈ ఒక్క రంగం నుంచే లభిస్తోంది. 2025 నాటికి ఇది 10శాతానికి చేరొచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనికితోడు ఎడ్యూటెక్ రంగంలో 2030నాటికి ఏఐ మార్కెట్ విలువ 80 బిలియన్ డాలర్లుంటుందని అంచనా. ఈ నేపథ్యంలోనే భారత్ కృత్రిమ మేధ హబ్ అవ్వడానికి అవసరమైన యత్నాలను వేగవంతం చేసింది. దీనిలో భాగంగా రూ.500 కోట్లతో ఏఐ ఎక్స్‌లెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. 'ప్రపంచ వ్యాప్తంగా పరిశ్రమలను ఏఐ పూర్తిగా మార్చేస్తోంది. ఈ




నేపథ్యంలో భారత్ కూడా ఏఐ రీసెర్చి, ఇతర అప్లికేషన్లలో ఆధిపత్యం ప్రదర్శించడం అవసరం' అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గతంలో వ్యవసాయం, ఆరోగ్యం, సస్టైనబుల్ సిటీస్ రంగాల్లో ఇటువంటి కేంద్రాలను ఇప్పటికే ప్రారం భించారు. తాజాగా ప్రతిపాదించిన ఎక్స్‌లెన్స్ సెంటర్ విద్యాప్రయోజనాల కోసం వినియోగించనుండటం గమనార్హం. భారత్‌కు మరో 10 నెలల్లో సొంతంగా లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం) వస్తుందని ఇటీవలే ఐటీ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇది సొంత టెక్స్ట్‌ను జనరేట్ చేయడం, ఇతర పనులు చేసే ప్రోగ్రామ్. ఇది ఒక రకమైన మెషిన్ లెర్నింగ్. చాట్‌జీపీటీ, డీప్‌సీక్ మోడల్స్ వలే ఇది పనిచేస్తుంది. ప్రస్తుతం భారత్‌లో ఏఐ మోడల్ 10,000 జీపీయూలను దాటింది. 18,600 జీపీయూలను లక్ష్యంగా పెట్టుకొంది. ప్రస్తుతం డీప్‌సీక్ 2,000 జీపీయూలు, చాట్‌జీపీటీ 4 వెర్షన్‌ను 25,000 జీపీయూలతో అభివృద్ధి చేశారు. ఆరుగురు ప్రధాన డెవలపర్లు కలిసి భారత్‌కు చెందిన ఏఐ మోడల్‌పై పనిచేస్తున్నారు.

మిగతా 2లో..

### ఒక్క ఛాన్స్ ఇవ్వండి

ఢిల్లీ రూపురేఖలు మారుస్తాం - అత్యుత్తమ రాజధానిగా తీర్చిదిద్దుతాం:అమిత్ షా

దిల్లీ(జనంసాక్షి): దేశ రాజధాని నగరం దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ వ్యతిరేక వేవ్ నడుస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఈ ఎన్నికల్లో దిల్లీ ప్రజలు ఆ పార్టీని చీపురుతో ఊడ్చేసి తరుముతారని జోస్యం చెప్పారు. శనివారం ఆయన

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
02.02.2025

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల బృందాన్ని మర్యాదపూర్వకంగా కలిసిన మెదక్ -నిజామాబాద్- కరీంనగర్-ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి

## బుల్లెట్ గాయానికి బ్యాండేజీ వేసినట్లుంది

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(జనంసాక్షి):**బుల్లెట్ గాయాలకు బ్యాండ్- ఎయిడ్ చికిత్స లాంటిదని బడ్జెట్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల గాంధీ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటివేళ దేశ ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ఒక నమూనా మార్పు అవసరం ఉంది. కానీ, ఈ విషయంలో కేందప్రభుత్వం వద్ద ఆలోచనలు కరవయ్యాయి. ఈ బడ్జెట్ బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ చికిత్స లాంటిది' అంటూ రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా విమర్శలు గుప్పించారు. ఎన్డీయే కూటమి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌పై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈసారి కూడా పేదలు, సామాన్యులకు ఎందులోనూ ఊపశమనం కల్పించలేదన్నాయి..

**బడ్జెట్‌పై కాంగ్రెస్ పెదవి విరుపు**

ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై విపక్ష కాంగ్రెస్ పెదవి విరిచింది. నాలుగు కీలక రంగాలను అభివృద్ధికి శక్తి ఇంజిన్లుగా పేర్కొనడంపై విమర్శలు గుప్పించింది. 'బడ్జెట్' రైలుకు అనేక ఇంజిన్లు ఉన్నాయని.. దీంతో ఇది కాస్త పట్టాలు తప్పిందని పేర్కొంది.'వ్యవసాయం, ఎంఎస్ఎంఈ, పెట్టుబడులు, ఎగుమతులు.. అనే నాలుగు ఇంజిన్ల గురించి ఆర్థికశాఖ మంత్రి మాట్లాడారు. అభివృద్ధికి ఇది శక్తి యంత్రాలుగా పని చేస్తాయన్నారు. కానీ, చాలా ఇంజిన్లు ఉన్న ఈ బడ్జెట్ పూర్తిగా పట్టాలు తప్పింది. త్వరలో బిహార్‌లో ఎన్నికలు జరగనున్నాయి.

## మధ్య తరగతి ప్రజల కలల బడ్జెట్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్.. మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్ అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ ద్వారా తెలంగాణకు జరిగే లబ్దిని వివరించారు. 'ఈ బడ్జెట్ ఎంతో ప్రత్యేకమైంది. పేదరిక నిర్మూలన, మౌలిక వసతుల కల్పనకు కేంద్రం ప్రాధాన్యం ఇచ్చింది. పేదలు, మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులకు ఎంతో మేలు చేసేదిగా ఉంది. రూ.12లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు ఇచ్చి.. మోదీ సర్కార్ ఎంతో గొప్ప నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఆదాయం కోల్పోతున్నప్పటికీ ప్రజల శ్రేయస్సు కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా వేసిన మొదటి అడుగు ఇది. కొవిడ్, ఆ తర్వాత యుద్దాల కారణంగా చాలా దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నాయి.తెలంగాణకు ఎమిచ్చారని డిబేట్‌లలో కొందరు అంటున్నారు. కేంద్రం అమలు చేసే అన్ని పథకాల్లో తెలంగాణ కూడా భాగస్వామిగా ఉంటుంది. వచ్చే ఐదేళ్లలో ఎంఎస్ఎంఈలకు బడ్జెట్లో రూ.1.50లక్షల కోట్లు కేటాయించారు.

**75 ఏళ్లలో ఏనాడూ ఇలాంటి బడ్జెట్ చూడలేదు :కేంద్ర మంత్రి బండిసంజయ్**

కేంద్ర ప్రభుత్వం రైతు, పేద, మధ్యతరగతి పక్షపాతమనటానికి వార్షిక బడ్జెట్ సాక్ష్యమని, దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కేంద్ర వార్షిక బడ్జెట్‌పై కేంద్రమంత్రి మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్ అని చెప్పారు. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరమన్నారు. రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకమన్నారు. దీనితో తెలంగాణ సహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా అవనుందని తెలిపారు.

## వైద్య విద్యార్థులకు తీపికబురు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**వైద్య విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ శుభవార్త చెప్పారు. దేశవ్యాప్తంగా వైద్య సీట్లను పెంచబోతున్నట్లు వెల్లడించారు. ఈమేరకు శనివారం ప్రకటించిన కేంద్ర బడ్జెట్‌లో ఆమె పేర్కొన్నారు. వచ్చే ఏడాది నుంచి సంవత్సరానికి కనీసం 10 వేలు చొప్పున పెంచేందుకు కేంద్రం సిద్ధమైందన్నారు. ఇలా రానున్న ఐదేళ్లలో 75 వేల మెడికల్ సీట్లు పెంచుతామని అన్నారు. మరోవైపు, దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం 23 ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ (ఐఐటీ)కు కూడా నిర్మలమ్మ గుడ్‌న్యూస్ చెప్పారు. ఆయా ఐఐటీలలో సీట్ల సంఖ్యను రానున్న 10 ఏళ్లలో వందశాతం పెంచుతామన్నారు. 2014 తర్వాత ఏర్పాటుచేసిన ఐదు ఐఐటీల్లో అదనపు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, తద్వారా సుమారు 6,500 మంది విద్యార్థులకు మేలు జరుగుతుందని సీతారామన్ వెల్లడించారు. నైపుణ్యాభివృద్ధి, ఉన్నత విద్యలో పెట్టుబడులపై దృష్టిసారించడంలో భాగంగా దేశవ్యాప్తంగా ఐదు నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రాలను స్థాపించనున్నట్లు సీతారామన్ తెలిపారు. 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్'కు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకునేందుకు, అందుకనుగుణం గా యువతను సన్నద్ధం చేయడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సుమారు రూ.500 కోట్లతో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ ఎడ్యుకేషన్‌ను ఏర్పాటుచేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

### బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయంపై
## మౌనమెందుకు?

బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకుంటే జరిగే నష్టం ఏమిటో ప్రజల గమనిస్తున్నారన్నారు. పార్లమెంట్‌లో ప్రాంతీయ పార్టీలకు బలమున్న బిహార్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు దక్కిన ప్రాధాన్యం చూసి జాతీయ పార్టీలను గెలిపిస్తే తెలంగాణను నిండా ముంచారని ప్రజలకు అర్థం అయ్యిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 30 సార్లు ఢిల్లీకి పోయింది తెలంగాణకు నిధులు తెచ్చేందుకు కాదని, తెలంగాణ నుంచి డీల్లీకి మూటలు మోసేందుకేనని ఈ రోజు తెలిపోయిందన్నారు. కాంగ్రెస్ సీఎంగా ఉంటూ బీజేపీకి గులాంగిరీ చేస్తూన్న బడే భాయ్- చోటే భాయ్ అనుబంధంతో తెలంగాణకు నయాపైసా లాభం లేదని తేలిపోయిందన్నారు. తెలంగాణ నుంచి మరో ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు గెలిచినా.. వారితో కూడా రాష్ట్రానికి దక్కింది గుండు సున్నానే అన్నారు. కేవలం ఢిల్లీ బాసులను ప్రసన్నం చేసుకునే పని తప్ప.. ఏనాడూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించిన పాపాన పోలేదన్నారు. కేంద్ర బ్జడెట్‌కు తెలంగాణకు రావాల్సిన వాటా గురించి పోరాడిన దాఖలు లేకపోవడం వల్లనే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని కేటీఆర్ మండిపడ్డారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ, కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడితే తెలంగాణకు నిధులు తేస్తామంటూ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ గెలిచినా, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణకు ఒక్క నయా పైసా తీసుకురాలేకపోయారన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు తమ రాష్ట్రాలకు నిధుల వరద పారిస్తుంటే.. తెలంగాణ బీజేపీ ఎంపీలు, నిస్సహాయ మంత్రులు చేతకాని దద్దమ్మల్లా వ్యవహరిస్తున్నారు. తెలంగాణకు నిధులు తేలేని బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్
చేశారు.

## కృత్రిమ మేధవైపు మరింత వేగంగా..

దీని సంబంధించి తొలి వెర్షన్ అందుబాటులోకి వచ్చేసరికి 4-10 నెలలు పట్టొచ్చు. 2030 నాటికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఏఐ నుంచి 15.7 ట్రిలియన్ డాలర్ల ఆదాయాలు రానున్నాయని అంచనాలున్నాయి. ఇప్పటికే చైనా, అమెరికాలు ఈ రంగంలో హోరాహోరీగా తలపడుతున్నాయి.

# వేతనజీవులకు ఊరట

కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ తోపాటు భూ రికార్డుల డిజిటలైజేషన్‌కు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. హోమ్ స్టే కల్పించేవారికి ప్రభుత్వ రుణాలు, ఐఐటి, ఐఐఎంలో కొత్తగా 10వేల ఫెలోషిప్స్‌కుబడ్జెట్ లో నిధులు కేటాయించారు. తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్ లో చేయూతనిచ్చారు. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్‌ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తామన్నారు. మేకిన్ ఇండియా కోసం జాతీయస్థాయి ప్రణాళిక రూపొందిస్తు న్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలకు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు బ్జడెట్‌లో అదనపు నిధులు కేటాయించారు. మూలధన వ్యయానికి వడ్డీ లేకుండా లక్షలన్న రోట్లు కేటాయించారు. నగరాల అభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అంతర్రాష్ట్ర విద్యుత్ పంపిణీ కోసం కొత్త ప్రణాళిక ప్రకటించారు. దేశంలో వెనుకబడి జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహించడంతో పాటు గోదాములు, నీటి పారుదల, రుణ సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఇ, ఎగుమతులు, పెట్టుబడులతో పాటు ఆరు రంగాల్లో సమూల మార్పులు తీసుకోస్తున్నామన్నారు. పిఎం ధన్‌ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకం తీసుకరావడంతో పాటు 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. వలసలు అరికట్టడంపై ప్రధానంగా దృష్టి పెడుతున్నామని స్పష్టం చేశారు. బిహార్‌లో మకానా బోర్డు ఏర్పాటు చేస్తున్నామని, కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి పెంపు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నామని, పత్తి ఉత్పాదకత పెంచేందుకు స్పెషల్ మిషన్ ఏర్పాటు చేశామని, పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం ఏర్పాటు చేశామన్నారు. పోస్టల్ రంగానికి కొత్త జవసత్వాలు నింపడంతో పాటు ఎంఎస్ఎంఇ లకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అధిక వృద్ధి రేటు సాధిస్తున్న దేశాల్లో భారత్ ఒకటి అని నిర్మలా సీతారామన్ ప్రశంసించారు. సున్నా శాతం పేదరికమే మా లక్ష్యమని, వికాస్ భారత్‌లో వంద శాతం క్వాలిటీ విద్య ఉంటుందని, 2024-25లో ఎకానమీ వృద్ధి అంచనా 6.4 శాతం, 2025-26కు అంచనా 6.3-6.8 శాతానికి తీసుకెళ్తామన్నారు. సబ్ కా

వికాస్‌కు వచ్చే ఐదేళ్లు సువర్ణవకాశం ఉంటుందన్నారు. మేం చేపట్టిన సంస్కరణలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశాలుగా మారాయని, ఆరు రంగాల్లో సమూల మార్పులు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం ఉంటుందని, ఇన్‌ఫ్రా, మధ్యతరగతి ప్రజల వికాసమే లక్ష్యంగా ఐదేళ్ల ప్రణాళిక ఉంటుందని, పప్పుధాన్యాల కోసం ఆరు సంవత్సరాల ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. లాజిస్టిక్ వ్యవస్థగా ఇండియన్ పోస్ట్, పోస్టల్ శాఖకు కొత్త రూపు ఇచ్చేలా ప్రణాళిక, ఈశాన్య రాష్ట్రాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు ప్రోత్సాహం, నేషనల్ మ్యాన్‌ఫ్యాక్షరింగ్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులు దిద్దామని, అన్ని ప్రభుత్వ స్కూల్స్‌కు బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందిస్తున్నామని, పదేళ్లలో ఐఐటిల్లో విద్యార్థుల సంఖ్య రెట్టింపుగా మారిందని, ఐఐటి పాట్నా విస్తరణకు నిర్ణయం తీసుకున్నామని, విద్యారంగంలో ఎఐ వినియోగం తీసుకొస్తున్నామని, ఐదేళ్లలో అదనంగా 75 వేల మెడికల్ సీట్లు ఏర్పాటు చేశామని, బిహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఏర్పాటు చేయడంతో రూ.30 వేలతో స్ట్రీట్ వెంటర్స్‌కు క్రెడిట్ కార్డులు ఇచ్చామని, బొమ్మల తయారీకి ప్రత్యేక పథకం రూపొందించామన్నారు. అన్ని జిల్లా ఆస్పత్రుల్లో డే-కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా, 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సంస్కరణలు అమలు చేసే రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు ఇస్తామని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ఈ క్రమంలో వివిధ శాఖలకు కేటాయింపులు ఇలావున్నాయి. రక్షణ రూ. 4,91,732 కోట్లు, గ్రామీణాభివృద్ధి రూ. 2,66,817 కోట్లు,హోం రూ. 2,33,211 కోట్లు, వ్యవసాయ, అనుబంధ రంగానికి రూ. 1,71,437 కోట్లు, విద్య రూ. 1,28,650 కోట్లు,ఆరోగ్య రూ. 98,311 కోట్లు, పట్టణాభివృద్ధి రూ. 96,777 కోట్లు, ఐటి, టెలికం రూ. 95,298 కోట్లు, విద్యుత్ రూ. 81,174 కోట్లు, వాణిజ్య, పరిశ్రమలు రూ. 65,553 కోట్లు, సామాజిక సంక్షేమం రూ. 60,052కోట్లు, వైజ్ఞానికి విభాగాలకు రూ. 55,679 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఆదాయపన్ను నుంచి 22 శాతం, కేంద్ర ఎక్సైజ్ నుంచి 5 శాతం, జిఎస్టి, ఇతర పన్నుల నుంచి 18 శాతం, కార్పొరేషన్ పన్ను ద్వారా 17 శాతం కస్టమ్స్ ద్వారా... 4 శాతం, అప్పులతో కాని క్యాపిటల్ రిసిప్ట్స్ ద్వారా 1 శాతం, పన్నేతర ఆదాయం 9 శాతం, అప్పులు, ఇతర మార్గాల ద్వారా 24 శాతం ఆదాయం సమకూరు తుందని వివరించారు. వడ్డీ చెల్లింపులకు 20 శాతం,కేంద్ర ప్రభుత్వ పథకాలకు 16 శాతం,కీలక సబ్సిడీలకు 6 శాతం,రక్షణ రంగానికి 8 శాతం, రాష్ట్రాలకు పన్నులు, డ్యూటీల ద్వారా చెల్లింపుల్లో 22 శాతం, ఫైనాన్స్ కమిషన్, ఇతర బదిలీల ద్వారా 8 శాతం, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు 8 శాతం, ఇతర ఖర్చులకు 8 శాతం, పెన్షన్స్‌లకు 4 శాతం ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. దాదాపు 140 కోట్ల మంది భారతీయుల భవిష్యత్తును నిర్దేశిరచే ఈ కేంద్ర పద్దును ఆమె ప్రవేశపెట్టడం ఇది ఎనిమిదోసారి. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా అరుదైన ఘనత సాధించారు. అత్యధికసార్లు బడ్జెట్లను ప్రవేశపెట్టిన రికార్డు మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ పేరిట ఉంది. ఆయన 10 పద్దులను పార్లమెంట్‌కు సమర్పించారు. ఆ తర్వాత పి.చిదంబరం, ప్రణబ్‌ముఖర్జీ వంటి వారున్నారు. నిర్మలా సీతారామన్ క్రమంగా వారి రికార్డులకు చేరువవుతున్నారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో వరుసగా అత్యధిక బ్జడెట్‌లను ప్రవేశపెట్టిన రికార్డును నిర్మలమ్మ కొనసాగిస్తున్నారు. ఎక్కువసార్లు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మహిళామంత్రి గానే కాకుండా.. అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డు కూడా నిర్మలమ్మ ఖాతాలోనే ఉంది. 2020-21లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 162 నిమిషాల పాటు ప్రసంగించారామె. అయితే ఒంట్లో నలతగా ఉండడంతో మరో రెండు పేజీలు మిగిలిఉండగానే ప్రసంగాన్ని ముగించారు. దీంతో బడ్జెట్ చరిత్రలో ఇదే ఇప్పటివరకు సుదీర్ఘ ప్రసంగంగా కొనసాగుతోంది. అంతకంటే ముందు 2019-20 బడ్జెట్లో భాగంగా 137 నిమిషాల పాటు ఆమె చేసిన ప్రసంగం నిడివిపరంగా రెండో అతిపెద్దది. అంతకుముందు 2003-04బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన జశ్వంత్‌సింగ్ 135 నిమిషాల పాటు మాట్లాడారు.

## పేద,మధ్యతరగతి ఆశలు నెరవేరనున్నాయి

### బడ్జెట్‌కు ప్రధాని మోదీ కితాబు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(జనంసాక్షి):**నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. ఎన్డీయే సర్కార్ కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి కేంద్ర బడ్జెట్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి అని, 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్ అని అన్నారు. అన్నిరంగాల్లో యువతకు అవకాశాలు కల్పిస్తున్నామని, పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయని, వికసిత్ భారత్ వైపు బడ్జెట్ అడుగులు వేయిస్తుందని చెప్పారు. ఆదాయం పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచడంపై మాట్లాడుతూ, ప్రజల సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించిందని అన్నారు. రూ.12 లక్షల వరకూ ఎలాంటి పన్నూ లేదని, అన్ని ఆదాయ వర్గాలకు పన్నులు తగ్గించారని, ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సేవింగ్స్, పెట్టుబడులు, వినియోగం పెరగడంతో పాటు శీఘ్ర వృద్ధి సాధ్యమని అన్నారు. ఇలాంటి జనతా జనార్ధన్, పీపుల్స్ బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్, ఆమె టీమ్ మొత్తానికి తాను అభినందనలు తెలియజేసుకుంటున్నానని చెప్పారు. సహజంగా బడ్జెట్ అన్నప్పుడు ఖాజానా నింపేందుకు దృష్టి సారిస్తారని, ఈ బడ్జెట్ మాత్రం ప్రజల సేవింగ్, జేబులు నింపే బడ్జెట్ అని అన్నారు. సంస్కరణల పరంగా కీలకమైన చర్యలు ఇందులో తీసుకున్నామని అన్నారు. న్యూక్లియర్ ఇంధనరంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడం చరిత్రాత్మకమని చెప్పారు. అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇచ్చిందని చెప్పారు. షిప్ బిల్డింగ్‌కు ఇన్‌ఫ్రాస్టక్చర్ రంగంలో ప్రోత్సాహం కల్పించడం వల్ల ఆత్మనిర్భర్ భారత్ మరింత ఊపందుకోనుందని, షిప్ బిల్డింగ్ రంగంలో గరిష్ట ఉపాధి లభిస్తుందని చెప్పారు. పర్యటక రంగం అభివృద్ధికి కూడా దేశంలో ఎన్నో అవకాశాలున్నాయని, 50 టూరిస్టు స్టేషన్లలో హోటళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఇన్‌ఫ్రాస్టక్చర్ రంగంలో హోటళ్లను తీసుకురావడం వల్ల టూరిజం సెక్టార్‌కు మంచి ఊపందుకుంటుదని చెప్పారు. ఉపాధికి కూడా గణనీయంగా అవకాశాలుంటాయని మోడీ తెలిపారు.

## గచ్చిబౌలిలో కాల్పులు కలకలం

హైదరాబాద్: గచ్చిబౌలిలో కాల్పుల ఘటన కలకలం రేపింది. శనివారం రాత్రి దొంగను పట్టుకునేందుకు వెళ్లిన సైబరాబాద్ సీసీఎస్ కానిస్టేబుల్ వెంకటరాంరెడ్డిపై దుండగుడు రెండు రౌండ్లు కాల్పులు జరిపాడు. ఓ తూటా కానిస్టేబుల్ తొడభాగంలోకి దూసుకెళ్లింది. గాయపడిన కానిస్టేబుల్‌ను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. కాల్పుల ఘటన గచ్చిబౌలిలోని ప్రిజం పబ్‌లో జరిగిందని పోలీసులు తెలిపారు.

## ఢిల్లీ ఎన్నికల ప్రచారానికి సీఎం రేవంత్

**- రెండ్రోజుల పాటు ఢిల్లీలోనే మకాం**

**హైదరాబాద్(జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు, ఎల్లుండి రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఆదివారం ఉదయం ఆయన ఢిల్లీ వెళ్లే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం. ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, 3 వ తేదీతో ప్రచారం ముగుస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ తరపున ప్రచారంలో పాల్గొనేందుకు సిఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లనున్నారు. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు జరగనున్న ఎన్నికల్లో 699 మంది అభ్యర్థులు బరిలో నిలుస్తున్నారు. ఢిల్లీలో కూడా కాంగ్రెస్ కర్ణాటక, తెలంగాణ తరహాలోనే గ్యారంటీలతో కూడిన హామీలు ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే గెలుపే లక్ష్యంగా తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలపై అక్కడి ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి వివరించనున్నారు. మరోవైపు ఎపి నుంచి సిఎం చంద్రబాబు నాయుడు కూడా ఎన్డీయే ప్రభుత్వం తరపున ఢిల్లీలో ప్రచారానికి సిద్ధమయినట్లుగా తెలిసింది. ఈ క్రమంలోనే ఢిల్లీలో తెలుగు రాజకీయ నేతలు ప్రచారం కీలకంగా మారనుంది.

## జనగణన మరింత ఆలస్యం

ఆ దిశగా అడుగులు పడలేదు. 2023-24 బడ్జెట్‌లో జనాభా లెక్కల కోసం కేవలం రూ.578.29 కోట్లు మాత్రమే కేటాయించారు. 2024-25లో ఆ మొత్తాన్ని కాస్త పెంచారు. రూ.1,309.46 కోట్లను కేటాయించారు. కానీ ఇప్పుడు ఆ మొత్తం సగానికి పైగా తగ్గింది. రూ.8,754.23 కోట్లతో జనగణన, రూ.3,941.35 కోట్లతో ఎన్‌పీఆర్‌ను నవీకరించేందుకు ఉద్దేశించిన ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ 2019 డిసెంబరు 24న ఆమోదముద్ర వేసింది. 2020 ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబరు 30 మధ్య ఆ ప్రక్రియ జరగాల్సింది. అయితే కొవిడ్-19 మహమ్మారితో అది వాయిదా పడింది.

## ఒక్క ఛాన్స్ ఇవ్వండి

ముస్తాఫాబాద్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "ఆప్ పదేళ్లుగా అధికారంలో ఉంది. ఇప్పుడు ఆ పార్టీ పాలన నుంచి దిల్లీని విముక్తి చేయాల్సిన సమయం వచ్చింది. మద్యం మాఫియా నుంచి విముక్తి చేయాల్సిన సమయం ఆసన్నమైంది. నిజాయితీ లేని వ్యక్తుల్ని తరిమికొట్టాల్సిన సమయమిది. ఈసారి మోదీకి ఒక ఛాన్స్ ఇవ్వండి. ఈ ఐదేళ్లలో ప్రపంచంలోనే ఉత్తమ రాజధాని నగరంగా దిల్లీని తీర్చిదిద్దుతాం" అన్నారు. దిల్లీలో 3జీ (మోసపూరిత ప్రభుత్వం, చొరబాటుదారులకు ఆశ్రయం కల్పించే ప్రభుత్వం, అవినీతి ప్రభుత్వం) నడుస్తోంది. యమునా నదిలో నీటిని హరియాణా ప్రభుత్వం విషతు ల్యం చేసిందని కేజ్రీవాల్ ఆరోపించారు. కేజ్రీవాల్ జీ.. హరియాణా ప్రభుత్వం విషం కలపలేదన్నారు

# తెలంగాణకు మొండిచేయి

అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి రాష్ట్రాలకిచ్చే సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ నిధులు వస్తాయి. ఇవి దేశంలోని ప్రతీ రాష్ట్రానికి కేంద్రం నుంచి అందేవే. కొత్తగా తెలంగాణ కంటూ కేంద్రం బడ్జెట్‌లో చేసిన మేలు ఏం లేదు. ఒక్కమా టలో చెప్పాలంటే.. తెలంగాణకు దక్కింది గుండు సున్నా అని సిఎం రేవంత్ అన్నారు. హైదరాబాద్ బంజారా హిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో జరుగుతోంది. రాష్ట్ర కేంద్ర బ్జడెట్, రాష్ట్ర ప్రతిపాదనలు, తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ఇతర రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్ర బ్జడెట్ 2025-26కి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ÷నాన్స్ డిపార్ట్ మెంట్‌కు చేరుకున్నాయి. అందులో భాగంగా ప్రతి శాఖ తమకు అవసరమైన నిధులను డిమాండ్ చేసినట్లు సమాచారం. బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ప్రధానమైన అంశాలను, రాష్ట్రం గమనించాల్సిన ప్రతిపాదనలు, అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను సమీక్షించారు. దీంతోపాటు రాష్ట్ర మంత్రుల జాబితా, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య, రవాణా, వ్యవసాయం వంటి పలు రంగాలపై దృష్టిపెట్టి చర్చలు జరిపారు. ఈ సమావేశం అనంతరం, మంత్రులు తమ శాఖల సమస్యలను ప్రభుత్వానికి సమర్పించడానికి సిద్ధమవుతారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇక్కడ చర్చించిన ప్రతిపాదనలు, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపుల కోసం మంత్రులు అవసరమైన సూచనలను అందిస్తారు. ఈ సమావేశం రాష్ట్ర ఆర్థిక వ్యూహాన్ని మెరుగుపరచడానికి కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

### తెలంగాణకు గాడిద గుడ్డు కేటాయింపు

**హైదరాబాద్(జనంసాక్షి):**తెల

# బీహార్ ఎన్నికల కోసం బడ్జెట్ ఇంధనం

- ప్రత్యేక దృష్టితో వరాలు కురిపించిన నిర్మలమ్మ
- బడ్జెట్‌లో పలు పథకాలు ప్రకటించిన కేంద్రమంత్రి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. అక్కడ ప్రస్తుతం నితీశ్ కుమార్ నేతృత్వంతోని ఎన్‌డిఎ సర్కార్ ఉంది. అక్కడ మరోమారు అధికారం కోసం ఎన్‌డిఎ ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం బీహార్‌లో జేడీయూతో కలిసి బీజేపీ అధికారాన్ని పంచుకుంటోంది. అలాగే కేంద్ర ప్రభుత్వంలో జేడీయూ కీలక భాగస్వామి. బీహార్‌కు ప్రత్యేక హోదా కల్పించాలనే డిమాండ్‌ను పక్కన పెట్టిన కేంద్రం.. బడ్జెట్‌లో కీలక కేటాయింపులు చేసింది. బీహార్‌లో ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ క్రమంలో బీహార్‌పై బడ్జెట్‌లో వరాల జల్లు కురిపించారు. తాజా బడ్జెట్‌లో బీహార్‌కు ప్రత్యేక కేటాయింపులు చేశారు. బీహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటు చేయబోతున్నట్టు ప్రకటించారు. మఖానా వ్యాపారం కోసం రైతుల సౌకర్యార్థం ఈ బోర్డు పని చేయబోతోంది. అలాగే బీహార్‌లోని మిథిలాంచల్ ప్రాంతంలో యాభై వేల ఎకరాలకు ప్రయోజనం చేకూర్చే వెస్టర్న్ కోసి కేనాల్‌కు ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. ఇక, బీహార్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటించారు. అలాగే ఐఐటీ పట్నాను కూడా విస్తరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఫుడ్ ప్రాసెసింగ్ కార్యకలాపాలకు మద్దతు ఇచ్చేందుకు బీహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. కేంద్రంలో ఎన్డీయే కూటమిలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ పూర్తిస్థాయి తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈసందర్భంగా బిహార్ పై వరాల జల్లు కురిపించారు. అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లనున్న ఆ రాష్ట్రానికి వార్షిక పద్దులో ప్రత్యేక స్థానం దక్కింది. 'బిహార్‌లో ఏర్పాటుచేయనున్న మఖానా బోర్డు ద్వారా వాటి ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్ అవకాశాలు మెరుగుపడనున్నాయి. దీనికింద రైతులకు శిక్షణ అందుతుంది. వారు అన్ని ప్రభుత్వ పథకాల నుంచి ప్రయోజనం పొందేలా బోర్డ్ చూస్తుంది' అని మంత్రి వెల్లడించారు. పదేళ్లలో 4 కోట్ల మందికి విమాన ప్రయాణం కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్న కేంద్రం ఆ దిశగా బిహార్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. బిహార్‌లో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ మేనేజ్‌మెంట్ ఏర్పాటుచేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. దీనిద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ కార్యకలాపాలకు మరింత మద్దతు అందనుంది. బిహార్‌కు ప్రత్యేక హోదా సాధ్యం కాదని తేల్చిచెప్పిన కేంద్రం.. ఎన్నికల ముందు ఇలా వరాల జల్లు కురిపించింది. గత ఏడాది సార్వత్రిక ఎన్నికల తర్వాత జులైలో ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో కూడా రహదారుల అభివృద్ధి, గంగానది రెండు లైన్ల వంతెన నిర్మాణం, విద్యుదుత్పత్తి కేంద్రం వంటి పలు ఆర్థిక వరాలు ఇచ్చింది.

## కోదండరాంతో సింగరేణి నేతల భేటీ

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)

శనివారం తెలంగాణ ఉద్యమ నేత అధ్యక్షులు ఎమ్మెల్సీ తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం నివాస గృహంలో టిఎస్‌యుఎస్ రాష్ట్ర కమిటీ నాయకులు కార్మిక హక్కులకై సింగరేణి పరిరక్షణకై కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సుధీర్ఘంగా చర్చించారు. కార్మికుల సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించే దిశలో చర్చిద్దామని ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు రత్నం కిరణ్ ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి వర్కింగ్ ప్రెసిడెంట్ నీరటి రాజన్న రాష్ట్ర నాయకులు కాసర్ల ప్రసాద్ రెడ్డి ఈరెటి శ్రీధర్ పాల్గొన్నారు.

## కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ

# కేంద్ర బడ్జెట్ ప్రతులు దగ్ధం

**హైదరాబాద్, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక, రైతు, ప్రజావ్యతిరేకంగా ఉందని సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర కమిటీలు ఆందోళన వ్యక్తం చేశాయి. సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ వద్ద బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు మాట్లాడుతూ... సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో ఉపాధి కల్పన, కార్మిక భద్రతకు సంబంధించిన అంశాలు ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించకపోవడం అన్యాయమన్నారు. విభజన హామీ చట్టంలోని అంశాలను తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ 10 సంవత్సరాల తర్వాత కూడా పరిష్కరించే చర్యలు తీసుకోకపోవడం మోసమన్నారు. వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యత అని చెప్పి బడ్జెట్ కేటాయింపులు ప్రకటించకుండా రైతాంగాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం మరోసారి మోసగించిందన్నారు. రైతు ఋణమాఫీ పథకం, ధరల స్థిరీకరణ, ఉపాధి హామీ పథకానికి నిధుల పెంపును విస్మరించిందన్నారు. విద్యుత్‌రంగం సంస్కరణలు వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు తీవ్ర హాని కలగనున్నది. బీమా రంగంలో ఎఫ్‌డిఐలు 74 శాతం నుండి 100 శాతం పెంచడం జాతీయ బీమా సంస్థలను బలహీనం చేయడమే. కార్మికవర్గం సుదీర్ఘకాలం లేబర్ కోడ్‌ల రద్దుకు, కనీస వేతనం రూ.26,000ల డిమాండ్, స్కీమ్ వర్కర్స్‌ను కార్మికులుగా గుర్తించాలన్న డిమాండ్, అసంఘటిత కార్మికుల సంక్షేమం వంటి అంశాలను ఈ బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం కార్మిక వ్యతిరేక చర్య అని అన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక సంక్షోభం, అధికస్థాయి నిరుద్యోగం, ఆహార ద్రవ్యోల్బణం, అసమానతలు, ప్రైవేట్ పెట్టుబడుల పెంపు వంటి ఆర్థిక పరిస్థితుల నేపథ్యానికి అనుగుణంగా 2025-26 బడ్జెట్ రూపకల్పన చేయకపోవడం కొనుగోలు శక్తి క్షీణతకు దారితీస్తుంది. ఈ బడ్జెట్ సాధారణ ప్రజలు, కార్మికవర్గంపై రానున్న రోజుల్లో మరిన్ని భారాలు మోపి ఉపాధి కల్పన స్థాయిలను మరింత క్షీణింపజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, వి.ఎస్.రావు, ఎస్వీ. రమ, పి. జయలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి జె. వెంకటేష్, రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు పుప్పాల శ్రీకాంత్, పి. సుధాకర్, ఎ. సునీత, యాటల సోమన్న, ఆర్. కోటంరాజు, ఎస్ఎస్ఆర్ఎ ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పద్మ, నాయకులు ఆంజనేయులు, టిఎంఎస్ఆర్‌యు నాయకులు సిహెచ్. భానుకిరణ్, రాజు భట్, హైదరాబాద్ సెంట్రల్ సిటీ నాయకులు జె. కుమారస్వామి, యాదమ్మ, మల్లేష్, రాములు, వి. సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# 3.5 కోట్లతో పుల్లూరు క్షేత్రాన్ని అభివృద్ధి చేశా

- రానున్న రోజుల్లో ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతా : మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

**సిద్దిపేట, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** పుల్లూరు నారసింహ క్షేత్రాన్ని సుమారు మూడున్నర కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో జరుగుతున్న పుల్లూరు బండ జాతర చివరి రోజు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బండ పైకి వాహనాలు వెళ్లడం కోసం 35 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, 35 లక్షల టీటీడీ నిధులతో దేవాలయాన్ని పునరుద్ధరింప జేశామన్నారు. 10 లక్షల రూపాయలతో దేవాలయం చుట్టూ షెడ్ నిర్మించినట్లు వివరించారు. బండపై మంచినీటి సమస్యను శాశ్వతంగా దూరం చేయడం కోసం 80 లక్షల రూపాయలతో మంచినీటి ట్యాంకును నిర్మాణం చేశాం. 50 లక్షల రూపాయలతో బండపై కల్యాణ మండపం, సుమారు 20 లక్షల రూపాయలతో సుడా పార్క్ ను ఏర్పాటు చేసి వచ్చే భక్తులకు ఆహ్లాదాన్ని ఇచ్చామన్నారు. ఇలా అనేక అభివృద్ధి పనులు చేసినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని నిధులు కేటాయించి దేవాలయాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేస్తామని వివరించారు. పుల్లూరు బండ క్షేత్రాన్ని పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రాష్ట్రంలో ఎన్నో దేవాలయాలు అభివృద్ధి చేసుకున్నాం. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క దేవాలయానికి కూడా నిధులు మంజూరు చేయలేదని విమర్శించారు. కాళేశ్వరం జలాలతో స్వామి పాదాలు కడుగుతా అని చెప్పి ఆచరణలో చేసి చూపించామన్నారు.

# మచిలీపట్నంలోని కర్ణాటక బ్యాంకులో భారీ మోసం

- రూ. 1.70 కోట్లు విలువైన నగలను కాజేసిన వైనం
- దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

**అమరావతి, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** మచిలీపట్నంలోని కర్ణాటక బ్యాంకులో భారీ మోసం జరిగినట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ బ్యాంకులో శుక్రవారం గోల్డ్ స్థానంలో రోల్డ్ గోల్డ్ నగలు పెట్టి, రూ. 1.70 కోట్లు విలువైన నగలను కాజేశారు. ఈ మోసం ఘటనలో బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ సోమశేఖరరావు, ఇంకొంత మంది సిబ్బంది పాలుపంచుకుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు దీనిపై దర్యాప్తు చేస్తున్నారు. అయితే బ్యాంకులో భద్రపరిచిన నగలు రోల్డ్ గోల్డ్‌గా ఎలా మారాయి, వాటిని ఎలా కొట్టేశారనే దానిపై ఆరా తీయనున్నారు. ఆ క్రమంలో బ్యాంకులో పనిచేసిన ఉద్యోగులం దరినీ కోర్టు ముందు తీసుకెళ్ళే ప్రయత్నాలు చేస్తున్నారని సమా చారం. అయితే దాదాపు రూ. 1.70 కోట్లు విలువైన గోల్డ్ బ్యాంకులో భద్రపరిచినట్లు తెలుస్తోంది. ఈ నగలు పదిరోజుల క్రితం రోల్డ్ గోల్డ్ నగలతో మార్చినట్లు తెలుస్తోంది. మలిచి పట్నం బ్యాంకులోని శ్రీవి ద్యాధర్ అనే ఖాతాదారుడు తన నగల జమబాక్స్‌ని తెరిచినపుడు వాటి స్థానంలో పెద్ద వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. ఆ క్రమంలో అసలు నగల స్థానంలో ఉండాల్సిన పసిడి బంగారు నగలు రోల్డ్ గోల్డ్ నగలుగా మారిపోయాయి. దీంతో బ్యాంకు సిబ్బందితోపాటు ముఖ్యంగా అసిస్టెంట్ మేనేజర్ సోమశేఖరరావుపై అనుమానాలు ఎక్కువగా ఉన్నాయనిపిస్తోంది. ఈ తరహా మోసాలు గత కొన్ని రోజుల నుంచి మచిలీపట్నంలోని కొన్ని ఇతర బ్యాంకుల్లో కూడా సంభవిం చాయని స్థానికులు చెబుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, అవి ఇంకా దొరకలేదని బాధితులు వాపోతు న్నారు. మోసానికి గురైన ఖాతాదారులు, తమ నగలను తిరిగి పొందలేకపోవడంతో వారు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ఈ ఘటనపై పోలీసు శాఖ పూర్తి స్థాయిలో దర్యాప్తు ప్రారంభించింది. ఇప్పటికే బ్యాంకులోని సిబ్బందిని ప్రశ్నించామని చెబుతున్నారు. నగలు ఎలా మార్చడం జరిగిందో, అసిస్టెంట్ మేనేజర్ సోమశేఖరరావు ఇందులో పాత్ర ఉందో తెలుసుకో వాలన్న దిశలో దర్యాప్తు జరుపుతు న్నామని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనలో పాలుపంచుకున్న వారిని త్వరలో అరెస్టు చేసి కట్టుదిట్టంగా శిక్ష విధించేందుకు చర్యలు తీసుకుంటామని పోలీసులు చెబుతున్నారు.

## కేటీఆర్‌కు ఘన స్వాగతం

**వికారాబాద్, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరిగి నియోజకవర్గంలో పర్యటించారు. పూడూరు మండలం సోమన్‌గుర్తి గేటు వద్ద కేటీఆర్‌కు ఘన స్వాగతం లభించింది. కేటీఆర్‌కు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డితో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

## ఏడాది పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు

- మద్దతు ధర కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి : నిరంజన్‌రెడ్డి

**జోగులాంబ గద్వాల, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని, కనీసం పంటలక మద్దతు ధర కూడా లభించడం లేదని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. రైతులు తెచ్చిన పల్లీలను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌ని ఆయన శనివారం సందర్శించారు. మార్కెట్లో రైతులకు దక్కుతున్న మద్దతు ధర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ. రైతులకు మద్దతు ధర కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయిలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్లు మీదకు వచ్చి ఆందోళనలు చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం ప్రజలు కూడా సంతోషంగా లేరన్నారు. రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని, బీఆర్ఎస్ తరపున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరిం చారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు హనుమంతు నాయుడు, కురువ పల్లయ్య, తదితరులు ఉన్నారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం

- ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకే ప్రాధాన్యం
- మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బడ్జెట్ కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్‌డీయే భాగస్వామ్య రాష్ట్రాలకే దక్కాయన్నారు. కేంద్ర జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతంగా ఉన్నప్పటికీ ఆమేరకు కూడా నిధులు కేటాయించలేదని అసహనం వ్యక్తం చేశారు. 'రాష్ట్రం నుంచి పన్నులు రూపంలో రూ.26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయి. గతంలో కంటే 12 శాతం మేర పెరిగినా రాజకీయ కారణాలతో తెలంగాణపై చిన్నచూపు చూశారు. భాజపాకు 8 మంది ఎంపీలను ఇచ్చినా తెలంగాణ ప్రజలకు మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని అన్నారు. బిహార్, దిల్లీ, ఏపీ, గుజరాత్ లకు ప్రాధాన్యత ఇవ్వడం కక్ష సాధింపు కాదా? సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలుమార్లు ప్రధాని మోదీ సహా కేంద్ర మంత్రులను కలిసి సహాయం కోసం అభ్యర్థించారు. మెట్రో రెండో దశ ప్రాజెక్టు విస్తరణకు కేంద్రం వాటాగా రూ.17,212 కోట్లు కేటాయించాలని కోరినా రూపాయి కూడా ఇవ్వలేదు. ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతోన్న హైదరాబాద్, శివారు మున్సిపాలిటీలకు సీఎస్ఎంపీ కింద భూగర్భ డ్రైనేజీకి నిధులు కేటాయించాలని విన్నవించుకున్నా బ్జడెట్‌లో కేటాయింపులు చేయకుండా అన్యాయం చేశారు' అని శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## బడ్జెట్‌కు కేబినేట్ ఆమోదం

- రాష్ట్రపతి ముర్మును కలిసి బడ్జెట్ ప్రతి అందచేత

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** వార్షిక బడ్జెట్ 2025-26కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టకు ముందు బడ్జెట్‌ను కేబినేట్ ఆమోదించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రధాని మోడీ అధ్యక్షతన భేటీ అయిన కేబినేట్ బడ్జ్‌కు ఆమోదం తెలిపింది. అంతకు ముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ భేటీ అయ్యారు. బడ్జెట్ కాపీని రాష్ట్రపతికి ఆర్థిక మంత్రి అందించారు. అధికారులతో కలసి ఆమె స్వయంగా రాష్ట్రపతి భవన్ వెళ్లి బడ్జెట్ కాపీని అందించారు. దీంతో ఆనవాయితీగా రాష్ట్రపతి ముర్ము నిర్మలమ్మకు స్వీట్ తినిపించారు. శనివారం ఉదయం 11 గంటలకు లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెట్టారు.

# వికసిత భారత్‌కు బడ్జెట్ తోడ్పాటు

- ప్రజలకు మేలు చేకూర్చేలా కేటాయింపులు
- ఉద్యోగవర్గాలకు ఊరటనిచ్చేలా ఇన్‌కమ్ ట్యాక్స్
- బడ్జెట్‌పై చంద్రబాబు హర్షం

**అమరావతి, ఫిబ్రవరి1 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మేలు చేకూర్చే బడ్జెట్ ను ఆమె ప్రవేశపెట్టారని చంద్రబాబు పేర్కొన్నారు. వికసిత్ భారత్ విజన్‌ను ప్రతిబింభించేలా బడ్జెట్ ఉందని ప్రశంసించారు. ఉద్యోగ వర్గాలకు పెద్ద ఊరట లభించిందని అన్నారు. మహిళా, పేదల, యువత, వ్యవసాయదారుల సంక్షేమానికి బ్జడెట్ పెద్దపీట వేసిందన్నారు. రానున్న ఐదేళ్లలో ఆరు కీలక రంగాల్లో అభివృద్ధికి ఈ బ్జడెట్ మార్గదర్శకతం చేస్తోందన్నారు చంద్రబాబు. జాతీయ సౌభాగ్యానికి ఈ బ్జడెట్ ఓ ముందడుగు అని పేర్కొన్నారు. దేశ భవిష్యత్‌కు ఈ బ్జడెట్ బ్లూ ప్రింట్ లాంటిదన్నారాయన. మధ్యతరగతి వర్గానికి ట్యాక్స్ రిలీఫ్, ఈ బ్జడెట్‌లో వచ్చిన అదనపు ప్రయోజనం అని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రశంసించారు. ఈ బడ్జెట్ ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ మీద వరాల జల్లు కురిపించింది కేంద్ర ప్రభుత్వం. ప్రత్యేకంగా కేటాయింపులు చేసింది. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది కంటే రూ.400 కోట్లు అధికంగా కేటాయించిన కేంద్ర ప్రభుత్వం.. మొత్తంగా రూ.5,936 కోట్లు ఇస్తున్నట్లు పేర్కొంది. విశాఖ పోర్టుకు కూడా గతేడాదితో పోలిస్తే రూ.445 కోట్లు అధికంగా ఇస్తున్నామని తెలిపింది. మొత్తంగా విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు కేటాయించింది. ఇందులో పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు, విశాఖ స్టీల్‌కు రూ.3,295 కోట్లు విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు, జీరో బ్జడెట్ నేచురల్ ఫార్మింగ్ కి రూ. 186 కోట్లు, ఏపీ ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ. 162 కోట్లు, లెర్నింగ్ ట్రాన్స్ఫార్మేషన్ ఆపరేషన్ కి మద్దతుగా రూ. 375 కోట్లు ఏపీలో రోడ్లు, వంతెనల ప్రాజెక్టుకు రూ.240 కోట్లు, ఏపీ ఇరిగేషన్, లైవ్లీ హుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు 2వ దశకు రూ.242.50 కోట్లు కేటాయింపులు జరిగాయి.

# న్యాయం కోసం ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలి ధర్నా

**పెద్దపల్లి, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** ప్రియుడి ఇంటి ముందు న్యాయం కోసం ప్రియురాలు ధర్నాకు దిగిన సంఘటన శనివారం ధర్మారం మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని మేడారంకు చెందిన ఆవుల శిరీష, బొట్ల వనపర్తి గ్రామానికి చెందిన రాచూరి వెంకటేష్‌తో నాలుగు సంవత్సరాల క్రితం పరిచయం ఏర్పడింది. తరువాత వారి పరిచయం ప్రేమ గా మారింది. కొన్ని రోజులు కలిసి మెలిసి తిరిగారు. అంతే కాకుండా మూడు సంవత్సరాల నుండి శిరీష వెంకటేష్ ఇంట్లోనే ఉంటుంది. వీరికి రెండేళ్ల పాప కూడా ఉంది. నాలుగు సంవత్సరాల నుండి పెళ్లి చేసుకుంటానని మభ్యపెడుతూ వచ్చాడని శిరీష వాపోయింది. పెళ్లి మాట తీయగానే మాట మారుస్తున్నాడని, అంతే కాకుండా తనను ఇంట్లో నుంచి గెంటి వేశాడని ఆరోపించింది. తనతో ఎలాంటి సంబంధం లేదని బుకాయిస్తున్నాడంటూ విలపించింది. ఈ బాధలన్నీ భరించలేక ధర్నాకు దిగినట్లు తెలిపింది. బాధితురాలికి మహిళా సంఘాలు కూడా మద్దతుగా నిలిచాయి. కాగా పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయింది.

## సమున్నత లక్ష్యం దిశగా బడ్జెట్ కేటాయింపులు : పవన్ కల్యాణ్

**అమరావతి, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** వికసిత్ భారత్ వైపు నడిపించేలా కేంద్ర బడ్జెట్ ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్రానికి అమూల్యమైన ప్రోత్సాహం ఇస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలిపారు. రాజకీయ అవసరాలకంటే దేశం, ప్రజలు ముఖ్యం అనే సమున్నత దృక్పథం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో కనిపించిందన్నారు. రైతులు, మహిళలు, యువత, మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకున్నారని గుర్తు చేశారు. రూ.12 లక్షల వరకూ వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు ఉద్యోగ వర్గాలకు పెద్ద ఊరట కలిగించే అంశమన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
2 ఫిబ్రవరి 2025
తెలంగాణ

# అద్భుతమైన పరిశోధన గ్రంథం!

ఆంధ్ర రాష్ట్ర ముస్లిం స్వాతంత్ర్య సమరయోధుల మీద వెలువడిన అద్భుతమైన పరిశోధనాత్మక చరిత్ర గ్రంథం " భారత స్వాతంత్ర్యోద్యమం : ఆంధ్ర ముస్లిం యోధులు " ఈ పుస్తకం తప్పనిసరిగా చదవాలి! చదివించాలి! గత మూడు దశాబ్దాలుగా భారత స్వాతంత్ర్యోద్యమంలో ముస్లింలు నిర్వహించిన త్యాగమయ సాహసోపేత పాత్రను వివరిస్తూ వరుసగా పరిశోధనాత్మక చరిత్ర గ్రంథాలను రాసి, వెలువరిస్తున్న ప్రముఖ చరిత్రకారులు, బహుగ్రంథ రచయిత, పాత్రికేయులు సయ్యద్ నశీర్ అహమ్మద్ అలుపెరుగని కలం నుండి మరో చరిత్ర గ్రంథం రూపుదిద్దుకుంది.




**అలుపెరుగని నసీర్ కలం నుంచి!**

గతంలో "భారత స్వాతంత్ర్యోద్యమం : తెలంగాణ ముస్లిం యోధులు" శీర్షికతో 350 పుటల పరిశోధనాత్మక చరిత్ర గ్రంథాన్ని వెలువరించిన నశీర్ అహమ్మద్ ప్రస్తుతం భారత స్వాతంత్రోద్యమంలో ఆంధ్ర రాష్ట్రం ముస్లిం యోధుల పాత్రను వివరిస్తూ 368 పుటల గ్రంథాన్ని ప్రచురించారు. ఆయన రాసి వెలువరిస్తున్న చరిత్ర గ్రంథాలలో ప్రస్తుత పుస్తకం "భారత స్వాతంత్ర్యోద్యమం : ఆంధ్ర ముస్లిం యోధులు" 25వది.

**1780 నాటి చరిత్ర!**

ప్రస్తుత పరిశోధనాత్మక చరిత్ర గ్రంథం 1780 లో ఆంగ్లేయులకు వ్యతిరేకంగా విశాఖపట్నంలోని ఈస్ట్ ఇండియా కంపెనీ సైనిక స్థావరంలో ఆంగ్లేయాధికారులకు వ్యతిరేకంగా తిరగబడ్డ, గుంటూరు జిల్లా సత్తెనపల్లి వాస్తవ్యుడు, అమరవీరుడు సుబేదార్ షేక్ అహమ్మద్ సాగించిన సాయుధపోరాటం నుండి ఆరంభం అవుతుంది. ఆ తరువాత 1780 నుండి 1947లో ఆంగ్లేయుల నుండి భారత జాతికి విముక్తి లభించేంత వరకు సుదీర్ఘ కాలం పాటు సాగిన మహత్తర భారత స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా ఆంధ్ర రాష్ట్రంలో సాగిన వివిధ ఉద్యమాలలో పాల్గొన్న ముస్లిం యోధుల చారిత్రాత్మక భాగస్వామ్యాన్ని ఈ గ్రంథంలోని ప్రథమ భాగంలో కథనం రూపంలో రచయిత నశీర్ అహమ్మద్ వివరించారు.

**పూర్వపు జిల్లాల చరిత్ర!**

అనంతరం ఆంధ్ర రాష్ట్రం పూర్వపు జిల్లాల వారీగా భారత స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న వందలాది ముస్లిం స్వాతంత్ర్య సమరయోధుల జీవిత, పోరాట విశేషాలను సంక్షిప్తంగా ద్వితీయ భాగంలో చరిత్రకారులు నశీర్ అహమ్మద్ పేర్కొన్నారు. ఆ పిమ్మట, భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న 35 మంది ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుల జీవిత విశేషాలను తృతీయ భాగంలో సవివరంగా రచయిత నశీర్ పేర్కొన్నారు . ఈమేరకు

01. సుబేదార్ షేక్ అహమ్మద్ (0-1780),
02. గులాం రసూల్ ఖాన్ (0-1840),
03. సయ్యద్ అబ్బాస్ అలీ ఖాన్ (1761-1841),
04. షేక్ పీర్ షా (0-1857),
05. ఫజులుల్లా ఖాన్ (0-1922),
06. షేక్ ముహమ్మద్ అక్బర్ (1897-1925),
07. డాక్టర్ నసీర్ అహ్మద్ (1878-1937),
08. డాక్టర్ ఉమర్ అలీషా (1885-1945),
09. ముహమ్మద్ ఇస్మాయిల్ (1892-1948),
10. సయ్యద్ షా ఖాద్రి బియబాని (1894-1969),
11. షేక్ గాలిబ్ సాహెబ్ (1894-1970),
12. షేక్ అలీ సాహెబ్ (1915-1972),
13. ముహమ్మద్ గులాం మొహిద్దీన్ (1882-1973),
14. ముహమ్మద్ గౌస్ బేగన్ (1885-1976),
15. బాబూలాల్ ఫరీద్దుల్ జమా / విశాఖ గాంధీ (1907-1983),
16. మున్షీ సయ్యద్ మహబూబ్ (0-1985),
17. మీర్జా మహబూబ్ బేగ్ (1894-1985),
18. షేక్ గౌస్ సాహెబ్ (1901-1985),
19. షేక్ అబ్దుల్ వహాబ్ (1908-1985),
20. మొహమ్మద్ గౌస్ ఖాతూన్ (0-1990),
21. సయ్యద్ లతీఫ్ మాష్టారు (1914-1990),
22. మొహమ్మద్ హనీఫ్ (1914-1990),
23. దర్యా ఖాన్ (1914-1991),
24. హాజరా బీబి ఇస్మాయిల్ (0-1994),
25. షేక్ మహమ్మద్ మొహిద్దీన్ (1922-1994),
26. సయ్యద్ ముల్లా రాబియాబి (1926-1995),
27. సయ్యద్ ముల్లా మొహిద్దీన్ (1917-1995),
28. షేక్ ఇమాం సాహెబ్ (1909-1996),
29. షేక్ ముహమ్మద్ ఆదం (1914-1997),
30. మున్షీ సయ్యద్ మొహమ్మద్ మస్తాన్ (1913-1999),
31. షేక్ ముహమ్మద్ యాశిన్ (1913-2000),
32. సయ్యద్ అబ్దుల్ అజీం (1919-2001),
33. షేక్ మౌలా సాహెబ్ (1922-2013),
34. ముల్లా అక్బర్ అలీ (1922-2017),
35. షేక్ ఖాదర్ మొహిద్దీన్ (1926-2017)

లాంటి యోధుల పోరాట విశేషాలు ఈ విభాగంలో ఉన్నాయి. ఈ విశేషాంశాలతోపాటుగా సమరయోధుల అపురూప చిత్రాలను కూడా రచయిత నశీర్ అహమ్మద్ ఈ గ్రంథంలో పొందుపర్చడంలో కృతకృత్యులు అయ్యారు.

**సంప్రదింపులలో చరిత్ర గ్రంథాలు!**

చివరగా ఈ గ్రంథ రచన కోసం తను సంప్రదించిన పలు చరిత్ర గ్రంథాలు, ప్రయివేటు, ప్రభుత్వ దస్త్రాల సుదీర్ఘ జాబితాను పాఠకుల, చరిత్ర పరిశోధ కులు ఉపయోగార్థం రచయిత సయ్యద్ నశీర్ అహమ్మద్ ఈ గ్రంథానికి జతచేశారు. ఈ పుస్తకాన్ని తన చిన్నతనంలో తనకు అక్షరం పట్ల ఆసక్తి, పుస్తక పఠనం పట్ల అనురక్తి కలుగజేసిన తన పురిణి గ్రామం "కోడళ్ళు - కూతుర్లకు" అంకితం ఇవ్వటం విశేషం. అంతే కాకుండా ఆ కోడళ్లు - కూతుర్లలో ప్రస్తుతం సజీవంగా ఉన్న ముగ్గురు తల్లులను వెతుక్కుం టూ వెళ్లి వారిని స్వయంగా రచయిత వారిని కలసి తన పుస్తకం తోపాటుగా వందనాలు అందజేసి రావటం చెప్పుకోవాల్సిన ప్రత్యేకత. గతంలో తన బాల్యంలో తనకు పాలు పట్టిన తన స్వగ్రామానికి చెందిన తన "పాల తల్లి"శ్రీమతి గురిజాల యశోధమ్మకు ఈయన తన "అండమాను జైలు : ముస్లిం స్వాతంత్ర్య సమరయో ధులు" గ్రంథాన్ని అంకితం ఇచ్చారు. ప్రస్తుత గ్రంథానికి ప్రముఖ చరిత్ర విశ్లేషకులు శ్రీ కొప్పర్తి వెంకట రమణమూర్తి (హైదరాబాద్) "పరిచయవాక్యం" రాయగా ప్రముఖ కవి శ్రీ షేక్ కరీముల్లా (వినుకొండ) "ఆప్తవాక్యం" అందించారు. 'ఆరా మస్తాన్'గా విఖ్యాతిగా ంచిన ప్రముఖ సిఫాలజిస్టు షేక్ మస్తాన్ (హైదరాబాద్) ఆర్థిక చేయూతతో ముద్రితమైన **"భారత స్వాతంత్ర్యోద్యమం :** ఆంధ్ర ముస్లిం యోధులు" గ్రంథాన్ని రెండు తెలుగు రాష్ట్రాలలోని ఎంపిక చేసిన ప్రభుత్వ-ప్రైవేటు గ్రంథాలయా లకు, జర్నలిస్టులకు, చరిత్ర అధ్యాపకులు-ఉపాధ్యాయులు, చరిత్ర విద్యార్థులకు,ప్రింట్-ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలకు, ఆసక్తిగల పాఠకులకు "ఆరా మస్తాన్" చిరుకానుకగా అందివ్వాలన్న నిర్ణయం ముదావహం.

**భారత స్వాతంత్ర్యోద్యమం :**
**ఆంధ్ర ముస్లిం యోధులు (పరిశోధనాత్మక చరిత్ర గ్రంథం)**
**రచన : సయ్యద్ నశీర్ అహమ్మద్,**
**ప్రచురణ : ఆజాద్ హౌస్ ఆఫ్ పబ్లికేషన్స్,**
**పుటలు : 366, మౌంట్ బైండింగ్, జాకెట్,**
**ఖరీదు : 500-00**
**సంచారవాణి : 9440241727.**

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు,
9951865223.

# పుత్తడి లాంటి చిత్తడి నేలలు

అనాదిగా మానవుని జీవన ప్రయాణం నేలతో ముడిపడి ఉన్నదన్నది కాదనలేని నిజం. ఈ నేలల్లో కొన్ని ఆహారాన్ని పండించడానికి, కొన్ని ప్రకృతి వైపరీత్యాల ప్రమాదాన్ని తగ్గించడానికి, మరికొన్ని జీవ వైవిధ్యాన్ని కాపాడడానికి ఉపయోగపడుతున్నాయి. వీటన్నింటిలో చిత్తడి నేలలు ప్రత్యేకమైనవి.

**చిత్తడి నేల దినోత్సవం - థీమ్:**

ఇరాన్ దేశంలో రామ్‌సర్ నగరంలో 2 ఫిబ్రవరి 1971న చిత్తడినేలల పరిరక్షణ, స్థిరమైన ఉపయోగం కోసం సమావేశం జరిగింది. అందువలన ఫిబ్రవరి రెండవ తేదీని అంతర్జాతీయ చిత్తడి నేలల దినోత్సవంగా జరుపుకుంటారు. ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం 2025 యొక్క థీమ్ "మన ఉమ్మడి భవిష్యత్తు కోసం చిత్తడి నేలలను రక్షించడం". ప్రజలు భవిష్యత్తు తరాల సంక్షేమం కోసం చిత్తడి నేలలను రక్షించాల్సిన అవసరాన్ని థీమ్ నొక్కి చెబుతుంది.

**చిత్తడి నేల అంటే ?**

నది, సముద్రం, ఇతర నీటి వనరుల తీర ప్రాంతాలలో లోతు తక్కువ వుండి ఎక్కువ కాలం నీరు నిల్వా ఉండే భూములను 'చిత్తడి నేలలు' అంటారు. ఈ నేలలు శాశ్వతంగా లేదా కాలానుగుణంగా ఆక్సిజన్ రహిత ప్రక్రియలు ప్రబలంగా ఉన్న నీటి వరదలకు గురయ్యే ఒక ప్రత్యేకమైన పర్యావరణ వ్యవస్థ. నీటి మొక్కలు, ప్రత్యేకమైన హైడ్రిక్ మట్టికి అనుగుణంగా ఉండే వృక్షసంపదలు అనేవి ఇతర భూభాగాలు లేదా నీటి వనరుల నుండి చిత్తడి నేలలను వేరుచేసే ప్రాథమిక అంశం. మంచి నీటి సరస్సులు, ఉప్పు నీటి సరస్సులు, మడ అడవులున్న తీర ప్రాంతాలన్నీ చిత్తడి నేలలే. చిత్తడి నేలలు మన సహజ వాతావరణంలో కీలకమైన భాగం. ఇవి మానవ మనుగడకు కీలకం. మానవాళికి, పర్యావరణ వ్యవస్థలకు అనేక మేలు చేస్తాయి. ఇవి మంచినీటి సరస్సులు, చిత్తడి నేలలు, మడ అడవులు, ఎత్తైన సరస్సులతో సహా విభిన్న పర్యావరణ వ్యవస్థలను కలిగి ఉంటాయి.

**రామ్ సార్ ఒప్పందం :**

ఈ సమావేశంలో రూపొందించిన ఒప్పందంపై 164 దేశాలు సంతకం చేశాయి. దానినే రామ్ సార్ ఒప్పందం అంటారు. చిత్తడి నేలల పరిరక్షణకు ఈ ఒప్పందంలో కొన్ని ప్రమాణాలను నిర్దేశించారు. చిత్తడి నేలల యొక్క అపారమైన విలువను, పరిరక్షణ తక్షణ అవసరాన్ని ఇది నొక్కి చెప్పింది. ఈ ఒప్పందాన్ని మనదేశం 1 ఫిబ్రవరి 1982న ఆమోదించింది.

**ఉపయోగాలు:** వరదలను, వరద ప్రభావాలను తగ్గిస్తాయి. తీరప్రాంతాలను రక్షిస్తాయి. వాతావరణ మార్పులను తగ్గిస్తాయి. జీవవైవిధ్యాన్ని కాపాడుతాయి. లెక్కలేనన్ని జాతుల మొక్కలు, జంతువులు మనుగడ కోసం వీరిపై ఆధారపడి ఉంటాయి. కాలుష్య కారకాలను గ్రహిస్తాయి. నీటి నాణ్యతను మెరుగుపరుస్తాయి. ఆహారం, ముడిపదార్థాలు, ఔషధాలకు మూలమవుతున్నాయి.

అరుదైన మొక్కలకు, పక్షులకు, జంతువులకు, చేపలు గుడ్లు పెట్టడానికి ఈ నేలలు అనుకూలమైనవి. మంచినీటి సరఫరా, ఆహారం, నిర్మాణ వస్తువులును అందిస్తాయి. భూగర్భ జలాలను రీఛార్జ్ చేస్తాయి. ప్రపంచవ్యాప్తంగా నలభై శాతం జీవజాతులకు నివాసాన్ని, వంద కోట్లకు పైగా ప్రజలకు జీవనోపాధిని కలిగిస్తున్నాయి. రవాణా, పర్యాట కం, ప్రజల సాంస్కృతిక, ఆధ్యాత్మిక శ్రేయస్సులో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. విభిన్న వృక్షజాలం, జంతుజాలానికి కీలకమైన ఆవాసాలు, స్థానిక ప్రజలకు అవసరమైన పర్యావరణ వ్యవస్థ సేవలను అందిస్తాయి. అనేక చిత్తడి నేలలు సహజ సౌందర్యం ఉన్న ప్రాంతాలు, అనేక ఆదివాసీలకు ముఖ్యమైనవి.

మార్ష్ , ఫెన్, పీట్‌ల్యాండ్ లేదా నీటి ప్రదేశాలను రామ్‌సర్ ప్రాంతం అంటారు. మార్ష్ అనేది నీరు భూమిని చాలా కాలం పాటు కప్పి ఉంచే భూభాగం. ఫెన్ అంటే గడ్డితో కూడిన వృక్షసంపదతో లోతట్టు నేల. పీట్‌ల్యాండ్ అనగా కుళ్ళిపోతున్న మొక్కల సేంద్రీయ పదార్థాలను కలిగి ఉండే నేల. ఇవన్నీ చిత్తడి నేలలే. ప్రపంచవ్యాప్తంగా 172 ఒప్పంద భాగస్వామి దేశాల భూభాగాల్లో 25 లక్షల చదరపు కిలోమీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో 2,400 పైగా రామ్‌సర్ సైట్‌లు ఉన్నాయి. మనదేశంలో 2024లో ప్రకటించిన మూడు రామ్‌సర్ ప్రదేశాలతో (అవి తమిళనాడులోని నంజరాయన్, కజువేలి పక్షుల అభయారణ్యం, మధ్యప్రదేశ్‌లోని తవా రిజర్వాయర్) 85 రామ్‌సర్ సైట్లు ఉన్నాయి.

**సవాళ్లు - పరిష్కారాలు:**

మానవుల తప్పిదాలతో పర్యావరణానికి చాల హాని జరుగుతున్నది. ఆ పరంపరలో ఈ చిత్తడి నేలలకు గూడా పెద్ద హాని జరుగుతున్నది. ప్రజలు వ్యవసాయ అవసరాల కు ఈ భూములను ఆక్రమించుకొని రసాయన ఎరువులకు వాడడం, నివాస యోగ్యానికి ఈ నేలలను పూడ్చడం, పరిశ్రమల కొరకు ఈ చిత్తడి నేలలను కేటాయిచడంలో ఇవి మరింత విధ్వంసానికి గురవుతున్నాయి. కాలుష్యం, ఆక్రమణలు, నిలకడలేని అభివృద్ధి, వాతావరణ మార్పులు సరిపడని నిర్వహణ పద్ధతులు వంటి సవాళ్లు ఎదుర్కొంటున్నాయి. మానవ కార్యకలాపాలు, గ్లోబల్ వార్మింగ్ కారణంగా చిత్తడి నేలలు అడవుల కంటే మూడు రెట్లు వేగంగా కనుమరుగు అవుతున్నాయి. యునెస్కో ప్రకారం చిత్తడి నేలల్లో నివసించే లేదా సంతానోత్పత్తి చేసే ప్రపంచంలోని 40% వృక్ష జంతు జాలంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. వీటి పరిష్కారానికి ప్రభుత్వ సంస్థలు, స్థానిక సంఘాలు, అంతర్జాతీయ సంస్థల నుండి సమన్వయ ప్రయత్నాలు అవసరం.

కింజరాపు అమరావతి
9494588909

## తీరప్రాంతాలను రక్షించే...

# సాహస వీరులు

ఇండియన్ కోస్ట్ గార్డ్ డే ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 1 తేదీన దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు, జైసల్మేర్ నుండి ఇందిరా పాయింట్ వరకు దాదాపు 7516.70 కి.మీ.పొడవు కలిగిన విస్తారమైన తీర ప్రాంతం మన దేశం కలిగి ఉంది. ఈ తీర ప్రాంతం గుజరాత్, మహారాష్ట్ర, గోవా, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, రెండు కేంద్రపాలిత ప్రాంతాలయిన ం డామన్ దయ్యూ, పుదుచ్చేరి లను తాకుతుంది. ఈ తీరప్రాంత భద్రతకు ఇండియన్ కోస్ట్ గార్డ్ (భారతీయ తీర రక్షక దళం) బాధ్యత వహిస్తుంది. భారతదేశ తీర ప్రాంత సరిహద్దులు, ద్వీపాలతోపాటుగా, మన దేశ మత్స్యకారులకు రక్షణ కల్పించడంలో భారతీయ తీర రక్షక దళం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద కోస్ట్ గార్డ్.

**ఇండియన్ కోస్ట్ గార్డ్ డే చరిత్ర:**

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత నావికాదళం దేశ సముద్ర సరిహద్దుల భద్రతకు బాధ్యత వహించింది. 1960వ దశకంలో, సముద్రం ద్వారా జరిగే వస్తువుల అక్రమ రవాణా భారతదేశ దేశీయ ఆర్థిక వ్యవస్థకు ముప్పు తెచ్చింది. సముద్రాల మీదుగా సాగే స్మగ్లింగ్ ప్రబలంగా మారింది. దేశ ఆర్థిక వ్యవస్థకు ముప్పు తెచ్చింది. కస్టమ్స్, ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ వంటి ప్రస్తుత సముద్ర ఏజెన్సీలకు ఈ పెద్ద ఎత్తున స్మగ్లింగ్ కార్యకలాపాలను నియంత్రించే సామర్థ్యం లేదు. అలాగే ప్రాదేశిక జలాల్లో కూడా అక్రమ నాళాలను అడ్డగించే సామర్థ్యం కూడా లేదు. ఈ సమస్యను పరిష్కరించడానికి నాగ్ చౌదరి కమిటీని 1970లో ఇండియన్ నేవీ, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేశారు. ఆగస్టు 1971లో భారతదేశం యొక్క విస్తారమైన తీరప్రాంతంలో గస్తీ నిర్వహించాల్సిన అవసరాన్ని కమిటీ గుర్తించింది. చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను గుర్తించేందుకు ఆఫ్‌షోర్ ఫిషింగ్ ఓడల రిజిస్ట్రీని ఏర్పాటు చేసింది. చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో నిమగ్నమైన నౌకలను అడ్డుకునేందుకు సమర్థమైన, సుసంపన్నమైన దళాన్ని ఏర్పాటు చేసింది. ఆ సేవలను అందించడానికి అవసరమైన పరికరాలు, మౌలిక సదుపాయాలు, సిబ్బంది సంఖ్య, స్వభావాన్ని కూడా కమిటీ పరిశీలించింది. 1975లో ఈ కమిటీ తన నివేదికలో మన సముద్ర ప్రాంతాల సాధారణ పర్యవేక్షణ పోలీసింగ్ కోసం కోస్ట్ గార్డ్ తరహా సంస్థను ఏర్పాటు చేయాలని గట్టిగా సిఫార్సు చేసింది. 1977లో భారత నావికా దళం నుండి బదిలీ చేయబడిన రెండు యుద్ధనౌకలు, ఐదు పెట్రోలింగ్ బోట్‌లతో కూడిన కోస్ట్‌గార్డ్‌ను ఏర్పాటు చేయడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. ఆ విధంగా 01 ఫిబ్రవరి 1977 న భారత తీర రక్షక దళం ఉనికిలోకి వచ్చింది. భారత జలాలు, ప్రత్యేక ఆర్థిక మండలిలో నిఘా కోసం కేవలం ఏడు నౌకల బలంతో ఇండియన్ కోస్ట్ గార్డ్‌ను 19 ఆగస్టు 1978న అప్పటి ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ అధికారికంగా ప్రారంభించారు. మొదటి ఇండియన్ కోస్ట్ గార్డ్ షిప్ ఐయన్సిజి కుతార్ 1978లో భారత నావికాదళం నుండి ఇండియన్ కోస్ట్ గార్డ్‌కు బదిలీ చేయబడింది. ప్రస్తుతం 158 నౌకలు, 78 విమానాలు 13,954 మంది సిబ్బంది ఉన్నారు.

**ఇండియన్ కోస్ట్ గార్డ్ డే యొక్క ప్రాముఖ్యత :**

ఇండియన్ కోస్ట్ గార్డ్ యొక్క నినాదం "మేము రక్షిస్తాము". మన దేశ సముద్ర సరిహద్దులను రక్షిస్తుంది. సముద్ర మార్గాలలో జరిగే అనుమానాస్పద లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలను నియంత్రిస్తుంది. సముద్రంలో మత్స్యకారులను కాపాడుతుంది. అవసరమైనప్పుడు వారికి సహాయం చేస్తుంది. సముద్ర జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు కూడా పనిచేస్తుంది. ఇండియన్ కోస్ట్ గార్డ్ సిబ్బంది కూడా శాస్త్రీయ సమాచారాన్ని సేకరిస్తారు.

ఆపదలో ఉన్న నావికులకు సహాయం చేస్తుంది. సముద్రం, వేట, అక్రమరవాణా, మాదక ద్రవ్యాలకు సంబంధించి సముద్ర చట్టాలను అమలు చేస్తుంది. సముద్ర పర్యావరణం, జీవావరణ శాస్త్రాన్ని సంరక్షించి అరుదైన జాతులను కాపాడుతుంది. శాస్త్రీయ డేటాను సేకరించి యుద్ధ సమయంలో నౌకాదళాన్ని బ్యాకప్ చేస్తుంది. స్మగ్లింగ్ వ్యతిరేక కార్యకలాపాలలో కస్టమ్స్ శాఖ, ఇతర అధికారులకు సహాయం చేస్తుంది. ఇండియన్ కోస్ట్ గార్డ్ ప్రస్తుతం 10 ఎయిర్ ఎన్‌క్లేవ్‌లతో 5 ఎయిర్ స్టేషన్‌లను కలిగి ఉంది. అలాగే దేశవ్యాప్తంగా మొత్తం 42 కోస్టల్ లైన్ స్టేషన్‌లను కలిగి ఉంది. భారతదేశ తీరప్రాంతం మొత్తం 7516.60 కిలోమీటర్ల పొడవైన తీరప్రాంత మార్గంలో ఉంది మరియు ఇది అన్నింటిలో అత్యంత రద్దీగా ఉండే మార్గాలలో ఒకటిగా మారింది.

ప్రారంభం నుండి నేటి వరకు సముద్రంలో సుమారు 11,561 మంది ప్రాణాలును కాపాడింది. సముద్రంలో స్మగ్లింగ్ నిరోధక మాదక ద్రవ్యాల నియంత్రణలో పాల్గొని 2023లో 478 కోట్లతో కలిపి 15343 కోట్ల రూపాయల విలువైన నిషిద్ధ వస్తువులను స్వాధీనం చేసుకుంది.

జనక మోహన రావు దుంగ
ఫోన్: 8247045230

# ఈ బడ్జెట్ వ్యవసాయరంగాన్ని బలోపేతం చేసేనా!



*దేశంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలంటే వ్యవసాయ రంగాన్ని ముందుగా బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భారతదేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం అత్యంత ముఖ్యమైన రంగాలలో ఒకటి, ఇది దేశం యొక్క స్థూల విలువ జోడింపు (జివిఏ)కి 17-18 శాతం తోడ్పడుతుంది , దాదాపు 50 శాతం శ్రామికశక్తికి ఉపాధిని కల్పిస్తోంది. భారతదేశం పాలు, పప్పులు మరియు జనపనారలో ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్పత్తిదారుగా ఉంది , బియ్యం, గోధుమలు, చెరకు, పత్తి , వేరుశెనగ ఉత్పత్తిలో రెండవ అతిపెద్ద ఉత్పత్తిదారు.*

అయితే ఇందులో 2024 25 బడ్జెట్లో వ్యవసాయం అనుబంధ రంగాలకు ప్రభుత్వం 1.52 లక్షల కోట్ల కేటాయించింది. 2025 -26 బడ్జెట్లో 1.75 లక్షల కోట్లకు కేటాయింపులు పెరగనున్నాయి. సబ్సిడీ సాగు రుణం ఒక రైతుకు రూపాయలు మూడు లక్షల పరిమితి ఉండగా దీన్ని ఐదు లక్షలకు పెంచే అవకాశాలు ఉన్నాయి దీనికి అదనంగా పంట బీమాను సైతం పెంచనుంది. నేషనల్ మిషన్ ఆఫ్ నేచురల్ ఫార్మింగ్ పథకం కింద కోటి మంది రైతులకు సహజసిద్ధ సాగులోకి తీసుకురానున్నట్లు కేంద్ర ప్రభుత్వం గత ఏడాది లక్ష్యాన్ని ప్రకటించింది. వచ్చే బడ్జెట్లో ఈ దిశగా మరిన్ని ప్రోత్సకాలు ఉంటాయని అంచనా ఉంది. ఇందులో ప్రధానంగా ఐదు లక్షలు ఎక్కువ రైతుకు రైతుతో కూడిన పంట రుణం. 2030 నాటికి వ్యవసాయ ఎగుమతులు లక్ష్యం 80మిలియన్ డాలర్లు. పదివేల తొమ్మిది వందల కోట్ల ఫుడ్ ప్రాసెసింగ్ రాయితీలు, రైతులకు భూసారం కార్డులు, రసాయనక ఎరువుల వినియోగాన్ని తగ్గించే చర్యలు చేపట్టనున్నట్లు చెప్పవచ్చు. దేశీయంగా దిగుబడిని పెంచడం ద్వారా ధరల పెరుగుదలను కట్టడి చేయడానికి కూడా ప్రాధాన్యం ఇస్తుంది. ఉత్పత్తుల ఎగుమతులను ప్రస్తుతం ఉన్న 50 బిలియన్ డాలర్ల నుంచి 2030 నాటికి 80 బిలియన్ డాలర్లకు పెంచుటకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుంది.

రైతుల ఆదాయాన్ని పెంచాలన్న లక్ష్యంతో ఉన్న నరేంద్ర మోదీ సర్కారు రానున్న బడ్జెట్లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించనుంది. గత బడ్జెట్తో పోల్చితే కేటాయింపులు ఏకంగా 15 శాతం మేర పెరగనున్నట్టు విశ్వసనీయ వర్గాలు అందించిన సమాధారం ఆధారంగా తెలుస్తోంది. ఎరువుల సబ్సిడీల్లో ప్రధానంగా పోషకాధారిత సబ్సిడీకి ప్రాధాన్యం ఇవ్వనుంది. మరిన్ని దిగు బడిని ఇచ్చే వంగడాల అభివృద్ధి. ప్రకృతి అనుకూల వ్యవసాయానికి మరింత మద్దతు అందించనుంది. కేవలం వ్యవసాయమే కాకుండా, అనుబంధ రంగాలైన పాడి పరిశ్రమ, ఫిషరీస్ (మత్స్య)కు సైతం ప్రోత్సాహాన్ని కల్పించనుంది. దేశం లో 45 శాతం ఉపాధికి వ్యవసాయం, అనుబంధ రంగాలే ఆధారంగా ఉండడం గమనార్హం. దేశ జీడీపీలో ఈ రంగం 15 శాతం వాటా సమకూరుస్తోంది. కనుక వ్యవ సాయం, అనుబంధ రంగాలకు ఆర్థిక మంత్రి బడ్జెట్లో మరింత ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు సమాచారం.

- సహజసిద్ధ సాగుకు మద్దతు 15 శాతం అధిక కేటాయింపులు5.1.75 5 కోట్లకు చేరే అవకాశం
- డైయిరీ, ఫిషరీసూ ప్రాధాన్యం 2024-25 రంగాలకు ప్రభుః యించింది. 202 కోట్లకు కేటాయి ఇందులో ఒక్క లక్షల కోట్లు దళసబ్సిడీ సాగు రూ.3 లక్షల దగా, దీన్ని లకు పెంచే ఆ ఉన్నాయి. దీని గా పంటల సైతం పెంచు నానో, ఆర్గానిక్ ఎరువులకు ప్రోత్సాహం

ఎరువుల సబ్సిడీలో పోషకాధారిత ఎరువులకు కేటాయింపులు పెరుగుతూ వస్తున్నాయి. నేలలోని పోషకాలను కాపాడడం, యూరి యా వినియోగాన్ని తగ్గించడం మధ్య సమతుల్యతను తీసుకువచ్చే ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఉంది. ఇందులో భాగంగా సాయిల్ హెల్త్ కార్డ్ (ఎస్ఎచ్సీ/భూసారం వివరాలు)ను రైతులకు అం దించనుంది. ప్రతి ప్రాంతంలోనూ నేల సారం ఎలా ఉంది. ఆ నేలకు తగ్గట్టు ఎలాంటి పోష కాలు అవసరం అన్న సమాచారం ఈ కార్డుల్లో ఉంటుంది. నానో, ఆర్గానిక్ ఎరువులకు ప్రోత్సాహం దిశగా మరిన్ని చర్యలు బడ్జెట్లో ఉండనున్నాయి. దీని ద్వారా పంటల దిగుబడిని పెంచడంతోపాటు, రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించొచ్చు. ఫలితంగా దిగుమతు పై ఆధారపడడం తగ్గుతుంది. ప్రభుత్వానికి సబ్సిడీ భారం కూడా తగ్గిపోతుంది.

**నేషనల్ పథకం సహజ:** కేంద్ర ప్రకటించింది మరిన్ని అంచనా 5 లక్షలు రాయితీతో కూడిన పంట రుణంనుబంధలకూ ప్రాధాన్యం

2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టిం పు చేయాలన్న లక్ష్య సాధనలో మోదీ సర్కారు సఫలీకృతం కాలేదు. నాబార్డ్ నివేదిక ప్రకా రం.. గ్రామీణ కుటుంబాల నెలవారీ సగటు 2016-17 2021-22 ఏటా 9.5% కాంపౌండెడ్ (సీఏజీఆర్) వృద్ధి చెందింది. అంటే మొత్తం మీద చూస్తే ఈ కాలంలో ఆదాయ వృద్ధి 57 శాతమే పెరిగి నట్టు తెలుస్తోంది. ఈ దృష్ట్యా వ్యవసా యేతర రంగాలపై ఫిషరీస్ డైరీస్ తదితర విభాగాలకు మొదటి ఇవ్వడం ద్వారా గ్రామీణ కుటుంబాల ఆదాయాన్ని పెంచే ప్రణాళికతో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తుంది. సరఫరా వ్యవస్థను కోల్డ్ స్టోరేజీ లాజిస్టిక్స్ తదితర పటిష్టం చేయడం వ్యవసాయ ఉత్పాదక మార్కెట్ బలోపేతంపై నా దృష్టి పెట్టనుంది.

**2.బడ్జెట్ అంటే కేవలం ఆదాయ వ్యయాల**

సమాహారం కాదు. దేశ ప్రగతికి, ప్రజల సమ స్యలకు దర్పణం పట్టే ఒక దిక్సూచి, బడ్జెట్ ప్రవేశపెడుతున్నప్పుడు రైతులు, వేతన జీవులు, సామాన్యులు, పేదలు, పెట్టుబడి దారులు, యువత, మహిళలు వంటి వివిధ వర్గాలు ప్రభావితం అవుతాయి. మోదీ సర్కార్ కేంద్రంలో మూడోసారి అధికారం లోకి వచ్చిన తర్వాత 48 లక్షల కోట్ల రూపాయలతో ఉపాధి కల్పనకు అగ్ర తాంబూలం ఇస్తూ... రైతులు, మహిళలు, పేదలు, యువత లక్ష్యంగా 9 అంశాలకు ప్రాధాన్య మిస

# మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

**● లోకల్ కంప్లయింట్ కమిటీ చైర్మన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రమోదిని**

**వనపర్తి బ్యూరో, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** పని చేసే చోట మహిళలకు వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని, లోకల్ కంప్లయింట్ కమిటీ చైర్మన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రమోదిని అన్నారు. వనపర్తి జిల్లా ఐ.డి.ఒ.సి. సమావేశ మందిరంలో శనివారం మధ్యాహ్నం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లోకల్ కంప్లయింట్ కమిటీ సమావేశం నిర్వహించారు. పురుషులతో సమానంగా మహిళలు పని చేసుకునే విధంగా మహిళా రక్షణ చట్టాలు, జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు ఇప్పటికే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసే మహిళలను లైంగిక వేధింపులకు గురి చేస్తే ఫిర్యాదు చేసేందుకు ఇంటర్నల్ కంప్లయింట్ కమిటీలు, ఆ పై జిల్లాస్థాయిలో లోకల్ కంప్లయింట్ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ ప్రమోదీని మాట్లాడుతూ పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని అన్నారు. కార్యాలయాలలో తదితర ప్రదేశాలలో మహిళలపై శారీరిక, మానసిక వేధింపులకు పాల్పడితే బాధ్యులపై చట్ట పరంగా తగిన శిక్షలు ఉంటాయని బాధితులు ఇంటర్నల్ కమిటీకి ఫిర్యాదు చేయాలని లేదా లోకల్ కమిటీకి ఫిర్యాదు చేయాలని సూచించారు. లోకల్ కంప్లయింట్ కమిటీ మొదటి సమావేశం శనివారం నిర్వహించగా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ రజనీ మహిళల రక్షణ చట్టాలు, లైంగిక వేధింపుల విధానాలు, చట్టం ద్వారా మహిళలకు రక్షణపై అవగాహన కల్పించారు. ఇంటర్నల్, లోకల్ కమిటీల్లో మహిళలకు అధిక ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. మహిళల కోసం ఉద్దేశించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ వికలాంగులకు , మహిళలకు, వరద బాధితులకు మూడు లక్షల లోపు ఆదాయం ఉన్న వారందరికీ ఉచిత న్యాయ సహాయం అందుతుందని అదేవిధంగా త్వరితగతిన ఉచిత న్యాయ సహాయం పొందుటకు టోల్ ఫ్రీ నెంబర్. 15100 కాల్ చేసి పొందవచ్చని తెలియజేశారు. ఆన్లైన్లో అప్లికేషన్ పెట్టి న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, కమిటీ సభ్యులు డి.ఆర్డీఓ ఉమాదేవి, జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి పరిమళ, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ చిన్నమ్మ థామస్, సిడిపిఓలు, లక్ష్మమ్మ, హజీరా, బాలేశ్వరి, సూపర్డెంట్ అరుంధతి, జిల్లా మహిళా సాధికారిక కేంద్రం నుండి డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్ , జనరల్ స్పెషలిస్టులు శ్రీవాణి, సలోమి స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధం కావాలి

**● జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** గ్రామపంచాయతీ ఎన్నికలకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లాకు చెందిన నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఎన్నికల విధుల నిర్వహణ బాధ్యతలను నోడల్ అధికారులకు అప్పగించారు. ఇప్పటికీ ఓటర్ జాబితా పోలింగ్ కేంద్రాలకు సిద్ధం చేయగా ఎన్నికల పర్యవేక్షకులకు సంబంధించి 12 మంది అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఒక్కో అంశంపై ఒక్కో అధికారిని నియమించి పర్యవేక్షించ బాధ్యతను అప్పగించారు. ఎన్నికల సంఘం ఎప్పుడు నోటిఫికేషన్ విడుదల చేసినా ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణలో డీఈవో గోవిందరాజు మాన్ పవర్ మేనేజ్మెంట్, డి ఆర్ డి ఓ మొగులప్ప బ్యాలెట్ బాక్స్ మేనేజ్మెంట్, డీటీవో మెగా గాంధీ రవాణా, పి ఆర్ డి ఈ జ్యోతి శిక్షణ, డీఏవో జాన్ సుధాకర్ సామగ్రి మేనేజ్మెంట్,జెడ్పీ సీఇఓ భాగ్య లక్ష్మి ఎంసీఎంసీ మేనేజ్మెంట్, ఎక్స్పెండిచర్ అకౌంట్స్, ఆంజనేయులు ఎక్స్పెండిచర్ మానిటరింగ్ మేనేజ్మెంట్, డి సి ఓ సుదర్శన్ పరిశీలకులు, అంజయ్య బ్యాలెట్ పేపర్ మేనేజ్మెంట్, ఎం ఏ రషీద్ మీడియా మేనేజ్మెంట్, యోగానంద్ హెల్ప్ లైన్ గ్రీవెన్స్, డిపిఓ కృష్ణ రిపోర్ట్స్ రిటన్స్ మేనేజ్మెంట్ వ్యవహరిస్తారని కలెక్టర్ వెల్లడించారు.

# 71 మంది బాలకార్మికులకు విముక్తి

**● వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి క్రైమ్, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ 11 విడుతలో వనపర్తి జిల్లా వ్యాప్తంగా 71 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో- ఎడ్యుకేషన్) వనపర్తి యందు సైబర్ సెక్యూరిటీ ,షీ- టీం అవేర్నెస్ అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. యువత భవితవ్యం కోసం ఏర్పాటు చేసిన ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోని విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సిఐ, క్రిష్ణ, షీటీం ఎస్సై, అంజద్. కళాశాల ప్రిన్సిపల్ రఘునందన్, లెక్చరర్స్ దాంసింగ్, వెంకట స్వామి, యాదగిరి గౌడ్, రామకృష్ణ మూర్తి, సునీత భాయ్, మల్లికార్జున్, రాఘవేంద్ర, రంజిత్, స్వప్న,నాగలక్ష్మి, వెంకటస్వామి, విద్యార్థిని విద్యార్థులు అధిక మొత్తంలో హాజరయ్యారు. ఎస్.డి.ఎంలా, కళాశాలలో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు అవగాహన కార్యక్రమంలో ఎస్పీ రావుల గిరిధర్ పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**● అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**చారకొండ, జనవరి 1 (జనంసాక్షి) :** రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మండలంలోని హార్టికల్చర్ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై మంజూరైన స్పింకర్లు, పైపుల యూనిట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో హార్టికల్చర్ శాఖ అధ్వర్యంలో 94 యూనిట్లను 75 శాతం సబ్సిడీపై అందించినట్లు తెలిపారు. రైతులకు ప్రభుత్వం మరిన్ని యూనిట్లను సబ్సిడిపై వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ శాఖ ద్వార పంపిణి చేపడుతాదని పేర్కొన్నారు. గత 10 సంవత్సరాలుగా రైతులకు ఇవాల్సిన సబ్సిడిని ఇవ్వలేదని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందించిన పథకాలు, సబ్సిడిలను మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు అందించి లబ్దిచేకురుస్తుందని అన్నారు. రైతులు ఫాంఆయిల్ తదితర తోటల పంపకం చేపట్టాలని, హార్టికల్చర్ ద్వార తోటలకు సబ్సిడి ఉందని తెలిపారు. రైతులు తోటల పెంపకానికి ముందుకు రావాలన్నారు. రాష్ట్రంలో రైతులకు ఇచ్చిన హామి రుణమాఫీ 80 శాతం పూర్తి అయిందని త్వరలో వంద శాతం పూర్తి అవుతుందన్నారు. ప్రతి రైతుకు రైతు భరోసా అందుతుంది అన్నారు. రైతులకు అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది అన్నారు. కార్యక్రమంలో హార్టికల్చర్ డివిజన్ అధికారి మహేశ్వరి, ఏఈఓ వంశీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి గుండె వెంకట్ గౌడ్, మండల అధ్యక్షులు జమ్మి కింది బాల్ రాం గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి మహేందర్, మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, యూత్ ప్రెసిడెంట్ గణేష్ గౌడ్, ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు గోరేటి శివ, సింగిల్ విండో డైరెక్టర్ జగన్, నాయకులు కేశమౌని శంకర్ గౌడ్, వెంకట్ రెడ్డి, జెసిబి వెంకటయ్య గౌడ్, సహదేవ్, కల్లు సురేందర్ రెడ్డి, సిద్ధార్థ రెడ్డి, రామావత్ తిరుమలేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదామును పరిశీలించిన కలెక్టర్

**నారాయణపేట జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ కు ఎదురుగా ఉన్న ఈవీఎం గోదాము ను శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. నెలవారీ పరిశీలనలో భాగంగా ఈవీఎం గోదాముకు వచ్చిన కలెక్టర్ గోదాం వద్ద భద్రతా చర్యలను గమనించి, పరిసరాలను చూసి గోదాం పటిష్ట బందోబస్తు మధ్య ఉందని, నలువైపులా సీసీ కెమెరాల నిఘాలోనే గోదాం ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్ నాయక్, కలెక్టరేట్ సీ సెక్షన్ అధికారిని అఖిల ప్రసన్న, నాయబ్ తహసిల్దార్ రాణి దేవి, బిజెపి నగర అధ్యక్షుడు పోషల్ వినోద్, బిఆర్ఎస్ నాయకులు సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎరుకలి వెంకటయ్య, టిడిపి నాయకులు రాఘవ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో రాణించాలి

**● మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేచిచూడకుండా యువత తమకు నచ్చిన స్వయం ఉపాధిని చేపట్టి రాణించాలని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు. పట్టణ బీఆర్ఎస్ నాయకుడు నందిమల్ల సుబ్బు ట్రావెల్ ఏజెన్సీ నిర్వహణ కోసం కొత్తగా తెచ్చిన కారును శనివారం మాజీ మంత్రి స్వయంగా నడిపి యువకులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకొని పదిమందికి పని కలిపించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సుబ్బు ప్రారంభించిన ట్రావెల్ ఏజెన్సీ దిగ్విజయంగా నడవాలని అన్నారు. కార్యక్రమములో బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్,ప్రేమ్ నాథ్ రెడ్డి,చిట్యాల రాము, బాబు నాయక్, పాషా, రామస్వామి,లక్ష్మణ్,తోట శ్రీను తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**● రాష్ట్ర టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి**
**● సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత**

**నంగునూర్, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** నంగునూర్ మండలం గట్లమాల్యాల గ్రామానికి చెందిన కర్ణకంటి గోవింద చారికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేయడం జరిగింది ఈ చెక్కును టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి చేతులమీదుగా అందించారులి కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎనగందుల యాదగిరి, కాంగ్రెస్ మండల్ ప్రెసిడెంట్ తప్పటి శంకర్, మండల్ వైస్ ప్రెసిడెంట్ శివప్రసాద్ గౌడ్, గాండ్ల రమేష్, నంగునూర్ టౌన్ ప్రెసిడెంట్ నాగరాజు, బీసీ సెల్ మండల్ ప్రెసిడెంట్ జంగిటి శ్రీనివాస్, మాజీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాగు శ్రీకాంత్ యాదవ్, నంగునూర్,గ్రామ మాజీ సర్పంచ్ రమేష్, మల్లేష్ గౌడ్, తిప్పని రాజేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాంబయ్య, చింటూ చింతల నవీన్ కుమార్,చంద్ పాషా, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'తైక్వాండో'లో సిల్వర్ మెడల్ సాధించిన 'గంగేరి'

**సంగారెడ్డి, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్ 'తైక్వాండో'లో సంగారెడ్డి జిల్లా, ఐ.టీ.కోర్ టీం నుండి గంగేరి సంతోష్ కుమార్ సిల్వర్ మెడల్ సాధించారు. కరీంనగర్ లో నిర్వహించిన రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో సంగారెడ్డి జిల్లా ఐటి కోర్ టీం గంగేరి సంతోష్ కుమార్ తైక్వాండలో సిల్వర్ మెడల్ సాధించి ప్రతిభ చాటరు. జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు కరీంనగర్ లో నిర్వహించిన రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో సిల్వర్ మెడల్ సాధించి అధికారులచే ప్రశంసా పత్రం, సిల్వర్ మెడల్ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్, మాణిక్ రెడ్డి, రాజలింగం పాల్గొన్నారు.

# జనవరిలో 119 శాతం ఉత్పత్తి

**● జనవరి నెలలో 13 లక్షల 99 వేల 875 టన్నుల బొగ్గు ఉత్పత్తి**
**● వార్షిక లక్ష్యాన్ని చేరుకునేలా ఉద్యోగులు పని చేయాలి**
**● ఫిబ్రవరి,మార్చి నెలల్లో ఇదే స్ఫూర్తి తో పనిచేస్తే లక్ష్యాన్ని చేరుకోవచ్చు**
**● ఇన్చార్జి జనరల్ మేనేజర్ లక్ష్మీ పతి గౌడ్**

**మణుగూరు, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** వర్షాకాల ప్రభావంతో గత కొన్ని నెలలుగా బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలిగిందని ఇన్చార్జి జనరల్ మేనేజర్ లక్ష్మీ పతి గౌడ్ అన్నారు. శనివారం జిఎం కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఈ ఏడాది అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడంలో కొంత వెనుకబడే అవకాశం ఉండేది కానీ జనవరి నెలలో బొగ్గు ఉత్పత్తి చూసి ఇంకా రెండు నెలలు ఇదే స్ఫూర్తి తో పని చేస్తే లక్ష్యాన్ని చేరుకొనే అవకాశం ఉందని అన్నారు. జనవరి నెలలో మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 13 లక్షల 99 వేల 875 టన్నులకు గాను 11 లక్షల 78 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి అనగా 119 శాతం ఉత్పత్తి సాధించి రెండో స్థానంలో ఉంది. ఏప్రిల్ నుండి జనవరి వరకు ప్రోగ్రెస్సివ్ బొగ్గు ఉత్పత్తి 104 లక్షల 75 వేల 500 టన్నుల లక్ష్యానికి గాను 99 లక్షల 75 వేల 552 టన్నులు ఉత్పత్తి అనగా 95 శాతం సాధించడం జరిగింది. జనవరి నెలలో 12 లక్షల 10 వేల 347 టన్నుల బొగ్గు రవాణా అలాగే ఏప్రిల్ నుండి జనవరి వరకు ప్రోగ్రెస్సివ్‌గా 94 లక్షల 40 వేల 94 టన్నులు రవాణా చేయడం జరిగిందన్నారు. జనవరి నెలలో ఓవర్ బర్డెన్ డిపార్ట్ మెంటల్ గా 15.50 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 104 శాతం తో 16 లక్షల 10 వేల క్యూబిక్ మీటర్లు తీయటం జరిగింది. అలాగే ఏప్రిల్, నుండి జనవరి వరకు ప్రోగ్రెస్సివ్‌గా 140.50 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 114 లక్షల 14 వేల క్యూబిక్ మీటర్లు అనగా 81 శాతం ఓబి వెలికి తీయడం జరిగిందని తెలిపారు. పదవి విరమణ, మెడికల్ ఉద్యోగులకు, పెన్షన్, గ్రాడ్యుయిటి, నూతన చేరికలు, మెరిట్ స్కాలర్షిప్ తదితర అంశాలకు సంబంధించిన చెల్లింపులు చేయడం జరిగిందన్నారు. బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటూ వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకునేలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జియం డి. శ్యాంసుందర్, ఎం ఎన్ జి ఓసీ ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస చారి, ఏజీఎం సివిల్ డి వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ ఎస్ రమేష్, డీజీఎం (ఐఈ) కె వెంకటరావు , డిజిఎం (ఎఫ్అండ్ఏ) ఎం. అనురాధ, మెడికల్ సూపరింటెండెంట్ శేషగిరిరావు ఏరియా సెక్యూరిటి అధికారి కె శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఫిల్లింగ్ టైమ్ తగ్గితే మెరుగైన సేవలు

**● అయ్యప్ప సొసైటీ ఫిల్లింగ్ స్టేషన్‌ను సందర్శించిన ఎండీ**

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలోని ఫిల్లింగ్ స్టేషన్‌ను ఎండీ అశోక్ రెడ్డి సందర్శించారు. గత కొన్ని రోజులుగా ట్యాంకర్ బుకింగ్స్ పెరగడంతో, ట్యాంకర్ బుకింగ్స్, డెలివరీ మీద దృష్టి సారించింది. ఇందులో భాగంగానే ఎండీ ఈ ఫిల్లింగ్ స్టేషన్ కు వచ్చారు. మొదటగా ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ట్యాంకర్ ఫిల్లింగ్, టోకెన్ జనరేషన్ వివరాలు తనిఖీ చేశారు. ఇక్కడ ప్రస్తుతం ఉన్న 3 ఫిల్లింగ్ స్టేషన్లతో మరో 3 ఫిల్లింగ్ పాయింట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. డిమాండ్ ను బట్టి ట్యాంకర్ల సంఖ్యను సైతం పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. గతేడాది లాగే భూగర్భ జలాలు అడుగంటడంతో ట్యాంకర్ పెరిగే అవకాశం ఉందని, దానికి అనుగుణంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఒక ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ లోపలికి వచ్చి.. నీటిని నింపుకొని బయటికి వెళ్లేందుకు దాదాపు 8-10 నిమిషాలు పడుతుందని అంచనా వేసినట్లు చెప్పారు. ఈ సమయాన్ని 5 నిమిషాలకు తగ్గిస్తే ఒకరోజులో రెట్టింపు ట్రిప్పులను డెలివరీ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సమయాన్నే తగ్గించుకోవడానికి అన్ని ఫిల్లింగ్ స్టేషన్ల పరిసరాల్లో పలు మార్పులు చేర్పులు చేయాలని సూచించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
02 ఫిబ్రవరి 2025

# తరగతి గదుల్లో సెల్‌ఫోన్ల మోత

- చదువులు సాగటం లేదు
- విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన

**చంద్రుగొండ, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** పది పరీక్షలు ఇక కొద్ది రోజులే అయినా చదువులు సాగటం లేదని తరగతి గదుల్లో సెల్ఫోన్లో మోత మోగుతున్నాయని విద్యార్థులని పట్టించుకునే నాధుడే లేదని ఇలాగైతే ఫలితాలు ఎలా ఉంటాయోనని విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన మొదలైంది. అటు జిల్లా, మండల విద్యాశాఖ పలుమార్లు హెచ్చరించిన కొంతమంది ఉపాధ్యాయుల్లో మాత్రం ఎటువంటి మార్పులు కనపడటం లేదు. మాకేంటి అన్నట్లుగా వారి తీరు సర్వత్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. వాస్తవంగా ఉపాధ్యాయులు తరగతి గదుల్లోకి వెళ్ళకముందే వారి వారి మొబైల్ ఫోన్ను పాఠశాల హెచ్ఎం వద్ద డిపాజిట్ చేయాల్సి ఉండగా ఆ దిశగా ఆచరణ నోచుకోవటం లేదని మరికొన్ని చోట్ల తెలివిగా కొంతమంది ఉపాధ్యాయులు వ్యవహరిస్తూ తమ వద్ద రెండు చరవాణీలు ఉంచుకొని ఒకటి తమ వద్దే ఉంచుకొని వ్యాపార లావాదేవీలు, రియల్ ఎస్టేట్ లాంటి వాటిని కొనసాగిస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి కొంతమంది ఉపాధ్యాయులు అయితే ఫైనల్ పరీక్షల్లో ఎట్లాగూ మాస్ కాపీ ఉంటుంది కాబట్టి ఉత్తీర్ణత శాతం తగ్గదని ధైర్యంగా ఉంటున్నారేమోనని అనిపిస్తుంది

.గతంలో కొంతమంది ఉపాధ్యాయులు పాఠశాలలో ఉత్తీర్ణత శాతం తగ్గకుండా ఉండేందుకు బిట్ పేపర్ ఆన్సర్స్ చెప్పిన సందర్భాలు కోకొల్లలు. ఒక్కొక్కసారి తల్లిదండ్రులే ఆశ్చర్యపోయే విధంగా తమ పిల్లలు ఎలా పాసయ్యారని ఆశ్చర్యపోయిన సందర్భాలు ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన కొనసాగించాలని దానికి అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం, ఉచిత పుస్తకాలు, నోట్ బుక్స్ ,రెండు జతల దుస్తులు అందిస్తూ వారి ఉన్నత చదువులకు ఎంతగానో ప్రభుత్వం ఖర్చు చేస్తున్నాయి. కొంతమంది ఉపాధ్యాయులు అలసత్వానికి కారణం పర్యవేక్షణ లేకపోవడమేనని తరచుగా పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీలు చేయకపోవడం అని పలువురు చర్చించుకుంటున్నారు. డ్రెస్ కోడు, చరవాణీల వాడకం లేకుండా చూడటం అటువంటి వారు ఉంటే వారిపై శాఖపరమైన చర్యలు చేపడితేనే విద్యా వ్యవస్థ గాడిన పడుతుందని మేధావులు అభిప్రాయపడుతున్నారు.

### సిగరెట్ మత్తు పానీయాలకు అలవాటు పడుతున్న విద్యార్థులు

ఇది చెప్పటానికి కొంత బాధగా ఉన్న వాస్తవ పరిస్థితులు మాత్రం విద్యార్థులు వాటికి బానిసలుగా మారి తరగతి గదుల్లో చదువులపై ఆసక్తి చూపకుండా తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఉపాధ్యాయులు విద్యా బోధనతోపాటు వారికి భవిష్యత్తుపై ఆశలు కల్పించే విధంగా తగు సూచనలు సలహాలు జీవితంపై ఆశలు కల్పించాల్సి ఉండగా ఆ దిశగా తరగతి గదుల్లో జరగటం లేదనేది పలువురి అభిప్రాయం.

### చరవాణీలు వాడితే శాఖా పరమైన చర్యలు: ఎంఈఓ సత్యనారాయణ

తరగతి గదుల్లో చరవానిలు ఉపయోగించే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ ఎం సత్యనారాయణ హెచ్చరించారు. తాము ప్రధాన ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశామని తమ దృష్టికి వస్తే చర్యలు తప్పమన్నారు.

# కేంద్ర బడ్జెట్ పేదలకు వ్యతిరేకం

**హయత్‌నగర్, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** ఎల్బీనగర్ రింగ్ రోడ్డు వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన, దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రంగా రెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 – 26 బడ్జెట్ ఇది పేదలకు, మధ్య తరగతికి వ్యతిరేకమైన బడ్జెట్, కార్పోరేట్ శక్తులకు లాభాలు చేకూర్చే విధంగా ఉన్నదని వారు అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచుకునే విధంగా లాభాలు చేకూర్చే విధంగా ఉన్నది, తప్ప ఓట్లు వేసినా కోట్లాది మంది భారతీయులకు ఉపయోగపడే విధంగా బడ్జెట్ లేదని అన్నారు. బడ్జెట్లో ముఖ్యంగా తెలంగాణ ప్రజలని విస్మరించింది అన్నారు. పేదల దగ్గర అత్యధికంగా వసూలు చేసిన జిఎస్టి బిల్లులు దోచి కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని అన్నారు. నిరుద్యోగుల సమస్య పరిష్కరించే విధంగా, ధరలు నియంత్రించే విధంగా ఈ బడ్జెట్ లేదన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులు పెద్దగా పెంచలేదన్నారు. రైతులకు ఉపయోగపడే కనీస మద్దతు ఊసే లేదన్నారు. దళితులు, గిరిజనులు, ఆదివాసులు రక్షణ లేని బడ్జెట్‌గా ఉన్నది. సంపద సృష్టికి మూలమైన సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు రక్షణ లేని బడ్జెట్. బడ్జెట్లో 15 లక్షల 68 వేల 936 కోట్ల లోటుతో ఉన్నదని ఈ లోటు ను పూ ర్చేడానికి పేద ప్రజల పైన భారాలు మోపి, పెద్దలకు దోచిపెట్టడానికి పూనుకున్నారని అన్నారు. గత బడ్జెట్ కంటే 3 లక్షల కోట్లు అదనంగా

కేటాయించని, కేటాయించామని గొప్పలు చెబుతుంది. కానీ లోటు బడ్జెట్ పరిస్థితి మీద ఏమి పెదవి విప్పడం లేదు అన్నారు. విద్య, వైద్యానికి ఆశాజనకంగా నిధులు కేటాయించలేదని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను సవరించి ప్రజా ఉపయోగకరంగా ఉండే విధంగా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చంద్రమోహన్, జగదీష్, జగన్, ఈ నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డి, సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, ఐద్వా నాయకురాలు సంధ్య, కమ్మర్, జి రవీందర్, మంతెన యాదయ్య, బి దుర్గారావు, ఎం వీరయ్య, శ్రీనివాస్, చైతన్య, డి రాధ, కాశయ్య, మూర్తి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీస్‌కు పేరు ప్రతిష్టలు తేవాలి

- జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి

**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** జాతీయ స్థాయి పోటీలో మంచి ప్రతిభ కనబరిచి తెలంగాణ పోలీస్ డిపార్ట్మెంట్ కు మంచి పేరు తేవాలని జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం క్రీడాకారులకు ఆయన ఘన స్వాగతం పలికారు. జిల్లా ఎస్పి కార్యాలయంలో పథకాలు సాదించిన క్రీడాకారులకు ఘనంగా సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన మూడవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడల్లో మెదక్ జిల్లా పోలీసులు రికార్డు సృష్టించారు. ఈ క్రీడలో మెదక్ జిల్లా పోలీసులు ఏకంగా 8 పతకాలను సాధించారు. ఇందులో 1 బంగారు పతకంతో పాటు 2 రజితలు , 5 కాంస్య పతకాలను గెలుచుకున్నారు. కానిస్టేబుల్ రాజాశేకర్ టేబల్ టెన్నిస్ డబుల్స్ లో బంగారు పథకం మరియు సింగిల్స్ లో కాంస్య పథకాన్ని కైవసం చేసుకున్నారు. మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్ బ్యాట్మెంటన్ విభాగంలో ఒక రజిత పథకం మరియు ఒక కాంస్య పథకం గెలుపొందారు, కానిస్టేబుల్ రమేష్ లాంగ్ టెన్నిస్ డబుల్స్ విబాగంలో రజిత పతకం మరియు సింగిల్స్ విబాగంలో

కాంస్య పథకం గెలుపొందారు అదేవిధంగా రెజ్లింగ్ 70 కేజిల విభాగం లో కాంస్య పథకాన్ని సాధించారు, కానిస్టేబుల్ సంగ్రామ్ రెజ్లింగ్ 72 కేజిల విభాగంలో కాంస్య పథకాన్ని గెలుపొందారు. ఈదేవిదంగా జాతీయ స్థాయి పోటీలో కూడా మంచి ప్రతిభను కనభరిచి తెలంగాణ పోలీస్ డిపార్ట్మెంట్ పేరును మార్మోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆధానపు ఎస్పి మహేందర్, జిల్లా సాయుద దళ డిఎస్పి రంగనాయక్, ఎస్బీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఆర్ఐ శైలేందర్, ఆర్ఎస్ఐ నరేష్ క్రీడాకారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# చెరువుగట్టు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

- భక్తులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలి
- నేటి నుండి పిబ్రవరి 9వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు
- ఫిబ్రవరి 2 నుండి 9 వరకు బ్రహ్మోత్సవాలు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** జడల పార్వతి రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ అధికారులనీ అదేశించారు.ఆదివారం నుండి ప్రారంభం కానున్న చెరువుగట్టు పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాట్లను శనివారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్,సంబంధిత అధికారులతో కలిసి సందర్శించి మాట్లాడారు. ఇదివరకే చెరువుగట్టు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ గతంలో జారీచేసిన ఆదేశాల ప్రకారం విధులు నిర్వహించాలని,భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని సూచించారు.ముఖ్యంగా బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్యమైన రోజుల్లో రద్దీని దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. క్యూలైన్లు, టికెట్ కౌంటర్లు, తాగునీరు, వేచి ఉండేందుకు టెంట్లు, అన్ని ఏర్పాట్లు మరోసారి సమీక్షించుకొని ఎవరికి ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉత్సవాలను నిర్వహించాలని చెప్పారు. అంతకుముందు కలెక్టర్ ఎస్పీ స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా ఎక్స్ అఫిషియో నెంబర్ ఆలయ ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ ఆశీర్వచనాలు అందజేశారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్,డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి,ఎమ్మార్వో వెంకటేశ్వర్ రావు, దేవస్థానం ఈవో నవీన్,నార్కెట్పల్లి సీఐ కె.నాగరాజు,ఎస్సై కాంతి కుమార్, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు నిరంతర సాధన చేయాలి

- ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డా. ఇంద్రజీత్ సుమీత్

**చేర్యాల, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** విద్యార్థులు నిరంతర సాధన చేయాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డా. ఇంద్రజీత్ సుమీత్ సూచించారు. రామకృష్ణ సేవాసమితి సిద్దిపేట వారి ఆధ్వర్యంలో శనివారం కడవేర్గు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డా. ఇంద్రజీత్ సుమీత్ ఈ సందర్భంగా విద్యార్థులకు శారీరక మానసిక ఆరోగ్యంపై అనేక విషయాలు తెలియజేశారు. విద్యార్థులు శారీరక, మానసిక,ఆధ్యాత్మిక ఆరోగ్యం కలిగి ఉండాలని, ధృడమైన శరీరంలో ధృడమైన మనసు కలిగి ఉండాలని అన్నారు. ఏకాగ్రత కలిగి ఉంటే ఏదైనా సాధించవచ్చని, ప్రతిరోజూ ధ్యానం చేయడం వల్ల ఏకాగ్రత పెరుగుతుందని సూచించారు. నిరంతర సాధన చేస్తూ ఉండాలని అన్నారు. భయం లేకుండా పరీక్షలు వ్రాయడానికి కొన్ని ఉపయోగకర చిట్కాలు తెలియపరచారు.

ప్రధానోపాధ్యాయులు పి.ఎన్.చంద్రశేఖర్ రావు, ఉపాధ్యాయులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. రామకృష్ణ సేవాసమితి కార్యదర్శి ఎం. రాజేశ్ తాము విద్యార్థుల కొరకు ఇలాంటి ప్రేరణాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, దానిని సద్వినియోగ పరచుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు రమేశ్, కృష్ణమూర్తి, రామకృష్ణ, లింగయ్య, కాంతికృష్ణ,మమత, అరుణ, సాజిదా,ప్రీతి, సిఆర్ పి రవీందర్, దినేశ్, శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు చేపట్టేందుకు ప్రతిపాదనలు

**నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** వరంగల్ – ఖమ్మం – నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకై ఆర్జాలబావి వద్ద ఉన్న వేర్ హౌసింగ్ గోదాము లో ఓట్ల లెక్కింపు చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపించేందుకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, వ్యవసాయ అధికారి శ్రవణ్ తదితరులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలోని సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నికల బ్యాలెట్ పేపర్‌ను పరిశీలించారు. శనివారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్,సర్వే ల్యాండ్ రికార్డ్స్, ఇతర సంబంధించిన అధికారులతో కలిసి అర్జల భావి వద్ద ఉన్న వేర్ హౌసింగ్ గోదామును పరిశీలించారు.కాగా ఎన్నికల సంఘం వరంగల్– ఖమ్మం–నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఈనెల 28 న ఈ ఎన్నికల పోలింగ్ జరగనుండగా,మార్చి 3 న ఓట్ల లెక్కింపు జరగనుంది.ఇందులో భాగంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపటెందుకుగాను ఆర్జాల బావి వద్ద ఉన్న వేర్ హౌసింగ్ గోదామును ప్రతిపాదించేందుకు ఆమె పరిశీలించి ప్రతిపాదనలు సమర్పించాలని చెప్పారు.ఈ సందర్భంగా గోదాంలో ఓట్ల లెక్కింపుకు అవసరమైన ఏర్పాట్లు,అందుబాటులో ఉన్న స్థలం,తదితరాలన్నింటిని జిల్లా ఎస్పీ అధికారులతో భేరీజు వేసుకున్న

అనంతరం ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ డి శ్రీనివాస్,ఆర్డిఓ వై అశోక్ రెడ్డి,నల్గొండ తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## సోమవారం ప్రజావాణి రద్దు

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంను రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని తెలిపారు.జిల్లాలోని ప్రజలందరు ఈ విషయాన్ని గమనించి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు సమర్పించే నిమిత్తం సూర్యాపేట జిల్లా కేంద్రానికి రావద్దని విజ్ఞప్తి చేశారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయిన తర్వాత యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## నేటి నుండి ఏనుభాముల గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధం

- మహిళలు, యువకుల ర్యాలీ
- గ్రామంలో మద్యం అమ్మితే 50వేలు జరిమానా..
- ఏకగ్రీవ తీర్మానం..

**ఆత్మకూర్ ఎస్, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** మండల పరిధిలోని ఏను బాములగ్రామం లో నేటి నుండి సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు కు ఏకగ్రీవ తీర్మానం చేసుకున్నారు. మహిళా సంఘాలు, యువజన సంఘాలు అఖిల పక్షాల ఆద్వర్యం లో గ్రామం లో ర్యాలీ నిర్వహించి సమావేశం ఏర్పాటు చేశారు.బెల్ట్ షాపులు పూర్తిగా బంద్ చేయాలని ఒకవేళ ఎవరైనా మద్యం విక్రయిస్తే 50 వేల రూపాయలు జరిమానా విధించి ఆ సొమ్మును గ్రామ పంచయతీ కి అప్పగించి గ్రామ అభివృద్ధి పనుల కు ఖర్చు చేయాలని తీర్మానం చేశారు. జనవరి 9న గ్రామంలో అఖిల పక్షాల ఆద్వర్యం లో సమావేశం ఏర్పాటు చేసి మద్య నిషేధం అమలు పై తీర్మాణించినట్లు ఉద్యమ నాయకుడు తగుళ్ళ జనార్దన్ తెలిపారు. బెల్ట్ షాపుల వారి కోరిక మేరకు ఈ నెల 31 వరకు గడువు ఇచ్చినట్లు తెలిపారు. ఫిబ్రవరి 1నుండి గ్రామంలో బెల్ట్ షాపులు బంద్ చేయడమే కాక గ్రామం లో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తున్నట్లు తెలిపారు. మద్య నిషేధం కు మండల జేఏసీ సంఘీభావం ఇవ్వడం పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లోఈ కార్యక్రమంలో తగుళ్ళ జనార్ధన్ యాదవ్, కలకోట్ల సీతారాములు ,పసునూరి అంజి, కోడిమల నాగరాజు, సైదులు, పారేల్లి నవీన్, నరేష్, రాజు ,కృష్ణ గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి
- ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 1 (జనంసాక్షి)**
శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం ఆయన హైదరాబాద్ నుండి టీచర్స్,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. వరంగల్–ఖమ్మం–నల్గొండ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని,ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు, 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యలపై రిపోర్ట్ అందించాలని సిఈఓ అన్నారు. వరంగల్–ఖమ్మం–నల్గొండ,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక నియోజకవర్గ పరిధిలో రాజకీయ పార్టీలకు సంబంధించి హెూర్డింగులు,గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు

చేయాలని అన్నారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని, ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూటిని, ఫిబ్రవరి 13లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్, జరుగుతుందని, మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా,సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని,ఉమ్మడి ఖమ్మం –వరంగల్ –నల్గొండ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. వరంగల్– ఖమ్మం–నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎమ్మెల్సీ ఎన్నికల విషయమై ఇది వరకే రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగిందని,ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను వివిధ నోడల్ కమిటీల ఏర్పాటు,బ్యాలట్ బాక్సులు,పి ఓ, ఏపీవో,సిబ్బందికి శిక్షణ, ఓటర్ జాబితా తదితర అన్ని అంశాలపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషన్ సుదర్శన్ రెడ్డికి వివరించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్–ఖమ్మం–నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, సోమవారం నుండి స్వీకరించనున్న నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, అన్ని నోడల్ బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సిబ్బందికి శిక్షణ తదితర అంశాలపై ఆమె సూచనలు ఇచ్చారు.

# ప్రాణహిత (తుమ్మిడి హెట్టి), కుప్టి ప్రాజెక్టులను నిర్మించాలి

**నెహ్రూ (1962లో) శంకుస్థాపన చేసిన శ్రీరామ్ సాగర్ ఉత్తర(రెండో దశ) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు అన్ని పూర్తి చేయాలి రాజకీయ, వామపక్ష ప్రజాస్వామిక సంఘాల ఐక్యవేదిక నేడు మంచిర్యాలలో జిల్లా సదస్సు**

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)

ప్రాణహిత కుప్టీ ప్రాజెక్ట్ ను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు నిర్మించాలని, నైనాల గోవర్ధన్ (తెలంగాణ జలసాధన సమితి కన్వీనర్), రామడుగు లక్ష్మణ్ (సిపిఐ పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి), ప్రకాష్ (సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు), లాల్ కుమార్ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి) , దేవరాజ్ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి. అందె మంగ (పిఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), కలిందర్ కాన్(సిపిఐ పార్టీ జిల్లా నాయకులు), జైపాల్ సింగ్ (తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ ), గోపీనాథ్ సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ (చంద్రన్న)జిల్లా కార్యదర్శి), గోకర్ల శంకర్ (సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు) శ్రీనివాస్ ఐఎఫ్టీయు జిల్లా అధ్యక్షులు), మల్లన్న అరుణోదయ రాష్ట్ర కోశాధికారి),రంజిత్ (సిఐటియు జిల్లా కార్యదర్శి), శ్రీకాంత్ (పిడిఎస్యు జిల్లా కార్యదర్శి), అరుణ(పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి) రెడ్ స్టార్ జిల్లా నాయకులు దుర్గం శంకర్, ప్రకాష్ తదితరులు డిమాండ్ చేసారు. శనివారం మంచిర్యాల లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.

**అన్ని దిక్కుల నీరున్నా.. ఏ దిక్కులేని రైతులు**

ఉమ్మడి ఆదిలాబాద్ కు దక్షిణాన గోదావరి 290 కి. మీ. ఉత్తరాన పెనుగంగ 160 కి. మీ. వార్ధా నది ఉత్తరాన 70 కి.మీ. వార్ధా నది ఎఫ్ఎఫ్ ఈశాన్యం నుంచి వచ్చే.వైన్ గంగా నదులు సంయుక్తంగా కలిసి. వై ఆకారంలో ప్రాణహిత నది గా మారి 113 కి.మీ. ప్రవహిస్తుంది. ఈ నదులన్నింటి గుండా ప్రతి ఏటా 2500 టీఎంసీలకు పైగా నీరు ఈ ఉమ్మడి జిల్లా నుండి సముద్రంలో కలుస్తుంది. " అయినా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అభాగ్యుల బీడు భూములకు సాగు నీరు రాదు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సాగుకు యోగ్యమైన భూమి 23 లక్షల ఎకరాలు ఉంది. ఇందులో నికరంగా సాగునీరు అందే భూమి మూడున్నర లక్షల ఎకరాలు కూడా లేదు. అంటే మిగతా 19 లక్షల ఎకరాలకుపైగా ఆయకట్టు అంతా వర్షాధారంపైనే ఆధారపడి పండుతుంది.

**ప్రాణహిత ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలి**

కాలేశ్వరం (మేడిగడ్డ)ప్రాజెక్టును పునరుద్ధరించడం అసాధ్యం. మేడిగడ్డ వలనే సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు ఎప్పుడైనా భూమిలో కృంగిపోవచ్చు. నాడు భూమిలో కృంగిపోయిన మేడిగడ్డ బ్యారేజ్ ను రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలు నిశితంగా పరిశీలించిన మీదటనే, కెసిఆర్ భారీ అవినీతిపై విచారణ కమిషన్ వేసి సొమ్ము రికవరీ చేసి శిక్షిస్తామని ప్రకటించారు. ప్రత్యామ్నాయంగా ప్రాణహిత తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును నిర్మించి తెలంగాణ అంతటికి సాగునీరు ఇస్తామని, గత అసెంబ్లీ ఎన్నికల ప్రణాళికలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఏడాది దాటినా ,ప్రాజెక్టును ప్రస్తావించడం లేదు, నిధులు కేటాయించడం లేదు. వచ్చే వేసవి దాటితే వర్షాకాలం ముంచుకొస్తుంది. నిర్మించడానికి సమయ మూ లేదు. భారీ నీటి ప్రవాహమూ, కాలమూ సహకరించదు. కావున యుద్ధ ప్రాతిపదికన నిధులు కేటాయించి నిర్మాణం ప్రారంభించవలసిందిగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కుప్టితో కుంటాల జలపాతం సంవత్సరం అంతా నీరు ఎత్తిపోస్తూ, తెలంగాణలో నే అతి పెద్ద పర్యాటక కేంద్రంగా భారీ ఆదాయంతో కళకళలాడుతుంది. నేరేడిగొండ, ఇచ్చోడ ప్రాంతపు బీడు భూములకు ఎత్తిపోతలతో సాగునీరు ఇవ్వవచ్చు అని రాజకీయ, వామపక్ష ప్రజా సంఘాల ఐక్యవేదిక నేతలు అన్నారు.

# నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

వరంగల్ ఎంజీఎం, ఫిబ్రవరి 1(జనంసాక్షి):

**కుడా వైస్ ఛైర్మెన్, బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే మ్యూజికల్ గార్డెన్ లో కొనసాగుతున్న పనుల పరిశీలించిన**

నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కుడా వైస్ ఛైర్మెన్, బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు.కుడా ఆధ్వర్యం లో కాకతీయ మ్యూజికల్ గార్డెన్ లో కొనసాగు తున్న పలు అభివృద్ధి పనులను వైస్ ఛైర్మెన్ శనివారం క్షేత్ర స్థాయి లో పరిశీలించి పురోగతిని అధికారులను అడిగి తెలుసు కున్నారు .ఈ సందర్భం గా వైస్ ఛైర్మెన్ మాట్లాడుతూ గార్డెన్ లోని పిల్లల పార్క్ లో గతం లో ఏర్పాటు చేసిన పరికరాలు ఆట వస్తువులు దెబ్బతింటే వెంటనే వాటికి మరమత్తులు చేసి వినియోగం లోకి తేవాలని, క్యాంటీన్, ముందు భాగం లో గ్రీనరీ ఏర్పాటు చేయాలని, గార్డెన్ ప్రాంతం నుండి నాలా వెళుతున్నందున చెత్త చెదారం రాకుండా ఉండడానికి గార్డెన్ ముందు వైపు జాలీ ఏర్పాటు చేయాలని, నిర్మాణ సంబంధ అన్ని పనులు మార్చి చివరి లోగా పూర్తి చేయాలని అన్నారు.భద్రకాళి బండ్ యందు పూడికతీత (డిసిల్టింగ్) ప్రాంతాన్ని వైస్ ఛైర్మెన్ పరిశీలించారు. ఈ కార్యక్రమం లో కుడా సిపిఓ అజిత్ రెడ్డి ఈ ఈ భీమ్ రావు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో తాగునీటి సమస్య తీర్చండి

తూప్రాన్ ఫిబ్రవరి 1( జనం సాక్షి):

తూప్రాన్ మున్సిపల్ పట్టణ పరిధిలోని డబుల్ బెడ్ రూంల వద్ద రోజు రోజుకి నీటి కొరత ఏర్పడడంతో ప్రజలు ఆందోళనకి దిగారు. వారానికి రెండు రోజులు మాత్రమే కులాయి నీరు వస్తుందని ఆందోళన చేశారు. ఎన్నో సార్లు కౌన్సిలర్ చైర్మన్ లకి మోర పెట్టుకున్న ఎ ఒక్కరు కూడా పట్టించుకోలేదని మరి కొద్ది రోజుల్లో వేసవి సమిపిస్తుండడం ఇప్పుడే నీటి కొరకు ఇబ్బందులు పడుతున్నాం వేసవి కాలం వరకు మా పరిస్థితి ఏంటి అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మనిషి ప్రతి అవసరానికి నీరు అవసరం అని నీళ్లు రాకపోవడం వాళ్ళ ఆడవాళు ్ల, పిల్లలు నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడి కాలి బీద్దెలతో మున్సిపల్ దగ్గరకు వెళితే వెంటనే అధికారులు ఒక వాటర్ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయడంతో ప్రస్తుతానికి నీటి సమస్య సద్దుమనిగింది .పూర్తి స్థాయిలో నీటి ఎద్దడి నివారించాలని డబుల్ బెడ్ రుం కాలనీ వసూలు కోరుతున్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సామాజిక బాధ్యత

**బాలలను కార్మికులుగా పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు బాలకార్మికులు పనిచేతున్నట్లు తెలిస్తే 1098,112ఫోన్ చేయండి 57 మంది బాలకార్మికులకు విముక్తి : ఎస్పీ చెన్నూరి రూపేష్**

సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 01 (జనంసాక్షి)

బాల కార్మికులకు విముక్తి కలిగించడమే లక్ష్యంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం చేపట్టినట్టు సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. ఆపరేషన్ స్మైల్ లో భాగంగా గత నెల రోజులుగా జనవరి 1 నుండి 31 వరకు జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బందితో స్పెషల్ టీంలను ఏర్పాటు చేసి, అన్ని శాఖల సమన్వయంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి చేపట్టిన ఒక మహోత్తర కార్యక్రమమే ఆపరేషన్ స్మైల్ అని జిల్లా ఎస్పీ అన్నారు. ఇప్పటికీ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో బాలకార్మిక వ్యవస్థ ఒకటని, కార్మికులుగా పనిచేసే 5 నుంచి 14 సంవత్సరాలలోపు పిల్లల్ని బాలకార్మికులుగా పరిగణిస్తారని అన్నారు. పిల్లలు ఎవరైనా బాలకార్మికులుగా ఉన్నారంటే వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగినట్లేనని, పరిశ్రమలు, వ్యవసాయం, తయారీ, మైనింగ్, నిర్మాణ రంగం, కర్మాగారాలలో, హోటల్స్ లో, రైల్వే, బస్ స్టేషన్‌లలో, బిక్షాటన మొదలైన రంగాలలో బాలలు కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. బాలలు కార్మికులుగా కొనసాగినట్లైతే వారి భవిష్యత్‌లో ఉన్నతమైన జీవితాన్ని గడిపేందుకు అవకాశాలు సన్నగిల్లుతాయని, వీరికి సరైన విద్య లేకపోవడం ద్వారా ఉపాధి అవకాశాలను కోల్పోతారన్నారు. అభివృద్ధిలో పరుగులు పెడుతున్న నేటి హైటెక్ యుగంలోనూ ఇంకా వెట్టిచాకిరి వ్యవస్థ చిన్నారుల బాల్యాన్ని చిదిమేస్తోందన్నారు. బాలకార్మిక వ్యవస్థ.. చిట్టి చేతులను చిత్ర హింసలు పెడుతోందన్నారు. బాల్యం ఎంతో అందమైనదని అలాంటి బాల్యం బాల కార్మిక వ్యవస్థతో వారి జీవితాంతం మానని గాయం చేస్తోందని, ఏ దేశంలోనైతే బాల కార్మికులు లేని, ఆరోగ్యవంతమైన బాలలుంటారో.. ఆ దేశం అభివృద్ధిలో ముందుంటుందని, బాల కార్మికులుగా మారడానికి ముఖ్యంగా పిల్లలు అనాధలు కావడం, కుటుంబ పేదరికం, నిరక్షరాస్యత తదితర కారణాలవల్ల బాలలు కార్మికులుగా మారుతున్నారని అన్నారు. బాలకార్మిక రక్కసి కబంధ హస్తాల నుంచి చిన్నారులకు విముక్తి కల్పించే లక్ష్యంతో 2014 నుండి ప్రతి ఏటా జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్ ను, జులై నెలలో ఆపరేషన్ ముస్కాన్ పేర్లతో బృహత్తర కార్యక్రమాలను వివిధ శాఖల సమన్వయంతో పోలీస్ శాఖ పకడ్బందీగా అమలు చేస్తోందిని అన్నారు. బాల కార్మికులను పనిస్థలాల నుంచి తీసుకొచ్చి విద్యాబుద్ధులు నేర్పిస్తున్నామని, మిస్సింగ్ కేసులను ఛేధించి తల్లిదండ్రుల చెంతకు చేరుస్తూ.. బాధిత చిన్నారులకు బాసటగా నిలిస్తూ.., పలువిధాలుగా బాలలకు అండగా ఉంటున్నాం అన్నారు. బాలకార్మికులు ఎవరైనా కనిపించిన, ఎక్కడైనా పని చేస్తున్నట్లు సమాచారం ఉన్నా నేరుగా చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 లేదా 112 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. 18 సంవత్సరాల లోపు వయసున్న పిల్లలను ఎవరైనా వెట్టిచాకిరికి గురి చేసిన, బలవంతంగా బిక్షాటన చేయించిన, పశువుల కాపరులుగా, కిరాణం దుకాణాలు, మెకానిక్ షాపులు, హోటళ్లు, ఇటుక బట్టీలు, పౌల్ట్రీ ఫామ్ లు ఇతర ప్రదేశాలలోనూ పని చేయించడం, చట్టరీత్యా నేరం, ఎవరైనా పై చర్యలకు పాల్పడితే అట్టి వ్యక్తులపై చట్టరీత్య క్రిమినల్ కేసులు నమోదుచేయడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం ఆపరేషన్ స్మైల్ లో భాగంగా బాలలను కార్మికులుగా పెట్టుకున్న యాజమానులపై 20 కేసులను నమోదు చేసి, 50 మంది బాలలకు, 07 మంది బాలికలకు మొత్తం 57 మందికి, బాల కార్మికులను రెస్క్యూ చేసి విముక్తి కల్పించడం జరిగిందని అందుకు కృషి చేసిన ప్రతి ఒక్క అధికారిని, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# గద్వాల జిల్లాలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

**పట్టపగలే అక్రమంగా తవ్వకాలు చోద్యం చూస్తున్న అధికారులు**

గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 1 (జనంసాక్షి)

(ఫైల్ ఫొటోస్)

జోగులాంబ గద్వాల జిల్లాలో మట్టి మాఫియా కొనసాగుతోందని, ప్రభుత్వ భూములు, గుట్టలను లక్ష్యంగా చేసుకుని అక్రమ మట్టి దందా జరుగుతోందని ఆరోపణలు వస్తున్నాయి. జిల్లాలో మట్టి మాఫియా రెచ్చిపోతున్నదని, ఏ గుట్ట కనిపించినా రాత్రికి రాత్రే మాయం చేస్తున్నారని, చర్యలు తీసుకోవాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిం చడంతో మట్టి మాఫియా ఆగడాలకు అంతే లేకుండా పోతున్నదని, అధికారులకు నెలవారిగా మామూళ్లు ముట్టజెప్పుతుండడంతో పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినబడుతున్నాయి. శుక్రవారం గద్వాల మండలం అనంతపురం సమీపంలో ఓ రాజకీయ నాయకుడు అక్రమంగా మట్టి తరలిస్తున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమచారం మేరకు మైన్స్, రెవెన్యూ, పోలీస్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి మట్టిని తరలిస్తున్న టిప్పర్‌ను సీజ్ చేసి జరిమానా విధించినట్లు తెలిసింది.నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలుగుట్టలు, ప్రభుత్వ భూములలో మట్టి తవ్వకాలకు అధికారుల అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. ఇచ్చిన అనుమతి మేరకు మైనింగ్ శాఖకు పన్ను చెల్లించాలి. క్యూబిక్ మీటర్ చొప్పున ధర చెల్లించాకే మట్టి తవ్వకాలు జరపాలి. రెండు శాఖల అధికారుల సమక్షంలో మట్టి తవ్వకాలు జరుపాలి కానీ ఈ నిబంధనలేవి అమలుకావడం లేదని ఆరోపణలు ఉన్నాయి. అక్రమార్కులు ఇస్టానుశారంగా ఎప్పుడు అవసరమైతే అప్పుడు గుట్టలను తవ్వేస్తున్నారని, పెద్ద ఎత్తున ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే అరోణలు వినిపిస్తున్నాయి. ఎవరైనా రైతులు తమ పంట పొలా ల్లో తవ్విన మట్టిని ఒక ప్రాంతం నుంచి వేరొక్క ప్రాం తానికి తరలించాలంటే ఖచ్చితంగా మైనింగ్ అధికారుల అనుమతులు అవసరం. కాని ఎలాంటి అనుమతులు లేకుండానే మట్టిని తరలిస్తున్న కూడా అధికారులు మట్టిమాఫీయాకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారని స్థానికుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# చిత్తడి నేలల పాత్ర అద్వితీయమైనది

హైదరాబాద్ (జనంసాక్షి)

జీవ వైవిధ్య పరిరక్షణలో చిత్తడి నేలల పాత్ర అద్వితీయమైనదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. ఫిబ్రవరి 2న చిత్తడి నేలల (వెట్ ల్యాండ్స్) పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి కొండా సురేఖ తన భావాలను పంచుకున్నారు. "చిత్తడి నేలలు జీవ వైవిధ్యానికి ఆలవాలంగా వున్నాయి. కాలుష్య తీవ్రత కారణంగా పర్యావరణ అసమతుల్యతతో తలెత్తే దుష్ప్రభావాలను అరికట్టడంలోనూ, నీటి నాణ్యతను పెంచడంలోనూ చిత్తడి నేలలు వడపోత వ్యవస్థగా పనిచేస్తున్నాయి. అరుదైన మత్స్య, వృక్షజాతుల జీవనానికి తోడ్పాటునందించడంతో పాటు వరదలను నియంత్రిస్తూ, దేశ, విదేశీ పక్షులకు ఆవాసాన్ని కల్పిస్తూ, చిత్తడి నేలలు ఈ పర్యావరణానికి ఎంతో మేలు చేస్తున్నాయి. సాగు, తాగు నీటి అవసరాలను తీరుస్తూ మానవాళికి జీవనభద్రతను కల్పిస్తున్నాయి" అని మంత్రి సురేఖ తెలిపారు. చిత్తడి నేలలకున్న ఈ ప్రాధాన్యత దృష్ట్యా భారతదేశం 1982 లో చిత్తడి నేలల పరిరక్షణకు ఉద్దేశించిన రామ్సార్ కన్వెన్షన్ లో చేరిందని మంత్రి సురేఖ తెలిపారు. ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ యునెస్కో ఆధ్వర్యంలో ఈ ఏడాది 'మన భవిష్యత్తు కోసం చిత్తడి నేలల పరిరక్షణ' అనే నేపథ్యంతో ప్రపంచవ్యాప్తంగా సహజ ఆవాసాలైన చిత్తడి నేలల పరిరక్షణ కోసం అన్ని దేశాలు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని మంజీర రిజర్వాయర్, పాకాల సరస్సు, కిన్నెరసాని రిజర్వాయర్, రామప్పా సరస్సు, అమీన్ పూర్ సరస్సులను చిత్తడి నేలలుగా గుర్తించినట్లు మంత్రి సురేఖ తెలిపారు. మార్గదర్శకాలను అనుసరించి వీటిని త్వరలోనే నోటిఫై చేస్తామన్నారు. తెలంగాణ వ్యాప్తంగా వున్న చిత్తడి నేలలను గుర్తించి, వాటి పరిరక్షణకు సమగ్ర కార్యా చరణ ప్రణాళికలను రూపొందిస్తున్నా మని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం త్వరలో రూపొందిం చనున్న ఎకో టూరిజం పాలసీలోనూ చిత్తడి నేలల సైట్లకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. చిత్తడి నేలల పరిరక్షణలో ప్రభుత్వ కృషికి తోడు ప్రజల సహకారం అవసరమని మంత్రి సురేఖ పేర్కొన్నారు.

# అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 1( జనం సాక్షి) :

మెదక్ జిల్లా సుపరిపాలన అందించే దిశగా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్ వివిధ శాఖల అధికారులతో శనివారం ఈ ఆఫీస్ విధానం, అధికారుల సమయపాలన, , ప్రత్యేక అధికారులు మండలాలలో క్షేత్ర స్థాయి పర్యటనలు సంబంధిత అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల ద్వారా ఫైల్స్ ప్రతిదీ ఈ ఆఫీస్ విధానంలోనే రావాలని మాన్యువల్ ఫైల్స్ చూడడం జరగదని చెప్పారు, ఈ ఆఫీస్ విధానాన్ని పగడ్బందీగా అమలు జరగాలని సూచించారు. ఈ ఆఫీస్ విధానం అనేది ఒక సమర్థవంతమైన పాలనకు దిక్సూచిగా పనిచేస్తుందని తెలిపారు. ఈ ఆఫీసులో ఫైల్స్ పంపినప్పుడు అధికారుల దగ్గర ఎన్ని రోజులు పెండింగ్ ఉన్నాయో అనేది స్పష్టంగా తెలుస్తుందని అందువల్ల కలెక్టర్ తో సహా ప్రతి ఆఫీసర్ పై జవాబుదారితనం పెరుగుతుందని తెలిపారు.అధికారులు సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. ప్రత్యేక అధికారులు మండలాల్లో క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పర్యటించాలన్నారు.సామాజిక కార్యక్రమాల్లో , సామాజిక రుగ్మతలు నియంత్రించడంలో అధికారులు పాల్గొ నాలన్నారు. అధికారులందరూ తుచ తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించా లన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, ఇతర శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పేద, మధ్య తరగతి ప్రజలకు ఉరటనిచ్చే బడ్జెట్

బిజెపి నేత రావుల రాంనాథ్

నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి 1 (జనంసాక్షి)

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ పై బిజెపి రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్ మాట్లాడుతూ ఈ బడ్జెట్ వల్ల పేద మధ్యతరగతి ప్రజలకు ఉరట కలిగించిందని, అదేవిధంగా వ్యవసాయం పర్యాటకం విద్య రవాణా గ్రామీణ పట్టణ అభివృద్ధి పెద్దపీట వేయడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా 12.75 లక్షల వరకు ఆదాయం పన్ను ఎత్తివేయడం కొత్త పథకం ద్వారా పి ఎం దన్ దాన్ కృషి యోజన ద్వారా దేశంలోని 17 కోట్ల మంది రైతులకు నేరుగా లాభం చేకూరే విధంగా కోట్ల రూపాయలు ప్రవేశపెట్టడం జరిగిందని,ఈ బడ్జెట్ పేద ప్రజలకు అండగా అన్ని వర్గాల ప్రజలు మెచ్చుకునే విధంగా ఉంది ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజల కు అండగా ఉంటూ అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు దేశాన్ని అభివృద్ధి పరచడం ప్రపంచంలోనే భారతదేశం అగ్ర గ్రామీ దేశంగా తీసుకురావడం లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని అన్నారు.

# జనం సాక్షి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రేవూరి

పరకాల, ఫిబ్రవరి 1 (జనం సాక్షి):

పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శనివారం రోజున పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జనం సాక్షి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనం సాక్షి దినపత్రిక అనతికారంలోనే ప్రజలకు చేరువైందని, ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మాజీ ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
02 ఫిబ్రవరి 2025

# రేవంత్ దమ్ముంటే లగచర్ల రావాలి

- పోలీసులతో సభలను అడ్డుకోవడం కాదు
- కొడంగల్‌లోనే నీ సంగతి తెలుస్తా
- వంద శాతం రుణమాఫీ అయినట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటాం
- అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే భారత రాజ్యాంగం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- దాస్య నాయక్ తండాలో ఘనంగా బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

కుల్కచర్ల ఫిబ్రవరి 1 (జనంసాక్షి) : అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని గిరిజనులను ఇబ్బందులకు గురిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామానికి వచ్చే దమ్ముందా అని తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అధ్యక్షనతో కుల్కచర్ల మండల పరిధిలోని దాస్యనాయక్ తండలో సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు అజయ్ నాయక్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లగ చర్ల గ్రామానికి వచ్చే దమ్ముందా అని ప్రశ్నించారు. అమాయకులైన గిరిజనుల భూములను ప్రభుత్వం బలవంతంగా లాక్కోనే ప్రయత్నం చేసిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రుణమాఫీ జరగలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోని రుణ మాఫీ కాలేదన్న విషయాన్ని తేలస్తామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 100% రుణమాఫీ జరిగినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అన్నారు.తన సవాళ్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వీకరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగడతామనే భయంతో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించే సభలను ప్రభుత్వం అడ్డుకుంటుందని అన్నారు. కుల్కచర్లలో జరిగే సభకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో కోర్టును ఆశ్రయించి సభ నిర్వహించవలసిన గత్యంత ఏర్పడిందని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చని కారణంగా వచ్చే ఎన్నికల్లో నాయకుల నిలదీయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికలంటే ముందు రైతు బంధు కింద మిగిల్చిన సొమ్మును ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ఖాతాలో జమ చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు పెట్టుబడి సాయం కింద ఒక్క రూపాయి కేటాయించలేదని అన్నారు. వానకాలం సీజన్‌కి ఇవ్వవలసిన రైతు బంధు డబ్బుల ఇప్పుడు ఖాతాలో వేస్తున్నారని వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న కారణంగానే రైతు భరోసా పేర డ్రామా చేస్తున్నారని వ్యాఖ్యానించారు. రైతు భరోసా కింద ఎకరానికి 17500 రూపాయలు ఇచ్చే వరకు రైతులు నాయకులు నిలదీయాలని విజ్ఞప్తి చేశారు. పెండ్లి కానుక తులం బంగారం ఇస్తామని ఎన్నికల్లో వచ్చిన హామీని మహిళలు నిలదీయాలని అన్నారు. పథకాలతో కేసీఆర్ చరిత్ర సృష్టించారని కెసిఆర్ చరిత్రను తిరగరాసే దమ్ము రేవంత్ రెడ్డికి లేదని అన్నారు.ప్రతినెల మున్సిపల్ కార్మికులకు జీతాలు చెల్లించలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు నరేందర్ రెడ్డి, పైలెట్ రోహిత్ రెడ్డి, బాల్క సుమన్, శంబిపూర్ రాజు, రజిని సాయి చందు, సేవాలాల్ సేన జాతీయ నాయకులు సంజు నాయక్, ఉమ్మడి కుల్కచర్ల మండల బీఆర్ఎస్ నాయకులు సుధాకర్ రెడ్డి, కేబీ రాజు, కృష్ణయ్య గౌడ్, సారా శ్రీనివాస్, పెంటయ్య, అరవింద్, నరసింహ, శ్రీశైలం, సేవాలాల్ సేన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# దానధర్మాలు చేయడంలో వైశ్యులు ముందుంటారు

- టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వినర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) : బండ్లగూడ జాగీరు, గంధంగూడ (కాళీమందిర్, అప్పా జంక్షన్, చేవెళ్ల రూట్)లో నిర్మించిన శ్రీ వాసవి కన్యాపరమేశ్వరి దేవాలయం ప్రారంభోత్సవం మొదటిరోజు కార్యక్రమానికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, టీపీసీసీ ప్రచార కమిటీ కో-కన్వినర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు వేదపండితులతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు. వేదపండితులు యజ్ఞగుండం ప్రదక్షణ చేయించి అమ్మవారి ఉత్సవ విగ్రహంకు పూజలు నిర్వహించి వేద పండితులతో ఆశీర్వచనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ.. వైశ్యులు దానధర్మాలు చేయడంలో, గుళ్ళు గోపురాలు కట్టడంలో ముందు వరసలో ఉంటారని కొనియాడారు. ఇదే దేవాలయ ప్రాంగణంలో 4 సంవత్సరాల కింద జమ్మి చెట్టు నాటిన విషయం, ఇంతకుముందు వాసవి జంతి కార్యక్రమంలో పాల్గొన్న తీరు వివరించారు. అలాగే దేవాలయ మహిళా కమిటీ, మహిళలను ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మహిళా విభాగం వారు మార్చ్ 1 నిర్వహించే మహిళా దినోత్సవానికి హాజరు కావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత చైర్మన్ మహీపతి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ నాదెళ్ల రామాంజనేయులు, ప్రెసిడెంట్ రావికంటి కిషన్, జనరల్ సెక్రటరీ విశ్వనాథం సురేందర్, ట్రెజర్ కొక్కళ్ళ వినోద్, రావికంటి వినయ కుమార్, సుంకు లక్ష్మినారాయణ, వంగేటి సురేష్, చెన్న కేశవులు, ఆకుతోట వెంకటేష్, మంచికంటి నరసింహారావు, అమరవాది నరేష్, బొంతల భాస్కర్, మేడిపెట్టి సుధాకర్, సిరిపురం పురుషోత్తం, విశ్వనాథం రాము, వేములరాములు, విట్ట వీరేంద్ర, దేసు మల్లేష్, రామ్మోహన్ ధరిస, బి హరీష్, బొడ్ల విజయమ్మ, మహిళా కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# అనారోగ్య సమస్యలతో యువకుడి ఆత్మహత్య

కొల్చారం, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) : అనారోగ్య సమస్యలతో యువకుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన శనివారం తెల్లవారుజామున మండల కేంద్రమైన కొల్చారంలో జరిగింది. కొల్చారం ఎస్సై మమ్మద్ గౌస్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన లంబాడి రవీందర్ (27) బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. గత కొన్ని రోజులుగా పచ్చకామెర్ల వ్యాధితో బాధపడుతున్నాడు. ఎంతమంది వైద్యులకు చూయించిన ఆరోగ్య సమస్యలు మెరుగు పడలేదు. పైగా ఆరోగ్య సమస్యలు ఎక్కువయ్యాయి. తరచూ కడుపులో నొప్పి వస్తుండటంతో కడుపు నొప్పి భరించలేక శుక్రవారం రాత్రి ఇంట్లో అందరూ నిద్రించిన తర్వాత పురుగుల మందు తాగి ఆత్మహత్యకి పాల్పడ్డాడు. ఇది గమనించిన మృతుని భార్య కుటుంబ సభ్యులకు తెలపడంతో వెంటనే చికత్స నిమిత్తము మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం రవీందర్ మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కొల్చారం ఏఎస్ ఐ తారసింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాడు.

# ఆపరేషన్ స్మైల్ -XI ద్వారా 99 మంది బాలకార్మికులకు విముక్తి

- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) : బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్-XI విదతలో జిల్లా వ్యాప్తంగా 99 మంది బాలలను గుర్తించి,వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఈ ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం జిల్లాలో 03 సబ్ డివిజన్‌లలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఇందులో భాగంగా జనవరి1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా జరిగింది.అన్ని శాఖల సమన్వయంతో 99 మంది బాలకార్మికులను గుర్తించి కాపాడడం జరిగిందనీ తెలిపారు.ఇందులో 88 మంది మగ పిల్లలు,11మంది బాలికలు ఉన్నారని తెలిపారు.వీరిన%శీ%దరికి కౌన్సెలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని చెప్పారు.జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 61 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగింది.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు.ఆపరేషన్ స్మైల్ -%ఽ×% లో భాగంగా బాల కార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

# సీఎం చిత్రపటానికి కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం

- ఎమ్మెల్యే పల్లా చిత్రపటానికి చెప్పుల దండ వేసి నిరసన తెలిపిన కాంగ్రెస్ నేతలు
- కాంగ్రెస్ నిధులు మంజూరు చేస్తే తానే చేశానని చెప్పుకోవడం సిగ్గు చేటు
- ఎమ్మెల్యే పల్లా వ్యవహారంపై కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం

చేర్యాల, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలకు నిధులు మంజూరు చేస్తే తానే చేశానని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చెప్పుకోవడం సిగ్గు చేటని చేర్యాల మండల అధ్యక్షుడు కొమ్ము రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్మ ఆగం రెడ్డి, మాజీ జడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి విమర్శించారు. శనివారం తాడూరు గ్రామంలో కమలాయపల్లి, చిట్యాల, తాడూరు గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు రోడ్లకు నిధులు మంజూరు చేయడం పట్ల జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పాటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి పనులకు తానే చేయిస్తున్నానని పదే పదే ప్రచారం చేసుకుంటున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ పల్లా చిత్ర పటానికి చెప్పుల దండ వేసి వినూత్న నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈప్రాంత ముద్దుబిడ్డ జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ఏ పదవి లేకున్నా నియోజకవర్గ ప్రజల కోసం ఎల్లప్పుడూ పని చేస్తూన్నారని గుర్తు చేశారు. తాడూరు, చిట్యాల, కమలాయపల్లి గ్రామాలకు పీఆర్, ఆర్ అండ్ బీ రోడ్డు నిర్మాణానికి 612.07 కోట్లు, కడవేరుగులో వంతెన నిర్మాణానికి 2.80 కోట్లు, చెక్ డ్యాం లు, బీటీ రోడ్ల నిర్మాణాలు, సీసీ రోడ్లు, సాగు నీరు, అనేక అభివృద్ధి పనులకు కోసం ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తే పల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చిల్లర రాజకీయాలకు పాల్పడుతూ తానే నిధులు తీసుకొచ్చానని ప్రగల్భాలు పలుకుతూ తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటని ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తే తగిన రీతిలో బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బందీగ రాకేష్ కృష్ణ, వంగ జయరెడ్డి, దాసరి కళావతి, తోళ్ల రాజేశ్వరి, ముస్త్యాల యాదగిరి, కర్క సంతోష్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు బైరగొని భాను, బైతి శ్రీనివాస్, సింగపాక కుమార్, శేవల్ల రాజయ్య, వజ్రోజు శంకర చారి, కొల్పుల యాదగిరి, భూమని బాలరాజు, కొల్పుల రాజేష్, ఎడిచేల్మి రాకేష్, బుడిగే నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల కుల వివక్ష

- దళితుడని శిలాఫలకంపై పేరు తొలగించిన అధికారులు
- తోటి ఉద్యోగి డిఈఈకి అవమానం
- మండిపడ్డ దళిత సంఘాలు
- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఫిర్యాదు

వికారాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) : దేశం రాకెట్ యుగంలో దూసుకుపోతున్నప్పటికీ సమాజంలో కుల వివక్ష ఇంకా కొనసాగుతుంది. సాక్షాత్తు తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం. ఆయన పాల్గొన్న కార్యక్రమంలోని కుల వివక్ష బయటపడింది. తక్కువ జాతోడని అవమానించిన సంఘటన వెలుగులోకి వచ్చింది. . జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయాన్ని శనివారం స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. అయితే ఇక్కడ ఏర్పాటుచేసిన శిలాఫలకంపై విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ సంజీవ పేరును ముద్రించలేదు. దీంతో అతను దళిత వర్గానికి చెందిన అధికారి కాబట్టి, ఉన్నతాధికారులు కావాలనే ఆయన పేరును తొలగించినట్లు తెలుస్తోంది. ఇదే విషయమై సదరు అధికారి కూడా మీడియా ముఖంగా తన ఆవేదనను వ్యక్తం చేశారు. శిలాఫలకాల ముద్రణకు ముందు జాబితాలో కంప్యూటర్ డిజైనింగ్ లోనూ ఆయన పేరు ఉన్నప్పటికీ, శిలాఫలకం పై మాత్రం ఎందుకు వేయలేదని పలువురు దళిత సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇది ఉద్దేశ పూర్వకంగానే జరిగిందని విమర్శిస్తున్నారు. దీంతోపాటు ఆ శాఖలో దళితులపై గత కొన్ని రోజులుగా ఉన్నతాధికారులు వివక్షకు పాల్పడుతున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో ఉన్నటువంటి అంబేద్కర్ చిత్రపటాన్ని ఉన్నతాధికారులు ఒత్తిడి తీసుకువచ్చి వారం రోజుల క్రితమే తీసివేయించారని విశ్వసనీయ సమాచారం. ఈ పూర్వ రంగంలోనే డివిజనల్ ఇంజనీరు సంజీవ పేరును తొలగించారని చర్చినీయాంశం అయింది. దీనిపై వికారాబాద్ జిల్లాలోని వివిధ సంఘాల నాయకులతో పాటు, విద్యుత్ శాఖలోని దళిత ఉద్యోగులు, ఇతర శాఖలోని దళిత ఉద్యోగ సంఘాల నాయకులు తీవ్రంగా మండిపడుతున్నారు. సూపరింటెండింగ్ ఇంజనీరు వెంటనే డివిజనల్ ఇంజనీర్ సంజీవకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, అంబేద్కర్ చిత్రపటాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యుత్ కార్యాలయాలలో ఏర్పాటు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. శనివారం డివిజనల్ ఇంజనీర్ కు జరిగిన అవమానంపై శాసనసభాపతి ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్ళనున్నట్లు విద్యుత్ శాఖలోని దళిత ఉద్యోగ సంఘాల నాయకులు స్పష్టం చేస్తున్నారు. దీంతోపాటు ఆ శిలాఫలకాన్ని తొలగించి డీఈ పేరును జత చేసి తిరిగి ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్ ను డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి
- ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ
- ఎమ్మెల్సీ ఎన్నికలపై జిల్లా కలెక్టర్లతో సమీక్షించిన సీఈవో

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) : శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు, 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోల్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్ ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో ఎన్నికల నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్టీవో రమాదేవి నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ అధికారి మహిపాల్ రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణే షీటీమ్స్ ప్రధాన లక్ష్యం

- జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు

గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) : మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీస్ షిటీమ్స్‌ను సంప్రదించి వేధింపుల నుండి విముక్తి పొందాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మహిళల రక్షణ కోసం పోలీస్ షి టీం బృందాలు జిల్లాలో పర్యటిస్తూ బస్ స్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌లు, విద్య సంస్థలు, గ్రామ స్టేజీలలు నిఘా ఉంచడం జరుగుతుందని ఎక్కడైనా విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురైనా, మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడిన వెంటనే నిర్భయంగా పోలీస్ షీ టీమ్‌ను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ జనవరి మాసంలో 81 హాట్స్పాట్స్ విజిట్ చెయ్యడం జరిగిందనీ, వేధింపులకు సంబందించి 3 పిర్యాదులు రాగా 2 ఎఫ్ఐఆర్ కేసులు నమోదు చేసి నిందితులను రిమాండ్ చెయ్యడంతో పాటు మరో ఇద్దరికి కౌన్సిలింగ్ చెయ్యడం జరిగిందనీ అన్నారు. అబ్జర్వేషన్‌లో భాగంగా అమ్మయిలు మహిళలను వేదిస్తున్నటువంటి ఆకతాయిలను పబ్లిక్ ప్లేసెస్ అయినటువంటి బస్టాండ్స్, స్కూల్స్, రైల్వేస్టేషన్, కాలేజెస్ దగ్గర 18 మందిని రెడ్ హ్యాండెడ్ పట్టుకొని 17 మందిపై పెట్టి కేసులు నమోదు చేశామని, జిల్లా వ్యాప్తంగా షి టీమ్స్ పబ్లిక్ ప్లేసెస్, రైల్వే స్టేషన్, డిగ్రీ కాలేజీలో ఇంటర్ కాలేజి, స్కూల్స్, పబ్లిక్ గాథరింగ్ ప్లేసెస్‌లో మొత్తం 13 అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎవరైనా వేధింపులకు గురైన షి టీమ్‌ను నేరుగా సంప్రదించలేని వారు 8712670312 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# సీన్ రివర్స్..

**బడ్జెట్ ప్రసంగం ముగియగానే నష్టాల్లోకి మార్కెట్లు..**

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు భారీ లాభాల్లో ప్రారంభమైన స్టాక్ మార్కెట్లు ఆ తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకున్నాయి. బడ్జెట్ ప్రసంగం ముగిసిన తర్వాత కాస్త కోలుకున్నప్పటికీ ప్లాట్ గానే కొనసాగుతున్నాయి.

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26కి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఇవాళ (ఫిబ్రవరి 1వ తేదీ)న పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అయితే, ఈ బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు లాభాల్లోకి దూసుకెళ్లాయి సూచీలు. కానీ, బడ్జెట్ ప్రసంగం ప్రారంభించిన కొద్ది సేపటికే సీన్ రివర్స్ అయింది. లాభాల నుంచి నష్టాల్లోకి జారుకున్నాయి. ఒక దశలో భారీగానే పడిపోయాయి. ఆ తర్వాత కీలక రంగాలకు ఊరట కల్పిస్తున్నట్లు ప్రకటించడంతో కాస్త కోలుకున్నప్పటికీ ప్లాట్‌గానే ట్రేడవుతున్నాయి. బడ్జెట్ ప్రసంగం ముగిసిన తర్వాత కీలక రంగాల్లోని కంపెనీల స్టాక్స్ నష్టాల్లోకి జారుకున్నాయి. దీంతో సూచీలు ఒడుదొడుకులు ఎదుర్కొంటున్నాయి. మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ సెన్సెక్స్ 38 పాయింట్ల లాభంతో 77 వేల 451 వద్ద ట్రేడవుతోంది. అయితే బడ్జెట్‌కి ముందు 250 పాయింట్లకుపైగా లాభంలో ట్రేడయి ఆ తర్వాత పడిపోయింది. ఇక మరోవైపు.. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ నిఫ్టీ 50 పాయింట్ల నష్టంతో 23,458 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ ఏకంగా 100 పాయింట్లు కోల్పోయింది. నిఫ్టీ మిడ్ క్యాప్ 100 ఇండెక్స్ 222 పాయింట్ల నష్టాల్లో ట్రేడవుతోంది.

బడ్జెట్‌లో పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం ప్రకటించిన క్రమంలో అగ్రి స్టాక్స్ రాణించాయి. క్లీన్ టెక్ మిషన్ కింద సోలార్, ఈవీ, బ్యాటరీ పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తామని ఆర్థిక మంత్రి ప్రకటించడంతో ఆయా రంగాల షేర్లు రాణించాయి. ఇన్సూరెన్స్ సెక్టార్‌లో ప్రస్తుతం ఉన్న 74 శాతం ఎఫ్‌డీఐలను 100 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించడంతో స్టార్ హెల్త్ షేర్లలో కొనుగోళ్లు ఊపందుకున్నాయి. కానీ, బడ్జెట్ ముగిసే సమయానికి లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో నష్టాల్లోకి జారుకున్నాయి. సెన్సెక్స్ 30 ఇండెక్స్‌లో అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్‌అండ్‌టీ, పవర్ గ్రిడ్, టాటా స్టీల్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బజాజ్ ఫిన్ సర్వ్, టెక్ మహీంద్రా, రిలయన్స్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లోకి జారుకున్నాయి. జొమాటో, మారుతీ సుజుకీ, హెచ్‌యూఎల్, ఐటీసీ, ఏషియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి.

**మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ సెన్సెక్స్ 38 పాయింట్ల లాభంతో 77 వేల 451 వద్ద ట్రేడవుతోంది. అయితే బడ్జెట్‌కి ముందు 250 పాయింట్లకుపైగా లాభంలో ట్రేడయి ఆ తర్వాత పడిపోయింది.**

# సామాన్యులపై బడ్జెట్ ఎఫెక్ట్.. తగ్గేవి, పెరిగేవి ఇవే..

ఎన్నో అంచనాల నడుమ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఎనిమిదో సారి పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈసారి రక్షణశాఖకు అత్యధికంగా రూ. 4.91 లక్షల కోట్ల కేటాయింపులు చేపట్టగా.. టాక్స్‌పేయర్లకు శుభవార్త అందించారు. రూ. 12 లక్షల వరకు ఆదాయంపై టాక్స్ చెల్లించాల్సిన పని లేదని తెలిపారు. ఇంకా బడ్జెట్ ప్రకటనల తర్వాత కొన్ని వస్తువుల ధరలు పెరుగుతాయి. కొన్నింటి ధరలు తగ్గుతాయి అవేంటో చూద్దాం.

2025-26 ఆర్థిక సంవత్సరానికిగానూ కేంద్ర ప్రభుత్వం.. పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే బడ్జెట్ అనేది నేరుగా ప్రజలపై ప్రభావం చూపుతుంది. ఇప్పటికే టాక్స్‌పేయర్లకు ఊరించే ప్రకటన చేశారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. రూ. 12 లక్షల వరకు ఆదాయంపై టాక్స్ రిబేట్ 100 శాతం ఇస్తున్న నేపథ్యంలో ఎలాంటి పన్ను చెల్లించనక్కర్లేదని వెల్లడించారు. దీంతో ఇదివరకు టాక్స్ శ్లాబులతో ఇంత ఆదాయం ఉన్నవారికి కొత్త ప్రకటనతో.. రూ. 80 వేల వరకు పన్ను ఆదా అవుతుందని స్పష్టం చేశారు నిర్మలా సీతారామన్. ఇంకా పన్ను శ్లాబుల్ని

సవరించారు. అయితే.. దీనికి తోడు.. బడ్జెట్ ప్రకటనల నేపథ్యంలో.. కొన్ని వస్తువుల ధరలు తగ్గుతుంటే.. ఇంకొన్ని వస్తువుల ధరలు పెరుగుతాయి.

ముందుగా మొబైల్ ఫోన్స్ ధరలు తగ్గుతాయి. మొబైల్ ఫోన్ బ్యాటరీ ఉత్పత్తిలో ఉపయోగించే మరో 28 రకాల వస్తువుల్ని కస్టమ్స్ సుంకాల నుంచి మినహాయింపు కల్పించారు. కోబాల్ట్ ఉత్పత్తులు, జింక్, లిథియం- అయాన్ బ్యాటరీ తుక్కు సహా 12 క్రిటికల్ మినరల్స్‌కు కస్టమ్స్ సుంకం తొలగించింది. 3 రకాల క్యాన్సర్ చికిత్స మందులను బేసిక్ కస్టమ్స్ డ్యూటీ నుంచి మినహాయింపు కల్పించారు. దీంతో ఈ మందుల ధరలు దిగొస్తాయి. 36 రకాల ఔషధాలకు కూడా బేసిక్ కస్టమ్స్ డ్యూటీ తొలగించింది కేంద్రం. సహా సెస్‌లు పడే 82 టారిఫ్ లైన్లపై సామాజిక సంక్షేమ సర్‌ఛార్జీ తొలగించింది. సముద్ర ఉత్పత్తులపైనా బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 35 శాతం నుంచి ఏకంగా 5 శాతానికి తగ్గిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించా రు. బడ్జెట్ తర్వాత తగ్గే వస్తువుల్లో మొబైల్ ఫోన్లు, బ్యాటరీలు, టీవీలు, ఎలక్ట్రిక్ వెహికిల్స్, వైద్య పరికరాలు, మన దేశంలో తయారైన దుస్తులు, చేనేత వస్త్రాలు, తోలు వస్తువులు వంటివి ఉన్నాయి. సముద్ర ఉత్పత్తులు, షిప్స్ తయారీకి సంబంధించిన ముడిపదార్థాల ధరలు కూడా తగ్గుతాయి.

1600cc అంతకుమించి ఇంజిన్ కెపాసిటీ ఉన్న బైక్స్‌పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ ప్రస్తుతం ఉన్న 50 శాతం నుంచి 30 శాతానికి తగ్గిం చారు. దీంతో బైక్స్ ధరలు కూడా తగ్గను న్నాయి. ఇంకా 1600cc మించని కెపాసిటీ ఉన్న మోటార్‌సైకిల్స్‌పై 50 శాతం నుంచి కస్టమ్స్ డ్యూటీని 40 శాతానికి తగ్గించారు. వీటి ధరలు కూడా తగ్గుతాయి. పెరిగే వస్తువుల జాబితా చూస్తే.. అధిక సుంకాల నేపథ్యంలో ప్లాస్టిక్ ఉత్పత్తుల ధరలు, టెలికాం పరికరాల ధరలు పెరగనున్నాయి. సిగరెట్స్, ఫ్లాట్ ప్యానెల్ డిస్‌ప్లే వంటివి ఉన్నాయి. ఫ్లాట్ ప్యానెల్ డిస్‌ప్లేపై ప్రస్తుతం 10 శాతం బేసిక్ కస్టమ్స్ సుంకం ఉండగా.. దీనిని 20 శాతానికి చేర్చింది.

## బడ్జెట్‌లో రైతులకు గుడ్‌న్యూస్..

రైతులకు పంట సాగు కోసం పెట్టుబడులు అవసరమైనప్పుడు.. బయట అధిక వడ్డీ రేట్లతో అప్పులు చేయకుండా ఉండేందుకు.. ఈ కిసాన్ క్రెడిట్ కార్డు స్కీమ్ కింద తక్కువ వడ్డీ రేట్లకే (వడ్డీ రాయితీతో) రుణాలు వస్తాయన్నమాట. వడ్డీ రేట్లలో దాదాపు 4 శాతం సబ్సిడీతో లోన్లు ఉంటాయి. భారత ప్రభుత్వం.. రైతుల కోసం ఈ కిసాన్ క్రెడిట్ కార్డు పథకాన్ని 1998లోనే ప్రారంభించింది. వ్యవసాయం సహా మత్స్య, పశుసంవర్ధక రంగాల్లో స్వల్పకాలిక రుణాన్ని పొందొచ్చు. ఇక్కడ వ్యవసాయం సహా ఇతర అనుబంధ కార్యకలాపాలైన ఎరువులు, పురుగుమందులు, విత్తనాల కొనుగోలు, కూలీల ఖర్చు, మార్కెటింగ్, పంట కోత ఖర్చులు వంటి అవసరాల కోసం ఈ కార్డు ద్వారా లోన్ తీసుకోవచ్చు. కిసాన్ క్రెడిట్ కార్డులతో బీమా సదుపాయం కూడా అందుబాటులో ఉంది. ఇక్కడ అంతకుముందు గరిష్టంగా రూ. 1.60 లక్షల వరకు ఎలాంటి పూచీకత్తు లేకుండానే లోన్ పొందొచు. ఇప్పుడు పరిమితి పెంచిన నేపథ్యంలో ఈ పరిమితి కూడా పెరిగే అవకాశం ఉంది. రైతుల కోసం ఇదే సమయంలో ప్రధాన్ మంత్రి ధన్ ధాన్య యోజన కార్యక్రమాన్ని ప్రకటించారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. దీని కింద దేశంలోని వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం అందనుంది. దీంట్లో భాగంగా ముందుగా ప్రయోగాత్మకంగా ఎంపిక చేసిన వంద జిల్లాల్లో చేపడుతున్నట్లు తెలిపారు. అయితే పీఎం కిసాన్ స్కీమ్ నగదు పెంపు గురించి ఎలాంటి ప్రకటనా రాలేదు. దాదాపు 1.7 కోట్ల గ్రామీణ రైతులకు లబ్ధి చేకూరనుంది. ఇక్కడ గోదాములు, నీటి పారుదల సహా రుణ సౌకర్యాల కల్పన ఉంటుంది. బిహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. మసూర్, కంది, మినుముల్ని కేంద్రం కొనుగోలు చేయనుంది. ఇంకా పండ్లు, కూరగాయల ఉత్పత్తికి కొత్త పథకం ప్రకటించారు. పత్తి రైతులకు మేలు చేసేలా.. దీర్ఘకాలిక లక్ష్యాలతో జాతీయ పత్తి మిషన్‌పై ప్రకటన చేశారు.

## ఆన్‌లైన్ డెలివరీ వర్కర్లకు ఆరోగ్య బీమా..

మన దేశంలో గిగ్, ప్లాట్ ఫామ్ వర్కర్ల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఆన్‌లైన్ ఫుడ్, గ్రాసరీ, ఇతర వస్తువులు ఆన్‌లైన్ ద్వారా డెలివరీ చేసేందుకు చాలా సంస్థలు అందుబాటులోకి వస్తున్న క్రమంలో గిగ్ వర్కర్లకు డిమాండ్ పెరిగింది. తాజాగా వారికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శు భవార్త అందించారు. బడ్జెట్ ప్రసంగంలో భాగంగా గిగ్ వర్కర్ల కోసం ఆరోగ్య బీమా కల్పిస్తామని ప్రకటించారు. దీని ద్వారా దేశంలోని కోటి మందికిపైగా ఆన్‌లైన్ డెలివరీ వర్కర్లకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.

'గిగ్ వర్కర్లకు ప్రత్యేక గుర్తింపు కార్డులు అందిస్తాం. ఇ-శ్రమ్ పోర్టల్ కింద వారికి ప్రత్యేక గుర్తింపు కల్పిస్తాం. అలాగే పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య బీమా కల్పిస్తాం. దీని ద్వారా కోటి మంది గిగ్ వర్కర్లకు ప్రయోజనం కలుగుతుంది' అని బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. బడ్జెట్‌లో గిగ్, ప్లాట్ ఫామ్ వర్కర్లకు సామాజిక భద్రత కల్పించే పథకం తీసుకొస్తారని మొదటి నుంచే అంచనాలు ఉన్నాయి. ఓ సందర్భంగా గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక పథకం తీసుకొస్తున్నలు కేంద్ర కార్మిక శాఖ కార్యదర్శి సమితా దావ్రా చెప్పారు. ఇప్పుడు గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా కల్పిస్తున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు.

గిగ్, ప్లాట్ ఫామ్ వర్కర్లు సంప్రదాయ ఉద్యోగుల కాదని కార్మిక శాఖ కార్యదర్శి దావ్రా తెలిపారు. వారికి ఎలాంటి సామాజిక భద్రతా పథకాలు, ప్రయోజనాలు లేవని, అందుకోసం వారికి కేంద్రం ప్రత్యేక పథకం తీసుకురావాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలిపారు. దేశంలోని ఇ-కామర్స్, సేవా రంగాలకు మరింత ఊతమిచ్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ రంగాల్లో పని చేసే సిబ్బందికి సామాజిక భద్రత కల్పించడం ద్వారా ఎక్కువ మంది వర్కర్లు సేవలందించేందుకు ముందు కొస్తారని కేంద్రం భావిస్తున్నట్లు చెప్పారు.

# ఈ ఎన్నికల్లో మేం ఓడిపోతే జరిగేది అదే..

**ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ అద్మీ పార్టీ ఓడిపోతే.. ఉచిత కరెంట్, నీరు, నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు అన్నీ ఆగిపోతాయని స్పష్టం చేశారు. బిజేపీ వీటన్నిటినీ ఆపేస్తుందన్నారు. అలాగే ఢిల్లీ ప్రజలు అందరికీ నెలకు రూ.25 వేల ఖర్చు పెరిగిపోతుందన్నారు. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సర్కారు బడులు ఎలా ఉన్నాయో అందరికీ తెలుసన్నారు. అలాగే ఉచితంగా 24 గంటల కరెంటు ఇస్తుందో లేదో కూడా తనకంటే జనాలకే బాగా తెలుసని చెప్పారు.**

మరికొద్ది రోజుల్లోనే దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతుండగా.. ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ షాకింగ్ వీడియో విడుదల చేశారు. అందులో తమ పార్టీ ఈ ఎన్నికల్లో ఓడిపోతే జరగబోయే వాటి గురించి వివరించారు. ముఖ్యంగా ఆప్ ఓడిపోతే.. ఢిల్లీలో ఉచిత కరెంటు, నీళ్లు, మెరుగైన విద్య, నాణ్యమైన ఆరోగ్య చికిత్సలు అందవని అన్నారు. అంతేకాకుండా ఇక్కడి ప్రజలు అందరికీ నెలకు పాతిక వేల ఖర్చు పెరిగిపోతుందన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో మరో నాలుగు రోజుల్లోనే అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈక్రమంలోనే ప్రధాన పార్టీలన్నీ పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా బీజేపీ, ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు అయితే.. ఓటర్లను ఆకర్షించేందుకు అనేక వరాల జల్లులు కురిపిస్తున్నాయి. అలాగే ఇతర పార్టీలపై తీవ్ర విమర్శలు చేస్తూ వారికి జనాలు ఓట్లు వేయకుండా చేసేందుకు కృషి చేస్తున్నాయి. తాజాగా ఇలాంటి ప్రయత్నమే చేశారు ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్. తమ పార్టీ ఈ ఎన్నికల్లో ఓడిపోతే జరగబోయేది అదేనంటూ ఓ వీడియో విడుదల చేశారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

మరో నాలుగు రోజుల్లో జరగబోతున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తమ సర్కారు ఓడిపోతే.. జరగబోయేది ఇదేనంటూ కేజ్రీవాల్ ఓ వీడియోను విడుదల చేశారు. అందులో బీజేపీ మద్దతుదారులను ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను బీజేపీ మద్దతుదారులతో ముఖ్యమైన విషయాలు మాట్లాడాలనుకుంటున్నాని చెప్పుకొచ్చారు. ఇటీవలే ఆ పార్టీకి చెందిన ఓ అభిమానిని కలిశాని.. అప్పుడు ఆయన ఈ ఎన్నికల్లో మీరు ఓడిపోతే ఎలా అని ప్రశ్నించినట్లు తెలిపారు. దానికి అతడు కచ్చితంగా సమాధానం తెలుసుకోవాలని కేజ్రీవాల్ వెల్లడించారు.

ఈక్రమంలోనే వీడియోలో ఆ సమాధానం వివరించారు. ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ అద్మీ పార్టీ ఓడిపోతే.. ఉచిత కరెంట్, నీరు, నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు అన్నీ ఆగిపోతాయని స్పష్టం చేశారు. బీజేపీ వీటన్నిటినీ ఆపేస్తుందన్నారు. అలాగే ఢిల్లీ ప్రజలు అందరికీ నెలకు రూ.25 వేల ఖర్చు పెరిగిపోతుందన్నారు. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సర్కారు బడులు ఎలా ఉన్నాయో అందరికీ తెలుసన్నారు. అలాగే ఉచితంగా 24 గంటల కరెంటు ఇస్తుందో లేదో కూడా తనకంటే జనాలకే బాగా తెలుసని చెప్పారు. బీజేపీ ప్రయోజనాల గురించి కాకుండా.. బీజేపీ మద్దతుదారులు తమ కుటుంబాల గురించి ఆలోచించాలని సూచించారు. వారంతా ఆ పార్టీని వీడినా, వీడికపోయినా ఓట్లు మాత్రమే ఆమ్ ఆద్మీ పార్టీకి వేసి గెలిపిస్తే ఢిల్లీ అభివృద్ధికి సాయం చేసిన వారు అవుతారన్నారు. ఇదంతా ఇలా ఉండగా.. ఢిల్లీలో ఫిబ్రవరి 5వ తేదీన అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. అలాగే 8వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. మొత్తం 70 స్థానాలు ఉన్న ఈ అసెంబ్లీ ఎన్నికల్లో.. ఆమ్ ఆద్మీ పార్టీ ఈసారి ఎన్ని స్థానాలు దక్కించుకుంటుందో చూడాలి మరి.

## ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్.. 8 మంది మావోయిస్టులు మృతి

ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఉదయం నుంచి భీకర కాల్పులు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే తాజా ఎన్‌కౌంటర్‌లో ఇప్పటివరకు 8 మంది నక్సల్స్ మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

మావోయిస్టులను లేకుండా చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. హామీ ఇచ్చినప్పటి నుంచి.. నక్సల్స్‌కు వరుసగా భారీ ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. నక్సల్స్ ఏరివేతలో భాగంగా కూంబింగ్ ఆపరేషన్లు చేస్తున్న పోలీసులు, భద్రతా బలగాలు.. మావోయిస్టులకు ఎప్పటికప్పుడు షాక్ ఇస్తున్నాయి. ఇటీవలి కాలంలో ఛత్తీస్‌గఢ్ అడవుల్లో తరచూ సెక్యూరిటీ ఫోర్స్, నక్సల్స్‌కు మధ్య జరుగుతున్న ఎన్‌కౌంటర్‌లలో పదుల సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందారు.

ఈ నేపథ్యంలోనే తాజాగా మరోసారి నక్సల్స్, భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. బీజాపూర్ జిల్లాల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 8 మంది మావోయిస్టులు చనిపోయినట్లు అధికారులు తెలిపారు. బీజాపూర్ జిల్లాలోని గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అటవీ ప్రాంతంలో శనివారం ఉదయం భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్‌కు వెళ్లాయి. ఈ క్రమంలోనే అడవుల్లో నక్కి ఉన్న మావోయిస్టులు ఒక్కసారిగా కాల్పులు జరిపినట్లు బీజాపూర్ పోలీసులు వెల్లడించారు.

ఈ నేపథ్యంలోనే ఎదురుకాల్పులు చోటు చేసుకోగా.. ఆ కాల్పుల్లో 8 మంది నక్సల్స్ చనిపోయినట్లు పేర్కొన్నారు. ఈ ఘటన తర్వాత ఆ ప్రాంతంలో ఇంకా ఎవరైనా మావోయిస్టులు ఉన్నారా అనే కోణంలో భద్రతా బలగాలు, పోలీసులు భారీ సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.

# భూభ్రమణం చూశారా?

భూమి తనచుట్టూ తిరగడాన్ని భూభ్రమణం.. సూర్యుడి చుట్టూ తిరగడాన్ని భూపరిభ్రమణం అంటాం. అయితే, వీటిని మనం నేరుగా చూడలేం. దీని ఆధారంగానే రోజు, నెల, సంవత్సరం అనేది నిర్ణయించారు. కానీ, భూమి అక్షం ఓవైపునకు వంగి ఉండి.. సూర్యుడి చుట్టూ తిరుగుతుంది. దీనిని భారతీయ శాస్త్రవేత్త అద్భుత దృశ్యాలను వీడియో తీశారు. ఇందుకు ఆయన చాలా సవాళ్లను ఎదుర్కొన్నారు. లడఖ్‌లో భూమి తిరుగుతున్న వీడియోను టైమ్‌లాప్స్‌లో ఆయన బంధించడం గమనార్హం..

భూమి తనచుట్టూ తాను తిరుగుతూ సూర్యుడి చుట్టూ తిరిగుతుందని తెలుసు. దీనినే భూభ్రమణం.. భూపరిభ్రమణం అంటారు. అయితే, ఇవి మన కంటికి కనిపించవు. కానీ, భారతీయ ఖగోళ శాస్త్రవేత్త డోర్జే అంగ్‌చుక్ (%ణశీతీయవ ూఅస్త్రఎష్ట్రబఎ%) భూభ్రమణానికి సంబంధించిన అద్భుత దృశ్యాలను వీడియో తీశారు. లడఖ్‌లో భూమి భ్రమిస్తున్న వీడియోను టైమ్‌లాప్స్‌లో ఆయన బంధించారు. హాన్లేలోని ఇండియన్ ఆస్ట్రోనామికల్ అబ్జర్వేటరీ (ఐఐఏ) ఇంజినీర్-ఇన్‌ఛార్జిగా అంగ్‌చుక్ పనిచేస్తున్నారు. 24 గంటల పాటు టైమ్‌లాప్స్‌ను ఉపయోగించి ఆయన ఈ వీడియో తీశారు.

**మొబైల్ సెటప్‌ను మార్గనిర్దేశం చేసే ్ర టాకర్‌తో ప్రతికూలతను అధిగమించి చివరకు సజావుగా సంగ్రహించాను... అయినప్పటికీ, పోస్ట్‌ప్రాసెసింగ్ సవాళ్ల తప్పలేదు.. ఫ్రేమింగ్‌లో వ్యత్యాసం కారణంగా క్రాప్ చేయాల్సి వచ్చింది.. చివరికి ఆ ప్రయత్నం విలువైంది' అని చెప్పారు.**

ఈ మొత్తాన్ని ఒక నిమిషం వీడియోగా మార్చి సోషల్ మీడియాలో షేర్ చేయడంతో ప్రస్తుతం ఇది వైరల్ అవుతోంది. ఈ వీడియోలో భూమి ఏలా తిరుగుతుందో స్పష్టంగా కనిపిస్తోంది. అంగ్‌చుక్ మాట్లాడుతూ.. నక్షత్రాలు నిశ్చలంగా ఉంటే, భూమి పరిభ్రమిస్తూ ఉంటుందని తెలిపారు. వీడియోలో బంధించడానికి చాలా ఇబ్బందులు పడినట్లు పేర్కొన్నారు. ఇది నా ఓర్పు, సహనాన్ని పరీక్షించిందని చెప్పారు. "మొదట్లో ఓరియన్‌ను ఫ్రేమ్‌లో బంధించాలని భావించాను... కానీ అది ఆకాశంలో 4 అక్షాంశాల ఎత్తులో ఉంది... విపరీతమైన చలి మరింత కఠినతరం చేసింది.. బ్యాటరీ ఛార్జింగ్ వేగంగా తగ్గిపోయింది..." అని తెలిపారు. 'కెమెరా స్టోరేజ్, బ్యాటరీ వైఫల్యం, టైమర్ పనిచేయకపోవడం వంటి అనేక సవాళ్లతో నాలుగు రాత్రుల పాటు కఠిన పరిస్థితులను ఎదుర్కొన్నాను.. ప్రతి సందర్భంలోనూ అవాంతరం ఏర్పడింది.. ఒకదశలో విరమించుకోవాలని నిర్ణయానికి వచ్చాను కూడా.. భ్రమణం, మొబైల్ సెటప్‌ను మార్గనిర్దేశం చేసే ట్రాకర్‌తో ప్రతికూలతను అధిగమించి చివరకు సజావుగా సంగ్రహించాను... అయినప్పటికీ, పోస్ట్‌ప్రాసెసింగ్ సవాళ్ల తప్పలేదు.. ఫ్రేమింగ్‌లో వ్యత్యాసం కారణంగా క్రాప్ చేయాల్సి వచ్చింది.. చివరికి ఆ ప్రయత్నం విలువైంది' అని చెప్పారు.

భూ భ్రమణం గురించి విద్యార్థులు సులువుగా అవగాహన చేసుకునేలా వీడియో రూపొందించాలని వచ్చిన అభ్యర్థన మేరకు ఈ ప్రాజెక్ట్ చేపట్టినట్లు అంగ్‌చుక్ పేర్కొన్నారు. లడఖ్‌లోని విపరీతమైన శీతల వాతావరణం వల్ల వీడియో చిత్రీకరిస్తున్న నాలుగు రాత్రుల్లో పలుమార్లు బ్యాటరీ వైఫల్యాలు, టైమర్ పని చేయకపోవడం వంటివి ఎదుర్కొన్నా.... కానీ ఎలాగైనా వీడియో రూపొందించాలనే ఆలోచనతో ముందుకు వెళ్లానని ఆయన అన్నారు. లడఖ్‌లో అతి శీతల వాతావరణం వల్ల కెమెరాలు, బ్యాటరీలు కూడా పనిచేయడానికి మొరాయించాయని అంగ్‌చుక్ తెలిపారు. కానీ, ఈ సవాల్‌ను అధిగమించాలని నిర్ణయించుకుని పట్టుదలతో వెళ్లడంతో సాధ్యమైందని ఆయన వివరించారు. ఇక, సోషల్ మీడియాలో వీడియోను షేర్ చేయడంతో ప్రస్తుతం ఇది వైరల్‌గా మారింది. వీడియోను చూసిన నెటిజన్లు ఆయన పనికి ఫిదా అవుతున్నారు.

## వీధికుక్కపై యువకుడి అత్యాచారం..

కామవాంఛ ఎక్కువై పలువురు పురుషులు అనేక దారుణాలకు ఒడిగడుతున్నారు. కళ్లకు ఏం కనిపించినా దానిపై పడుతూ పడక సుఖాన్ని పొందుతున్నారు. తాజాగా ఓ యువకుడుకి శృంగార కోరికలు ఎక్కువ కాగా.. దొరికిన వీధి కుక్కపైనే అత్యాచారానికి పాల్పడ్డాడు. అర్ధరాత్రి రైల్వే స్టేషన్‌లో శునకాన్ని పట్టుకుని సుఖం పొందాడు. ఇంతలోనే ఓ వ్యక్తి అటుగా వెళ్లగా ఈ దారుణం బయట పడింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. మహారాష్ట్రలోని ముంబై నగరంలో ఉన్న బోరివాలి రైల్వే స్టేషన్‌లో దారుణం జరిగింది. జనవరి 29వ తేదీ వేకువజామున 2 గంటలకు ఓ యువకుడికి శృంగార కోరికలు ఎక్కువ కాగా.. వాటిని తీర్చుకోవడానికి చాలానే ప్రయత్నాలు చేశాడు. కానీ కామ వాంఛను ఆపుకోలేక.. చివరకు 3 గంటలకు ఓ వీధి కుక్కపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఎవరూ లేని ఫూటోవర్ బ్రిడ్జిపై కుక్కను పట్టుకుని రేప్ చేశాడు. ఈ రాక్షస క్రీడ జరుపుతుండగా... వీధి శునకం విపరీతమైన కేకలు పెట్టింది. ఆ శబ్దాలు విన్న ఓ వ్యక్తి.. అటుగా వెళ్లాడు. విషయం గుర్తించి వెంటనే ఫోన్ తీసి వీడియో తీయడం ప్రారంభించాడు. అలా దగ్గరకు వెళ్తూ ఏం చేస్తున్నావని ప్రశ్నించగానే.. వెంటనే పైకి లేచి ప్యాంటు వేసుకున్నాడు. ఏమీ లేదంటూనే నడుస్తూ వెళ్లిపోయాడు. మరోవైపు కుక్క అక్కడి నుంచి తప్పించుకుపోయింది. ఈ వీడియో తీసిన వ్యక్తి దీన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. రైల్వే స్టేషన్ సమీపంలోనే ఇంత దారుణం జరిగిందని వివరించాడు. ఈ వ్యక్తి ఎవరికైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు అప్పగించమంటూ చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. చివరకు జంతువులను కూడా వదల్లేకపోతున్న ఇలాంటి పశువులకు కఠిన శిక్షపడేలా చేయాలంటూన్నారు. ఆడ పిల్లలను కాపాడుకోవడమే కష్టంగా మారిందంటే.. జంతువులకూడా కాపాడుకోవాల్సిన పరిస్థితి తీసుకువస్తున్నారంటూ మరికొంత మంది తమ మనసులోని భావాలను కామెంట్ల రూపంలో వెల్లడిస్తున్నారు.

# ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం ప్రారంభం

### రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ ప్రో. డా. బంగారి స్వామి

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 01 (జనంసాక్షి) :**

ఉత్తర తెలంగాణ జిల్లాలో ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ సంతాన సాఫల్య కేంద్రమైన రజిని ఫెర్టిలిటీ సెంటర్లో శ్రీ లక్ష్మీ మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతి ఏటా నిర్వహించే ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని ఘనంగా ప్రారంభించడం జరిగింది. దానిలో భాగంగా శనివారం రోజు రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత ప్రో. డాక్టర్ బంగారి స్వామి వారి సతీమణి రజనీ ఫెర్టిలిటీ సెంటర్ చైర్ పర్సన్, సీనియర్ ఇన్ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డా.బంగారు రజని ప్రియదర్శిని జ్యోతి ప్రజ్వలన ద్వారా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డా.రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ... సుమారు రెండు లక్షల రూపాయలు వరకు ఖర్చు అయ్యే సంతాన సాఫల్య వైద్యానికి ఈ క్యాంపులో నమోదు చేసుకున్న దంపతులకు కేవలం రూ.1,49,999 లకు మాత్రమే అందించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపు 1/02/2025 నుండి 28/02/2025 వరకు నిర్వహిస్తున్నామని, దీనిలో నమోదు చేసుకున్న వారి నుండి లక్కీ డ్రా ద్వారా పది మంది దంపతులను ఎంపిక చేసి వారికి ఉచితంగా ఐవిఎఫ్ చికిత్సను అందించడం జరుగుతుందన్నారు. ఈ విధంగా గత 4 సంవత్సరాలుగా ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని భవిష్యత్తులో కూడా ప్రతి ఏడు నిర్వహిస్తామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశ ముఖ్య అతిథి రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ ప్రో.డా.బంగారి స్వామి మాట్లాడుతూ... తన తల్లిగారైన కీ.శే.బంగారి లక్ష్మి స్మారకార్థం ప్రతి సంవత్సరం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని దాంట్లో భాగంగా ఉచిత కీలు మార్పిడి వైద్య శిబిరం కూడా వచ్చే ఏప్రిల్ నెలలో ఏర్పాటు చేస్తామన్నారు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయినా కూడా మా అందరినీ ఉన్నత విద్యవంతుల్ని చేయడంలో మా తల్లి పాత్ర మరువలేనిదని, మాకు మంచి విలువలతో కూడిన విద్యా బుద్ధులను మాకు నేర్పించడం ఆమె చలవే అన్నారు. మా జీవితం పూర్తిగా వైద్య సేవకే అంకితం అన్నారు. వైద్య రంగంలో వచ్చే ప్రతి ఆధునిక మార్పులను తాము ఎప్పటికప్పుడు గమనిస్తూ పేషెంట్లకు ఎప్పటికప్పుడు తగిన మార్పుల ద్వారా ఆధునిక వైద్య విధానాలు అమలు చేయడంలో ఉత్తర తెలంగాణలోనే రెనే హాస్పిటల్స్ ముందుంటాయని అన్నారు.

ఈ కార్యక్రమం లో మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్రా చారి, సీనియర్ ఫీజేషియన్ డా.నిఖిల్ లక్ష్మణ్, క్రిటికల్ కేర్ వైద్యులు డా.కృష్ణారెడ్డి, హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ రావు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్ లతో పాటు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారమిత హెరిటేజ్"లో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ప్రాజెక్టుల ఎగ్జిబిషన్

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 01 (జనంసాక్షి) :**

స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో శనివారం రోజు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ ను పారమిత విద్యాసంస్థల అధినేత డా. ఇ. ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాగంగా 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న 400 మంది విద్యార్థులచే చిత్రీకరించిన 280ఆర్టులు, 125 క్రాఫ్టులు మెత్తం 405 కళాకృతులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఇస్రో చంద్రయాన్ 3 కల్చరల్ హెరిటేజ్, జంతు సంరక్షణ, ప్రకృతి పర్యావరణము క్రాఫ్టుల ప్రాజెక్టులు ఎంతగానో ఆకట్టుకున్నాయని పారమిత పాఠశాలల చెర్మన్ మాట్లాడుతూ... మాటలతో వ్యక్త పరచలేని భావాలను ఆర్ట్, క్రాఫ్ట్ ల ద్వారా సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందించారు. అదేవిదంగా, తల్లిదండ్రలకు చిత్ర లేఖనం పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ ఎగ్జాబిషన్ చాలా మంది, తల్లిదండ్రు వీక్షించారు. ఈ కార్యక్రమ్లో పారమిత విద్యా సంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, వి.యు.యం. ప్రపాద్, టి, ఎస్. వి. రమణ, కె హన్మంతరావు, ప్రిన్సిపాల్, గోపిక్రిష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### రైతు, ఎంఎస్ఎంఈ , ఉద్యోగస్తులు, మధ్యతరగతివర్గాలకు ప్రాధాన్యత

**బిజెపి సీనియర్ నాయకులు పి. సుగుణాకర్ రావు**

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 01(జనంసాక్షి) :**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ.. రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల రుణ పరిమితి 5 లక్షల వరకు పెంపు, 7.7 కోట్ల కొత్త కిసాన్ క్రెడిట్ కార్డులు ఇవ్వడం, పప్పు దినుసుల కొనుగోలు, జాతీయ పత్తి కమిషన్ ఏర్పాటు, పండ్లు, కూరగాయలకు నూతన పథకం, అదికోత్పత్తి వంగడాల పరిశోధనకు ప్రాధాన్యత రైతులకు లాభం చేకూర్చనున్నాయని బీజేపీ సీనియర్ నాయకులు పి.సుగుణాకర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... సోలార్ విద్యుత్, తదితర రంగాలకు ప్రాధాన్యతనిస్తూ.. మరో ప్రధాన రంగమైన ఎం ఎస్ ఎం ఈ కీ అనేక ప్రోత్సాహకాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఉద్యోగస్తులు, మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఆదాయ పన్ను 12 లక్షల వరకు పెంచడం పెద్ద ఊరట ఆని మౌలిక రంగాలైన రైల్వే, రోడ్లు, విమానాశ్రయాల విస్తరణకు ప్రాధాన్యత, స్టార్ట్ అప్ కంపెనీలకు రాయితీలు, భీమా రంగంలో ఎఫ్డిఐ పరిధి పెంపు లాంటి అనేక కొత్త పథకాల ద్వారా దేశం అభివృద్ధి వైపు ప్రయాణించనుందని బీజేపీ సీనియర్ నాయకులు పోల్సాని సుగుణాకర్ రావు తెలిపారు.

# నీటి సరఫరా పరిశీలనకు స్పెషల్ డ్రైవ్

### కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాల్లో అధికారుల బృందం తనిఖీలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 01 (జనంసాక్షి)**

రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఇటీవల జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీఓలు, మిషన్ భగీరథ అధికారులతో శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఆయా గ్రామాల్లో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి, ఎన్ని నల్లా కనెక్షన్లు ఉన్నాయి, నీటి సరఫరాపై ఆరా తీశారు. వేసవి కాలం దృష్యా జిల్లాలోని అన్ని గ్రామాల్లో నీటి సరఫరాను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించాలని, ఈ మేరకు ఆయా మండలాల వారీగా పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ అధికారులతో ఒక బృందాన్ని వేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 1వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో నీటి సరఫరాను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని షెడ్యూల్ విడుదల చేశారు. అధికారుల బృందం సమస్యలను గుర్తించి, వాటిపై నివేదిక అందజేయాలని సూచించారు. దీంతో రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తుగా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్ళేలా కార్యాచరణ కలెక్టర్ సిద్ధం చేయనున్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగింది

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.**

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 01(జనంసాక్షి) :**

కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని, ప్రభుత్వం పంపించిన నివేదికలను కేంద్రం పెడచెవిన పెట్టిందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ నుంచి ఎనిమిది మంది బిజెపి ఎంపీలు, అందులో ఇద్దరు కేంద్ర మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ బడ్జెట్లో ప్రత్యేక నిధులు ఏమీ లేవని మండిపడ్డారు. నిర్మల సీతారామన్ తెలుగు బిడ్డ అయి ఉండి అందులోనూ దేశం అంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులు అని తెలుగు పద్యం చదివితే తాము ఆనందపడ్డామని కానీ క్షణాల్లోనే ఆనందాన్ని ఆవిరి చేశారని నరేందర్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు మాత్రమే బడ్జెట్లో అధిక నిధులు కేటాయించడం బిజెపికి ఆనవాయితీగా మారిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరుపైన కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఇప్పటికైనా కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు రాష్ట్రానికి రావలసిన నిధులపై దృష్టి పెట్టాలని కోరారు.

# ముగిసిన తెలంగాణ రాష్ట్ర పోలీసు క్రీడా పోటీలు

### ముఖ్యఅతిథిగా హాజరైన డిజిపి డాక్టర్ జితేందర్.

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 01(జనంసాక్షి) :**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంగా గత నాలుగు రోజులుగా జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడా పోటీలు కరీంనగర్ పోలీసు కమిషనర్ పరేడ్ గ్రౌండ్ లో శనివారం నాడు ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ హాజరయ్యారు. ముగింపు కార్యక్రమానికి విచ్చేసిన డీజీపీకి కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ సాయుధ బాల గౌరవ వందనం సమర్పించారు. ఇటీవలే ఆధునికరించిన పరేడ్ గ్రౌండ్ ను ప్రారంభించారు. అనంతరం క్రీడల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఇటీవల పోలీసు పరంగా జాతీయస్థాయిలో జరిపిన ఒక సర్వే ప్రకారం జాతియ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర పోలీసులు ముందంజలో ఉన్నారని అంతేకాకుండా ఇటీవలే జరిగిన ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్ పోటీలందు తెలంగాణ పోలీసులు మొదటి స్థానంలో నిలిచారన్నారు. రానున్న రోజుల్లో కూడా జాతీయస్థాయిలో జరిగే క్రీడల్లో తెలంగాణ పోలీసులు మొదటి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. అందుకుగాను జాతీయస్థాయిలో క్రీడల్లో పోటీపడి, తెలంగాణ రాష్ట్ర పోలీసులు పదమస్థానం సాధించేలా కృషి చేయాలన్నారు. ఇకమీదట ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్ర పోలీసులకు క్రీడా పోటీలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఐజిపి స్పోర్ట్స్ తెలంగాణ రమేష్ రెడ్డి మాట్లాడుతూ... ఈ పోటీల్లో 2380 మంది క్రీడాకారులు పాల్గొనగా, అందులో 296 మంది మహిళలు కాగా, 12 మంది ఐపీఎస్ అధికారులు సైతం పాల్గొన్నారు. గతంలో పోలీసులందరిలో ఒక శాతం మాత్రమే క్రీడల్లో పాల్గొనేవారు అని ఈసారికి డిజిపి చొరవతో మూడు శాతానికి శాతానికి పెరిగిందన్నారు. ఈసారి నిర్వహించిన 28 క్రీడాంశాల పోటీల్లో మొత్తం 236 బంగారు పతకాలు, 236 వెండి పథకాలు, 396 కాంస్య పతకాలను వివిధ విభాగాలు, ఉపవిభాగాలలో క్రీడాకారులు గెలుచుకున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీసు విభాగంలో క్రీడల్లో ఆసక్తి ఉన్నవారందరినీ సమీకరించి

క్రీడా పోటీలు నిర్వహించినందుకు రాష్ట్ర డీజీపీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజిపి రమేష్ రెడ్డి ఐపీఎస్, ఐజిపి మల్టీ జోన్ వన్ చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ , కోఆర్డినేషన్ డీఐజీ గజరావు భూపాల్ ఐపీఎస్ , కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఐపీఎస్ , కరీంనగర్ రూరల్ ఏసిపి,

ఏఎస్పి శుభం ప్రకాష్ ఐపీఎస్ , ప్రొబెషనరీ ఐపీఎస్ వసుంధర, కరీంనగర్ అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు, సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రీడా దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 01 (జనంసాక్షి) :**

స్థానిక జగిత్యాల రోడ్ లోని వివేకానంద రెసిడెన్షియల్ ( సీబీఎస్ఈ) పాఠశాలలో క్రీడా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా గసిరెడ్డి జనార్దన్ రెడ్డి (జనరల్ సెక్రటరీ తెలంగాణ జూడో అసోసియేషన్), వి.(శ్రీనివాస్ గౌడ్ (డిస్ట్రిక్ యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్), ప్రముఖ రచయిత, ప్రొఫెసర్ గంధ్ర లక్ష్మణరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీడాకారుల మధ్య స్నేహ సంబంధాలను పెంపొందిం చేందుకు క్రీడలు దోహదపడతా యన్నారు. క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని, భవిష్యత్తు గెలుపు ఓటములను సమానంగా స్వీకరిం చే స్ఫూర్తి లభిస్తుందన్నారు. క్రీడలు విద్యలోకి అంతర్భాగమని, ప్రతి విద్యార్థి క్రీడల్లో చురుగ్గా పాల్గొని శారీరక, మానసిక ఆనందాన్ని, ఆరోగ్యాన్ని పెంపొం దించుకో వాలని ప్రతి ఒక్కరూ పెద్దవారిపట్ల గౌరవభావంతో మెలగాలని తెలియజేశారు. అనంతరం వివిధ రకాల శకటాల ప్రదర్శనలు నిర్వహించారు. అందులో కృత్రిమ మేధస్సు, సుస్థిరాభివృద్ధి, 2024 లో భారతదేశం సాధించిన విజయాలు, కరీంనగర్ పట్టణ గొప్పతనాన్ని తెలియజేసే శకటాల ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయన్నారు. అనంతరం పోటీల విజేతలకు అతిథులు బహుమతులను ప్రధానం చేశారు. విద్యార్థుల ఆటల ప్రదర్శనలు అందరినీ మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమం లో పాఠశాల చైర్మన్ డాక్టర్ పొల్సాని సుధాకర్ రావు, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ టి. లలితా కుమారి, ప్రిన్సిపాల్ రేణుక బలివాడ పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయమేది..?

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**

పార్లమెంట్ లో శనివారం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, బీహార్ లో ఎన్నికల కోసమే బీజేపీ ఈ బడ్జెట్ కేటాయింపులు చేసిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విమర్శించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలుగు మహిళ అయిన నిర్మలా సీతరామన్ కేంద్రంలో వరుసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశ పెట్టిందని, తెలుగు వారి కోడలు అయి ఉండి కూడా నిర్మలమ్మ తెలంగాణపై ప్రేమ చూపలేదని అన్నారు. తెలంగాణకు ఎన్నికల సమయంలో ప్రధాని, బీజేపీ నాయకులు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు . ముఖ్యంగా రైల్వే ప్రాజెక్టులు, విభజన హామీలు, పాలమూరు, రంగారెడ్డి నీటి పారుదల ప్రాజెక్టుల జాతీయ హోదా, బయ్యారం కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం లాంటి అనేక ప్రాజెక్టులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని బీజేపీ ఇలాంటి వివక్ష చూపడం సరికాదని ఆయన అన్నారు.

**బీహార్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే ఈ బడ్జెట్.. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

# ఉగాది లోపు జర్నలిస్టులకు సీనియార్టీ ప్రకారం ఇందిరమ్మ ఇల్లు ఇస్తా

### ఐజేయు డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట, ఫిబ్రవరి 1 (జనం సాక్షి) :**

ఉగాది లోపు జర్నలిస్టులకు సీనియార్టీ ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఎమ్మెల్యే మాధవరెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐజేయు రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కోదాటి గోపాలకృష్ణ అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు రామచందర్ చేతుల మీదుగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో కాలం నుండి జర్నలిస్ట్ లు రంగంలో పనిచేస్తూ ఏలాంటి జీతభత్యం లేకుండా పనిచేస్తున్నజర్నలిస్టులకు ఉగాది లోపు ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తానని హామీ ఇచ్చాడు. మొత్తం మూడు విడతల ప్రకారం కేటాయిస్తానని అన్నారు కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పట్టా దుర్గాప్రసాద్. ఉపాధ్యక్షులు జనస్వామి. కార్యవర్గ సభ్యులు బొమ్మగాని సతీష్ .మరియు జిల్లా నాయకులు పెరుమాండ్ల మధుసూదన్, కలికోట శ్రీధర్, కందుల శ్రీధర్, ఎండి బాబర్, నిమ్మకాయల నరేష్ ,తరాల రవితేజ, కుక్కమూడి గణేష్ ,సత్యనారాయణ, శీలం రమేష్. మోహన్,కిరణ్,జగదీష్,అమరేందర్, స్వామి,ప్రశాంత్,ప్రసాద్ రెడ్డి, ,రాజు హరిప్రసాద్, చంద్ పాషా,శ్రీనివాస్,సోమేశ్వర్, మోహన్ , మురళి. సునీలు. కుమారు. వికాస్,తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

**జీఎంపీఎస్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ**

**ప్రతి సొసైటీ కి పశుగ్రాసం కోసం 10 ఎకరాల భూమి కేటాయించాలి**

**పెద్దవంగర, ఫిబ్రవరి 01(జనం సాక్షి)**

: గొర్రెల మేకల పెంపకదారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జీఎంపీఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో గొర్రెల, మేకల పెంపకం దార్ల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ని మండల కమిటీతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ రెండో విడత గొర్రెల పంపిణీ నగదు బదిలీ చేయాలని, పశు వైద్యశాలలో ఖాళీలను గుర్తించి గొల్ల కురుమలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సొసైటీలకు ఎన్నికలు నిర్వహించాలని, గొర్రెలు మేకల పశుగ్రాసం కోసం ప్రతి గ్రామంలో సొసైటీకి 10 ఎకరాల భూమి ప్రభుత్వం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన గొల్ల కురుమలకు వృద్ధాప్య పెన్షన్ అందించాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొల్ల కురుమలకు రూపాయలు 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలన్నారు. యాదవులు ఐక్యతగా ఉంటూ అన్ని రంగాలలో రాణించాలని, త్వరలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలలో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మనబోయిన యాకయ్య, సంఘం మండల అధ్యక్షుడు కేశబోయిన మల్లయ్య, మండల ప్రధానకార్యదర్శి కందుల బుచ్చన్న, ఉపాధ్యక్షులు కందుల శ్రీశైలం, కోశాధికారి కుమ్మరి రామ్మూర్తి, ముఖ్యసలహాదారులు కసరబోయిన కుమారస్వామి, కూకట్ల వీరన్న,ఎరసాని రామ్మూర్తి, ఆవుల మహేష్, భారీ విక్రమ్,సలహాదారులు నిమ్మల వీరన్న, ఊడుగుల రమేష్, కందుల యాకరాజు, పల్లె కొమురయ్య, ఉడుత వెంకన్న, గజ్జి వేణు, సోమయ్య, వెంకన్న మొదలగు వారు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరు

**పరకాల, ఫిబ్రవరి 1 (జనం సాక్షి)**

: సోషల్ మీడియా సెంటర్ ద్వారా ఫేక్ న్యూస్ క్రియేట్ చేసి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పరకాల ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అంచలవారిగా ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తూ, అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు.ప్రజలు ఫామ్ హౌస్ పాలన- గడిల పాలన కోరుకోవడం లేదని ప్రజాపాలన ఇందిరమ్మ రాజ్యాన్ని కోరుకుంటున్నారని, తమ ప్రభుత్వ పాలనను చూసి ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని తెలిపారు.అర్హత ఉన్న ప్రతి వర్గానికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని, పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు కూడా ఇవ్వలేని వారికి మాట్లాడే అర్హత లేదన్నారు.బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా సెంటర్లు పెట్టి ఫేక్ న్యూస్ క్రియేట్ చేసి ప్రచారం చేస్తున్నారని, వారి మోసపూరిత మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి రాలేదని, ప్రతిపక్ష నేతగా ఏడాది నుండి అసెంబ్లీ చూడలేదని, దళితుడిని సీఎం చేస్తానని మాట తప్పారని, కెసిఆర్ కుమార్తె కవితపై ఇప్పుడు మరో లిక్కర్ ఆరోపణలు రావడంతో వారి అంశాలు పక్క దారి పట్టించేలా మాట్లాడుతున్నారని అన్నారు. కుటుంబ కలహాలతో రైతు ఆత్మహత్య చేసుకుంటే,మా ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు అని, టిఆర్ఎస్ నాయకులు శవ రాజకీయాలు చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శించే నైతిహా హక్కు లేదన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో 16 సీట్లు వస్తాయని ప్రచారం చేసుకున్నారని, కనీసం ఒక్క సీటు కూడా గెలవకపోవడం,7 స్థానాల్లో డిపాజిట్లు రాకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ తక్కల్లపల్లి స్వర్ణలత, పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో హామీలను అమలు చేస్తుంది స్థానిక ఎన్నికల తర్వాత కెసిఆర్ దేశం విడిచి వెళ్లిపోతారు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కిసాన్ పరివర్ సీఈవో డాక్టర్ వివేక్

**మహబూబాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 01(జనం సాక్షి):**

మానుకోట జిల్లాలో దైవ కృపా అనాథ పిల్లలకు వారం రోజులు కింద మాట ఇచ్చారు. శనివారం తన ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న డాక్టర్ వివేక్. పూటకో మాట మాట్లాడే రాజకీయ నాయకులు ఉన్న ఈ రోజుల్లో కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్ తన వంతుగా 50 కింటాల బియ్యాన్ని పంపిణీ చేశారు. అదేవిధంగా మూడు నెలలు టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేసిన డాక్టర్ వివేక్. ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఎలాంటి సహాయం కావాలన్నా చేస్తానని హామీ ఇచ్చారు. అనాథ పిల్లలతో కలిసి భోజనం చేసి వారికి తో రెండు గంటలపాటు గడిపారు. ఈ సందర్భంగా సీఈవో డాక్టర్ వివేక్ మాట్లాడుతూ ఎన్ని జన్మలెత్తినా మీకు సహాయం చేసే గుణం నాకు దేవుడు ప్రసాదించాలని కోరుకుంటా..!. నేను బతికున్నంత కాలం అనాథ పిల్లలకు అండగా ఉంటా. ఈరోజు నుంచి మీరు నా కుటుంబ సభ్యులు, అదేవిధంగా ఉచిత టైలరింగ్ పూర్తి చేసుకున్న వారికి ప్రభుత్వంతో మాట్లాడి, టైలరింగ్ నేర్చుకున్న వారితో ఆన్లైన్ చేపించి కుట్టుమిషన్లు వచ్చే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎంత కష్టకాలంలోనైనా అనాథ పిల్లల్ని తక్కువ చేర్చుకొని సేవ చేస్తున్న బానోత్ లోకేష్ ను అభినందించి, శాలువాతో సన్మానించారు.

దైవ కృప అనాథ ఆశ్రమ వ్యవస్థాపకులు బానోత్ లోకేష్ మాట్లాడుతూ ఆపదలో ఆపద్బాంధవుడు, జనహృదయనేత డాక్టర్ వివేక్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్ ని ఉచితంగా టైలరింగ్ నేర్చుకున్న మహిళలు మరియు దైవ కృప అనాథ పిల్లల ఆశ్రమ వ్యవస్థాపకులు బానోతు లోకేష్ లు కలిసి సన్మానించారు.

# సీఎంఆర్ ధాన్యం నిల్వకు ఆరేపల్లి గోదాం

**పరకాల, ఫిబ్రవరి 1 (జనం సాక్షి)**

: సీఎంఆర్ ధాన్యం నిల్వకు పరకాల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ఆరేపల్లి గోదాం వినియోగిస్తున్నామని జిల్లా సివిల్ సప్లై మేనేజర్ రాములు వెల్లడించారు. శనివారం పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి గోదాములో ఉన్న నిల్వను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం డిఎం రాములు మాట్లాడుతూ భూపాలపల్లిలో గోదాములు అందుబాటులో లేనందున 5000/ మెట్రిక్ టన్నులు టన్నులు సామర్థ్యం గల ఆరేపల్లి గోదాములు సిఎంఆర్ ధాన్యాన్ని నిలువ చేయడం జరుగుతుందని వెల్లడించారు. జిల్లాకు ఇక్కడి నుండే సన్న బియ్యం రవాణా చేస్తామని పేర్కొన్నారు. అనంతరం పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి , వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ హమాలీల కు నిల్వ ఉన్న బస్తాలను ఎత్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొమ్మకంటి రుద్రమదేవి, కార్యదర్శి జీవన్ కుమార్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపైనిషేధాజ్ఞలు

**అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు**

**రామగుండం సిపి శ్రీనివాస్**

**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 1 (జనంసాక్షి)**

సాధారణ పౌరులు, ప్రధానంగా మహిళలుఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలోనిమంచిర్యాల జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్ననిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఒకప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యంప్రియులు పొల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలుతీసుకున్నామని తెలిపారు . మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతోమాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకుఇబ్బందిగా పరిణమి దని,మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు పొడగిస్తూనిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-02-2025 నుండి 01-03-2025 వరకుకొనసాగుతాయని అన్నారు. నిబంధనలను అనుసరి ంచి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు. డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లోఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామనిఅన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాలసందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్స్ వినియోగిస్తున్నారని అయితేవివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలనిసూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో నిబంధనలుఉన్నాయని పేర్కొన్నారు. నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపైచట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నేలకొరిగిన బహుజన కెరటం చెప్యాల ప్రభాకర్

**మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి..**

**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :**

నేలకొరిగిన బహుజన కెరటం చెప్యాల ప్రభాకర్ అని మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నారు. భీమదేవరపల్లి మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన బహుజన బాంధవుడు, సామాజిక విప్లవ నాయకుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ మాజీ అధ్యక్షులు చెప్యాల ప్రభాకర్ జనవరి 14న మరణించారు. ఈ విషయం తెలుసుకొని శనివారం వారి స్వగృహానికి విచ్చేసి ప్రవీణ్ రెడ్డి చెప్యాల ప్రభాకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వేముల జగదీష్ మాట్లాడుతూ చెప్యాల ప్రభాకర్,హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రతి వీధి ప్రజలను తట్టి లేపిన బహుజన మహానీయుడని అన్నారు. తను నమ్మిన సిద్ధాంతం కోసం బడుగు బలహీన ప్రజలకు అండగా ఉండి తన మాటల ద్వారా సామాజిక న్యాయం కోసం ప్రతినిత్యం పోరాడి తన కుటుంబాన్ని సైతం పక్కన పెట్టినటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచినటువంటి బహుజన అంబేద్కర్ విప్లవ నాయకుడు చెప్యాల ప్రభాకర్ అని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి,చెప్యాల ప్రకాష్,ధర్మారం గ్రామ శాఖ అధ్యక్షుడు బొక్క దావీదు, మాజీ సర్పంచ్ పప్పు పోచయ్య, కాంగ్రెస్ నాయకులు చందర్ రావు,గూడెల్లి నాగరాజు ,సల్ల కిరణ్,ఎలబాక సురేష్ ,అందే సాల్మన్ ,కాదాసు మైసయ్య,కొత్తకొండ మాజీ ఎంపీటీసీ కంకల సమ్మయ్య, కొత్తకొండ దేవస్థానం మాజీ చైర్మన్ పిడిశెట్టి కనకయ్య ,ముల్కనూరు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి 1 జనం సాక్షి)**

పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం స్థానిక సంస్థల ఎన్నిక నిర్వహణకు ముందస్తు సర్పంచ్, ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో భాగంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు ఎంపిఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.శనివారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి మాట్లాడుతూ జిల్లాలో పంచాయితీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం 317 గ్రామపంచాయతీలు 11 మండలాలు, 2754 వార్డులు, 2754 పోలింగ్ స్టేషన్స్ ఉన్నాయని, ఈ 317 గ్రామపంచాయతీలకు జరగబోవుచున్న సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో మొత్తం పురుషుల ఓట్లు 1,88,047 కు గాను స్త్రీల ఓట్లు 1,95,067 , ఇతరులు 10 ఉన్నారని, జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా సెన్సిటీవ్, హైపర్ సెన్సిటీవ్ పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, గతంలో జరిగిన పొరపాట్లను పునరావృత్తం కాకుండా చూసుకోవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశములో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా పథకాలపై ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం మాత్రమే సంబంధిత పథకాలకు అర్హులను ఎంపిక చేసి, సరైన నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో సప్లమెంటరీ ఓటర్ లిస్టు ప్రకారంగా ఫైనల్ ఓటర్ లిస్ట్ అనుసరించి మ్యాపింగ్ చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి జెడ్పి సీఈవో రాంరెడ్డి, డిపిఓ కల్పన, డిఆర్డిఓ కౌసల్య దేవి, హౌసింగ్ పీడీ గణపతి , ఎంపీడీవోలు, ఎంపీఓలు సంబంధిత మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలిచిన విజేతలకు స్పోర్ట్స్ కిట్ బహుమతులు

**చేర్యాల, ఫిబ్రవరి 01 (జనంసాక్షి)**

నెహ్రూ యువ కేంద్రం ఎన్ వై కే ఆధ్వర్యంలో అన్ని రకాల ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్గనైజర్ ఏనుగుల నితీష్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రంలోని యువత చెడు అలవాట్లు దూరంగా ఉండాలని సూచించారు. యువత క్రీడల్లో ఉన్నత స్థాయికి వెళ్లి రాష్ట్రానికి దేశానికి గౌరవాన్ని ప్రపంచానికి తెలియజేయాలని అన్నారు. క్రీడల్లో గెలిచిన వారికి స్పోర్ట్స్ కిట్, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఫిజికల్ ఎడ్యుకేషనల్ టీచర్ గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ వై కే మిత్ర బృందం కొట్టే గణేష్ దాసరి శివకుమార్,నరేష్ వెంకటేష్,ఫరీద్, తదితరులు పాల్గొన్నారు.

# భూభ్రమణాని వీక్షించగలం

**న్యూఢిలీ**: భూభ్రమణానికి సంబంధించిన అద్భుతమైన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. భారతీయ ఖగోళ శాస్త్రవేత్త డోర్జే అంగ్‌చుక్ లద్దాఖ్‌లో భూమి భ్రమిస్తున్న వీడియోను టైమ్‌లాప్స్‌లో బంధించారు. హాన్లేలోని ఇండియన్ ఆస్ట్రోనామికల్ అబ్జర్వేటరీలో ఇంజినీర్-ఇన్‌ఛార్జిగా పనిచేస్తున్న అంగ్‌చుక్.. 24 గంటల పాటు టైమ్‌లాప్స్‌ను ఉపయోగించి వీడియో తీశారు. ఈ మొత్తాన్ని ఒక నిమిషం వీడియోగా క్రోడీకరించారు. ఇందులో భూమి ఎలా భ్రమిస్తోందో స్పష్టంగా కనిపిస్తోంది. అంగ్‌చుక్ మాట్లాడుతూ.. నక్షత్రాలు నిశ్చలంగా ఉంటే, భూమి పరిభ్రమిస్తూ ఉంటుందని.. వీడియోలో బంధించడానికి చాలా ఇబ్బందులు పడినట్లు పేర్కొన్నారు. భూ భ్రమణం గురించి విద్యార్థులు సులభంగా అర్థం చేసుకోవడానికి ఉపయోగపడేలా వీడియో రూపొందించాలని తనకు వచ్చిన అభ్యర్థన మేరకు ఈ ప్రాజెక్ట్ చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. లద్దాఖ్‌లోని విపరీతమైన శీతల పరిస్థితులు ఉండడం వల్ల వీడియో చిత్రీకరిస్తున్న నాలుగు రాత్రుల్లో పలుమార్లు బ్యాటరీ వైఫల్యాలు, టైమర్ పని చేయకపోవడం వంటి ఎదురుదెబ్బలు తగిలాయని.. కానీ ఎలాగైనా వీడియో రూపొందించాలనే ఆలోచనతో ముందుకువెళ్లానని అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు హెల్ప్ డెస్క్ ద్వారా స్వీకరణ

**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 1 (జనం సాక్షి):**

కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విజ్ఞప్తి చేశారు . ప్రజావాణి కార్యక్రమం పై కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు విధుల్లో నిమగ్నమై ఉన్నందున అధికారులు ప్రజావాణికి అందుబాటులో ఉండరని తెలిపారు. ప్రజలందరూ సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ లో ప్రజావాణి దరఖాస్తులు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ఇట్టి విషయాన్ని ప్రజలందరూ గమనించి సహకరించాలన్నారు

## వేసవి విద్యుత్ డిమాండ్ మేరకు
# థర్మల్ కేంద్రాలకు బొగ్గు సరఫరా చేయాలి

- రోజుకు 2.6 లక్షల టన్నులకు తగ్గకుండా ఉత్పత్తి, రవాణా జరగాలి
- 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి
- నాణ్యత, రక్షణతో కూడిన ఉత్పత్తికి ఏరియా జీఎంలు చర్యలు తీసుకోవాలి
- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశం

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)

పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ప్రతీ రోజూ 2.6 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. రోజుకు కనీసం 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాలని, తద్వారా బొగ్గు ఉత్పత్తిని పెంచుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవి సమీపిస్తోండటంతో దేశంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని.. దీన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని ఏరియాలు కూడా ప్రణాళికాబద్ధంగా ఉత్పత్తిని పెంచాలని సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. కర్ణాటక పవర్ కార్పోరేషన్ లిమిటెడ్ నుంచి వస్తున్న డిమాండ్ మేరకు రోజుకు 11 రేకులకు తగ్గకుండా బొగ్గు సరఫరా చేయాలని, అలాగే సింగరేణి తో ఇంధన సరఫరా ఒప్పందాలు ఉన్న అన్ని విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గును సరఫరా చేయాలని స్పష్టం చేశారు. బొగ్గు సరఫరా విషయంలో రైల్వే విభాగంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. కొత్తగూడెం ఏరియా మెరుగైన ఉత్పత్తి సాధించడంపై ఏరియా అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉన్న ఏరియాలు పుంజుకొని పనిచేయాలన్నారు. బొగ్గు ఉత్పత్తి సాధనలో నాణ్యతకు, రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నాణ్యమైన బొగ్గును మాత్రమే వినియోగదారులకు సరఫరా చేయాలని, అలాగే ప్రతీ కార్మికుడు కూడా స్వీయ రక్షణ పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. నాణ్యత, రక్షణ విషయంలో ఏరియాలోని అన్ని స్థాయిల అధికారులు బాధ్యతా యుతంగా పనిచేయాలన్నారు. సమావేశంలో జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) రవి ప్రసాద్, జీఎం(సీపీపీ) మనోహర్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు పాల్గొన్నారు.

## మాకు రాజకీయాలొద్దు..
# ఇథనాల్ పరిశ్రమ రద్దే మా ఎజెండా

- ఫ్యాక్టరీ నిర్మాణం ఆపే వరకు పోరాటం
- ప్రజలందరినీ కదిలించి పోరాటం చేస్తాం : పాలమూరు అధ్యయన వేదిక డిమాండ్
- పదోరోజు దీక్షలో పాల్గొన్న గౌడసంఘం నాయకులు

దీక్షలో కూర్చున్న గౌడ సంఘం నాయకులు

**రాజోలి, ఫిబ్రవరి 01 (జనంసాక్షి) :** తమకు రాజకీయాలు వద్దని, ఇథనాలు పరిశ్రమ రద్దే మా ఏకైక ఎజెండా అని పెద్ద ధన్వాడ రైతులు, ప్రజలు తెలిపారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా పెద్ద ధన్వాడ గ్రామ శివారులో నిర్మించ తలపెట్టిన ఇథనాల్ పరిశ్రమ నిర్మాణ అనుమతులను ప్రభుత్వం బేషరతుగా రద్దు చేయాలని 10వరోజు గౌడసంఘం నాయకులు రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. పరిశ్రమ నిర్మాణం చేపట్టితే పెద్దఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విషవాయువుల వ్యర్థాలు తుంగభద్ర నదిలో కలిస్తే అలంపూర్ నియోజకవర్గం గ్రామాల ప్రజలకు భవిష్యత్‌లో తాగునీరు కూడా పూర్తిగా కలుషితమయ్యే అవకాశం ఉందని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కంపెనీ నిర్మాణాన్ని అనుమతులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏడాది కాలంగా తాము శాంతియుతంగా పోరాటం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రాజకీయాలతో తమకు సంబంధం లేదని, ఇథనాల్ పరిశ్రమ రద్దు కావడమే తమ ఎజెండా అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన గౌడ సంఘం నాయకులు పరమేష్ గౌడ్, వీరన్న గౌడ్, శ్రీనివాసులు గౌడ్, నరసన్న గౌడ్, మారెప్ప గౌడు, నాగన్న గౌడు మాణిక్య గౌడు, రామన్ గౌడు పుల్లన్న గౌడ్, భీమేష్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, గోవర్ధన్ గౌడ్, ఆంజనేయులు గౌడు బిసన్న గౌడు మరియు తిరుమలేశు, రాముడు, విష్ణు, మద్ది, మాణిక్యం,మద్దిలేటి, తిరుపతయ్య, సత్య రెడ్డి గోవిందు, శిరీష, దేవి,సరోజ, సుజాత,జయమ్మ, పద్మ, శారద, ఎంకమ్మ, రాములమ్మ,మహాదేవి, సత్యమ్మ, శశికళ దీక్షలో పాల్గొన్నారు. పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఇక్బాల్ భాష, పాలమూరు అధ్యయన వేదిక నాయకులు హనుమంతు, బహుజన రాజ్యసమితి జిల్లా అధ్యక్షులు వినోద్, కుటు కునూరు మాజీ సర్పంచ్ బీమ్ దాస్, జోగులాంబ గద్వాల జిల్లా సీనియర్ న్యాయవాది వెంకటేశ్వర్లు మద్దతు తెలిపారు.

### పాలమూరు అధ్యయన వేదిక డిమాండ్

పెద్ద ధన్వాడ ఇథనాల్ కంపెనీని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని పాలమూరు అధ్యయన వేదిక నాయకులు ఇక్బాల్ బాషా, హనుమంతు డిమాండ్ చేశారు. శనివారం రిలే నిరాహార దీక్షలో పాల్గొని వారు మద్దత్తు తెలిపారు. కంపెనీ యాజమాన్యం అబద్దాలతో ప్రజలను, ప్రభుత్వాన్ని మోసం చేస్తోందని, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కంపెనీని వ్యతిరేకిస్తూ సమీప గ్రామాలకు చెందిన గత 4 నెలలుగా పోరాటం చేస్తున్నా కంపెనీ కాలుష్యం బారినుంచి ప్రకృతిని, ప్రజలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. పెద్ద ధన్వాడ చుట్టుపక్కల ఆయా గ్రామాల ప్రజలు, రైతులు చేస్తున్న పోరాటంలో అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. కంపెనీ యాజమాన్యం ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కంపెనీని రద్దు చేయాలని, లేకపోతే ప్రజలందరినీ కదిలించి పోరాటం చేస్తామని డిమాండ్ చేశారు.

దీక్షాశిబిరంలో మాట్లాడుతున్న పాలమూరు అధ్యయన వేదిక నాయకులు

# జల్సాలకు అలవాటుపడి సైబర్ నేరాలు

- అధిక ఆశ చూపి అమాయకులకు వల
- 31మందిని అరెస్టు చేసిన పోలీసులు

**వనపర్తి, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** వనపర్తి జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఓ చిన్న జిల్లా. గ్రామీణ ప్రాంతం ఎక్కువగా ఉన్న ప్రాంతం. అలాంటి ప్రాంతం సైబర్ మోసాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. వినడానికి ఆశ్చర్యకరంగానే ఉన్నప్పట్టికీ ఇది నిజం. కొంతమంది చదువును మధ్యలో ఆపేసిన యువకులు ఈజీ మనీ, జల్సాలకు అలవాటు పడి ఏకంగా దుస్సాహసమే చేశారు. అంతేకాదు ఆ విషపు అలవాటును ఇంకొంతమందికి అంటించి అమాయక ప్రజల ధనాన్ని దోచుకుంటున్నారు. ఇటీవల వనపర్తి జిల్లాలో సైబర్ క్రైమ్ కేసుల దర్యాప్తుల్లో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. లోతుగా దర్యాప్తు చేస్తే స్థానికంగా ఉంటున్న యువతే ఈ సైబర్ క్రైమ్‌లకు పాల్పడుతున్నట్లు తేలడం పోలీసులను ఆశ్చర్యానికి గురిచేసింది. వనపర్తి జిల్లా కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు, తండాల యువత ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. వీరిపై నిఘా పెట్టి ఇప్పటి వరకు 31మంది సైబర్ నేరస్తులను అరెస్టు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో జల్సాలకు అలవాటుపడిన నిరుద్యోగ యువతను ఎంపిక చేసుకొని ఈ తరహా సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు. విలాసవంతమైన జీవనాన్ని అలవాటు చేసి సైబర్ నేరాల రొంపిలోకి దింపుతున్నట్లు పోలీసులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. కోల్ కత్తా, ఢిల్లీ, పాట్నా, యూపీ, రాజస్థాన్ ప్రాంతాలకు వెళ్లి కొంతమంది యువకులు సైబర్ మోసాలపై ట్రైనింగ్ తీసుకున్నారు. అంతేకాకుండా స్వస్థలాలకు వచ్చి మరికొంతమంది యువకులకు శిక్షణ ఇచ్చి వారి వద్ద నుంచి కొంత కమీషన్లు తీసుకుంటున్నారు. వీరంతా ధ్వని, ముద్ర పథకాలు, ఇతర బ్యాంకులు, యాప్‌లలో పెట్టుబడులు, ప్రాసెసింగ్ ఫీజులు అంటూ అమాయక ప్రజలకు వల వేస్తున్నారు. వారిని మాటల్లో పెట్టి ఖాతాల్లోని నగదును స్వాహా చేస్తున్నారు. కొన్ని నెలల క్రితం నమోదైన సైబర్ మోసం కేసులను రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో సహకారంతో వనపర్తి జిల్లా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అందులోనే ఈ లోకల్ సైబర్ ముఠా తెరపైకి వచ్చింది. ఒక్కరు కాదు ఇద్దరు కాదు తవ్వుతున్న కొద్ది పదుల సంఖ్యలో మోసగాళ్లు పోలీసులకు చిక్కారు. ఇప్పటివరకు వనపర్తి జిల్లాకు చెందిన 31మంది సైబర్ నేరగాళ్లను పోలీసులు అరెస్టు చేశారు. ఇంకా చాలా మంది యువకులు ఈ సైబర్ ఊబిలో చిక్కుకొని నిందితులుగా ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఇక అరెస్టు అయిన వారు కేవలం ఈ సైబర్ నేరాలతో లక్షల రూపాయలు వెనకేసినట్లు భోగట్టా. పలువురు నిందితులు కార్లు, భూములు, జేసీబీ, భవనాల రూపంలో ఆస్తులు సైతం కూడగట్టుకున్నారు. మొత్తంగా కోట్ల రూపాయల అమాయక ప్రజల ధనాన్ని మింగేశారు నిందితులు. ఇక మొత్తం సైబర్ కేసులకు సంబంధించి పోలీసులు అప్రమత్తమయ్యారు. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలోని గ్రామాలు, తండాల్లో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అటూ యువతకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్‌లు ఇస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. సైబర్ నేరగాళ్లంటే ఎక్కడో నార్త్, ఈశాన్య రాష్ట్రాల్లోని వారు అనుకుంటాం. కానీ వనపర్తి జిల్లా వంటి గ్రామీణ ప్రాంతాల్లో కొంతమంది యువత ఈ తరహా మోసాలకు పాల్పడడం తీవ్ర కలకలం రేపుతోంది. వేర్లతో సహా ఈ సైబర్ ముఠాను తొలగించకపోతే అమాయక ప్రజల ధనన్ని కొల్లగొడుతూనే ఉంటారు.

## సింగరేణి సి అండ్ ఎండి ఎన్.బలరాం
# డిప్యూటేషన్ కొనసాగింపు

- డీఓపీటీ ఉత్తర్వులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** సెంట్రల్ డిప్యూటేషన్ సహజంగా మూడేళ్లు లేదా ఐదేండ్లకు మించి రావడం అరుదైన అవకాశం. ఎన్. బలరాం మరో ఏడాదికి డిప్యూటేషన్ పదవీకాలం కొనసాగిస్తూ డీఓపీటీ ఉత్తర్వులు ఇచ్చింది. సింగరేణి సంస్థలో డైరెక్టర్ (ఫైనాన్స్)గా ఉంటూ సింగరేణి సీఎండీగా కొనసాగుతున్న పాలమూరు గిరిజన బిడ్డ ఎన్.బలరాం కష్టపడి చదువుకున్నారు. సిటీ ఛే-నెంబరు దగ్గర కూలిపని చేసి పైచదువులు చదివిన ఎన్.బలరాం తాను పడ్డ కష్టాలు మరొకరు పడొద్దని, తెలంగాణ పిల్లలు సివిల్స్ మెయిన్స్ లో రాణించాలని సర్కారును ఒప్పించి సింగరేణి సంస్థ ద్వారా చేతనైన సాయం చేయడం గమనార్హం.

## మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి
# ప్రత్యేక సమావేశం

- కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర ప్రతిపాదనలపై సమీక్ష

**హైదరాబాద్, ఫిబ్రవరి1 (జనంసాక్షి) :** తెలంగాణ ముఖ్యమంత్రి కె. రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులతో కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో జరిగింది. రాష్ట్ర కేంద్ర బడ్జెట్, రాష్ట్ర ప్రతిపాదనలు, తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ఇతర రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్ర బడ్జెట్ 2025-26కి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు చేరుకున్నాయి. అందులో భాగంగా ప్రతి శాఖ తమకు అవసరమైన నిధులను డిమాండ్ చేసినట్లు సమాచారం. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ప్రధానమైన అంశాలను, రాష్ట్రం గమనించాల్సిన ప్రతిపాదనలు, అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను సమీక్షిస్తున్నారు. దీంతోపాటు రాష్ట్ర మంత్రుల జాబితా, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య, రవాణా, వ్యవసాయం వంటి పలు రంగాలపై దృష్టిపెట్టి చర్చలు జరుపుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ సమావేశంలో బడ్జెట్ 2025-26 రూపకల్పనపై ప్రాధాన్యత ఇచ్చే ప్రతిపాదనలు పరిశీలించనుంది. ముఖ్యంగా, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను పరిగణనలోకి తీసుకొని, ప్రభుత్వం అవసరమైన రుణాల కోసం సూచనలపై చర్చ జరుగుతోంది. ఈ సమావేశం అనంతరం, మంత్రులు తమ శాఖల సమస్యలను ప్రభుత్వానికి సమర్పించడానికి సిద్ధమవుతారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇక్కడ చర్చించిన ప్రతిపాదనలు, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపుల కోసం మంత్రులు అవసరమైన సూచనలను అందిస్తారు. ఈ సమావేశం రాష్ట్ర ఆర్థిక వ్యూహాన్ని మెరుగుపరచడానికి కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

# నిర్మలమ్మ బడ్జెట్‌కు ప్రధాని ప్రశంసలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** కేంద్రంలో ఎన్డీయే కూటమి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బ్జడెట్ ప్రసంగం అనంతరం ప్రధాని మోదీ నిర్మలమ్మను ప్రశంసించినట్లు తెలుస్తుంది. పార్లమెంట్‌లో బ్జడెట్ ప్రసంగం అనంతరం ప్రధాని మోదీ నిర్మలాసీతారామన్ కూర్చున్న ప్రదేశానికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. 'అందరూ మిమ్మల్ని ప్రశంసిస్తున్నారు. బ్జడెట్ చాలా బాగుంది' అని మోదీ ఆమెతో పేర్కొన్నట్లు తెలుస్తుంది. మరోవైపు.. బ్జడెట్ ప్రసంగంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా స్పందించారు. 'ప్రధాని నరేంద్ర మోదీ హృదయంలో మధ్యతరగతి ప్రజలకు ఎల్లప్పుడూ చోటు ఉంటుంది. ప్రతిపాదిత పన్ను మినహాయింపు ప్రకటన మధ్యతరగతి ప్రజల ఆర్థిక శ్రేయస్సును పెంపొందించడంలో దోహదపడుతుంది' అని ఆయన ట్వీట్ చేశారు.

# భూభ్రమణాన్ని వీక్షించగలం

- సోషల్ మీడియాలో అద్భుత చిత్రీకరణ దృశ్యాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** భూభ్రమణానికి సంబంధించిన అద్భుతమైన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. భారతీయ ఖగోళ శాస్త్రవేత్త డోర్జే అంగ్‌చుక్ లద్దాఖ్‌లో భూమి భ్రమిస్తున్న వీడియోను టైమ్‌లాప్స్‌లో బంధించారు. హాన్లేలోని ఇండియన్ ఆస్ట్రోనామికల్ అబ్జర్వేటరీలో ఇంజినీర్-ఇన్‌ఛార్జిగా పనిచేస్తున్న అంగ్‌చుక్.. 24 గంటల పాటు టైమ్‌లాప్స్‌ను ఉపయోగించి వీడియో తీశారు. ఈ మొత్తాన్ని ఒక నిమిషం వీడియోగా క్రోడీకరించారు. ఇందులో భూమి ఎలా భ్రమిస్తోందో స్పష్టంగా కనిపిస్తోంది. అంగ్‌చుక్ మాట్లాడుతూ.. నక్షత్రాలు నిశ్చలంగా ఉంటే, భూమి పరిభ్రమిస్తూ ఉంటుందని.. వీడియోలో బంధించడానికి చాలా ఇబ్బందులు పడినట్లు పేర్కొన్నారు. భూ భ్రమణం గురించి విద్యార్థులు సులభంగా అర్థం ఉపయోగపడేలా వీడియో రూపొందించాలని తనకు వచ్చిన అభ్యర్థన మేరకు ఈ ప్రాజెక్ట్ చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. లద్దాఖ్‌లోని విపరీతమైన శీతల పరిస్థితులు ఉండడం వల్ల వీడియో చేసుకోవడానికి చిత్రీకరిస్తున్న నాలుగు రాత్రుల్లో పలుమార్లు బ్యాటరీ వైఫల్యాలు, టైమర్ పని చేయకపోవడం వంటి ఎదురుదెబ్బలు తగిలాయని.. కానీ ఎలాగైనా వీడియో రూపొందించాలనే ఆలోచనతో ముందుకువెళ్లానని అన్నారు.

# బడ్జెట్‌లో పోలవరానికి రూ. 12,157.53 కోట్లు



**అమరావతి, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయింపును ప్రస్తావించారు. పోలవరానికి రూ. 12,157.53 కోట్లను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. శనివారం 2025-26 వార్షిక బడ్జెట్‌ను కేంద్ర మంత్రి లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దాదాపు గంట 15 నిమిషాల పాటు కొనసాగిన బడ్జెట్ ప్రసంగంలో కీలక ప్రాజెక్టులపై నిధుల కేటాయింపును వెల్లడించారు. ఇందులో భాగంగా గతంలో ప్రకటించిన విధంగా పోలవరానికి నిధుల కేటాయింపును బడ్జెట్‌లో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టును ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల మధ్య నుంచి వెళ్లే గోదావరి నదిపై బహుళార్థక ప్రాజెక్టుగా నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు గత కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్ట్ హోదాను కల్పించింది. గత దశాబ్దకాలంగా ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయి. 2024లో జరిగిన ఎన్నికల్లో ఏపీలో అధికారంలోకి వచ్చిన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పార్టీలు ఘన విజయం సాధించాయి. దీంతో కేంద్రంలోని ఎన్డీయే కూటమిలో రాష్ట్రకూటమి కీలకంగా మారింది. గత ఏడు నెలలుగా కేంద్రం రాష్ట్రానికి ఆపన్నహస్తం అందిస్తూ వస్తుంది. ఇటీవల విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు రూ. 11,440 కోట్లను కేంద్రం ప్రత్యేక ప్యాకేజీ కింద ప్రకటించింది.

# ట్విట్టర్‌కు, టిక్‌టాక్‌కు తేడా తెలియదా?

- అచ్చోసిన ఆంబోతులా ఊరేగేవాడు మన సిఎం
- రేవంత్ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి వేముల

**హైదరాబాద్, ఫిబ్రవరి1 (జనంసాక్షి) :** రాష్ట్రంలో ట్విట్టర్‌కు టిక్‌టాక్‌కు తేడా తెలియని వాడు, పాలన చెయ్యమంటే ఫాల్తూ మాటలు, పాగల్ మాటలు మాట్లాడుతూ, అచ్చోసిన ఆంబోతులా ఊరేగేవాడు ముఖ్యమంత్రి కావడం తెలంగాణ ప్రజల దురదృష్టమని బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ భవనలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారిక ట్విట్టర్ హ్యాండిల్‌లో పోస్ట్ పెట్టి తెలంగాణ ప్రజల చేత తన్నించుకొన్నడని, మీరు పెట్టిన సర్వేలోనే ఓట్లు పడేసరికి రేవంత్ రెడ్డి మైండ్ బ్లాక్ అయ్యిందన్నారు. నిన్న షాద్ నగర్ మీటింగ్‌లో ఫ్రస్టేషన్ తో ఊగి పోతూ ఎప్పటిలాగే ఆ కంపునోరుతో అవే అబద్దాలు అవే సంస్కారం లేని మాటలు అదే బూతులు మాట్లాడిందని ఆయన మండిపడ్డారు. అందుకే నిన్న ప్రజలు ఏనుముల రేవంత్ రెడ్డి గా కాకుండా బూతుల రేవంత్ రెడ్డి అంటున్నారని ఆయన విమర్శించారు. నేను మాట తప్పే, మడమ తిప్పే రకం కాదు అన్నవు రేవంత్ రెడ్డి? మరి రుణమాఫీ నేను రాగానే డిసెంబర్ 9 నాడే చేస్తా అన్నదేవడు ? తర్వాత తెలంగాణ లో ఉన్న దేవుళ్ళందరి మీద ఒట్టు పెట్టి ఆగస్టు 15 లోపు చేస్తా అన్నదెవరు? తర్వాత మళ్ళీ దసరా లోపు అన్నదెవరు? రేవంత్ రెడ్డి పూర్తీ అయ్యిందా? రుణమాఫీ నేటికి 4 విడుతలుగా వేసినా కూడా మీ లెక్కల ప్రకారం ఇంకా 20 లక్షల మందికి రుణమాఫీ కాలేదు. మా లెక్కల ప్రకారం ఇంకా 30 లక్షల మందికి కాలేదు. ఇది మాట తప్పుడు కాదా ? అని రేవంత్ రెడ్డి ని ప్రశ్నించారు

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370